ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
17-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 138 పేజీలు: 12 వెల: 6.50

**రెండురోజుల్లోనే మృత్యు ఒడికి చేర్చే కొత్త వైరస్** 5లో

**రాజస్థాన్ కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య**

## లోక్‌సభ కొత్త స్పీకర్ 26న ఎన్నిక

**- ఓంబిర్లా**




**న్యూఢిల్లీ, జూన్ 16:** కొత్త లోక్‌సభ కొలువు దీరే రోజు సమీపించింది. ఈనెల 24వ తేదీ పార్లమెంటు సమావేశాలుంటాయని ప్రకటించారు. 18వ లోక్‌సభ కూడా అదేరోజు కొలువుదీరుతుంది. రెండురోజుల్లోనే ప్రొటెమ్ స్పీకర్‌ను ఎంపికచేసి ఎంపిల ప్రమాణ స్వీకారాలను పూర్తిచేస్తారు. అలాగే 26వ తేదీ లోక్‌సభ స్పీకర్‌ను, డిప్యూటి స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఈనేపథ్యంలోకాబోయే స్పీకర్ ఎవరన్న అంశంపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. 17వ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకే మళ్లీ ఆపదవి దక్కుతుందని కొందరు చెపుతుంటే కింగ్ >>2



## కరికాల వల్లవన్ రాజీనామా

**విజయవాడ, జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వల్లవన్ రాజీనామా చేసారు.గత ప్రభుత్వం హయంలో వివిధ కీలక శాఖల్లో ఆయన పనిచేసారు. అప్పటికి ముఖ్యమంత్రికి సన్నిహితంగా వ్యవహరించారు.ఆ క్రమంలో ఆయన్ను ఉద్యోగ విరమణ తరువాత సర్వీసులో కొనసాగిస్తూ గత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. జగన్ ప్రభుత్వంలో పలు అక్రమాలకు పూర్తి స్థాయిలో సహకరించారని ఇప్పటి ప్రభుత్వం ఆరోపిస్తున్న పరిస్థితులున్నాయి. అంతే కాకుండా ఆయనను పక్కన పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో కరికాల వలవన్ తన పదవికి రాజీనామా చేసారు.



ఎన్నో సంవత్సరాల క్రితమే పూర్తి కావలసిన పోలవరం ప్రాజెక్టు ఇంకా నత్తనడకన సాగుతూనే ఉంది. నవ్యాంధ్ర ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే పూర్తి చేయాలని సంకల్పించారుగానీ పది సంవత్సరాలు గడచినా బాలారిష్టాలను దాటి ముందుకు సాగలేక పోతోంది. నేటి పర్యటనలో సిఎం చంద్రబాబు మళ్లీ ఏం చెబుతారో చూడాలి.

# నేడు పోలవరానికి చంద్రబాబు

**ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించనున్న సిఎం**

**ఎక్కడ ఆగిందో, లోపాలేమిటో అంచనా**

**జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష**

**ఇక నిర్మాణం పనులు వేగవంతమయ్యే అవకాశం**

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.ప్రాజెక్ట్‌కు ప్రస్తుతం కీలక సాంకేతిక అంశాలుగా ఉన్న అత్యంత ముఖ్యమైన కట్టడం డయాఫ్రం వాల్ విషయంలో పరిష్కార మార్గం యోచిస్తామన్నారు. తమ ప్రభుత్వ హయంలో విదేశీ కంపెనీ బావర్‌తో ఈ పనులు చేయించినట్లు వివరించారు.నదీ గర్భంలో 70 మీటర్లు లోతు నుంచి ఈ కట్ ఆఫ్ వాల్ నిర్మించాల్సి వచ్చిందన్నారు. సిఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తరువాత పోలవరం క్షేత్రస్థాయి పర్యటనకు ఈ నెల17న బయలుదేరి వెళ్తున్నారు. సోమవారం ఉదయం 9.30గంటలకు సిఎం చంద్రబాబు పోలవరం చేరుకోనున్నారు. ప్రాజెక్ట్‌లోని అన్ని విభాగాలను పరిశీలించి, పోలవరం ప్రాజెక్టు అధికారులు, జలవనరు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించ నున్నారు.పోలవరం ప్రాజెక్టు పనులను మళ్లీ పరుగులు తీయించాలని



కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.2014-2019 నడుమ సీఎంగా చంద్రబాబు గతంలో ఉన్నప్పుడు ప్రతి సోమవారం ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించే వారు.ఆ ఆనవాయితీని కొనసాగించే దిశలో సీఎంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు సంబంధించి అనేక సమస్యలున్నాయి.
డయాఫ్రమ్ వాల్ డ్యామేజీ,తిరిగి నిర్మాణం,ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్రం నుంచి అవసరమైన నిధుల మంజూరు, ప్రాజెక్టనిర్మాణం నిరాశ్రయులకు పునరావాసం వంటివి అత్యంత కీలకమైనవి. పోలవరంలో ప్రస్తుత సవాళ్లను అధిగమించాలంటే అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం, అనుభవం ఉన్న నిపుణులు అవసరమని కేంద్ర జలశక్తి సంఘం స్పష్టం చేసింది.ఇందుకోసం ఇంటర్నేషనల్ డిజైన్: ఏజెన్సీ(ఐడీఏ) సహకారం తీసుకోవాలని నర్ణయించింది.దాంతో పోలవరం ప్రాజెక్టు అథారిటీ అంతర్జాతీయ బిడ్లను ఆహ్వానించింది.ఆ ఏజెన్సీ తరచు ప్రాజెక్టునుసందర్శిస్తూ ప్రస్తుతసవాళ్ల పరిష్కారానికి డిజైన్లు ప్రతిపాదించాలి. రాష్ట్ర జలవనరుల శాఖ, పిపిఎ అనుసంధానంచేసుకుంటూ డిజైన్లుప్రతిపాదించాలి.వాటిని కేంద్ర జలసంఘం.,రాష్ట్ర జలవనరులశాఖ, పిపిఎ పరిశీలించి తుదినిర్ణయంతీసుకోవాలని కేంద్రజలసంఘం నిర్ణయించింది. ఈ విషయం >>2

## అమరావతి నిర్మాణానికి అదే మాస్టర్ ప్లాన్

**● మూడు దశలలో పూర్తి ● మొదటి దశలో రూ. 48 వేల కోట్లతో సిటీ నిర్మాణం ● రెండో దశలో మెట్రో రైలు పనులు ● మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పి. నారాయణ**



**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ విషయంలో గతంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌నే అమలు చేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు. ఆదివారం నారాయణ సచివాలయంలోని తన కార్యాలయం లోకి వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రవేశించారు. వేదాశీస్సుల నడుమ పదవి బాధ్యతలను స్వీకరించారు.పలు ఫైల్స్‌పై సంతకాలు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిని ప్రపంచంలోని తొలి ఐదు అత్యుత్తమ రాజధానుల్లో ఒక్కటి తీర్చిదిద్దే లక్ష్యంతో అత్యుత్తమమైన డిజైన్‌ను రూపొందించి అమలు పర్చడం జరిగిందన్నారు.రాజధానిలో చేపట్టి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమైన రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ఆర్ధికంగా అభివృద్ధి చెందే విధంగా సింగపూర్ ప్రభుత్వం సహాయంతో అత్యుత్తమమైన డిజైన్‌ను రూపొందించి అమలు పర్చామన్నారు.
రాష్ట్ర రాజధానికి సంబంధించి భవనాల నిర్మాణానికి తొలి దశలో పనులు చేపట్టేందుకు గతంలో రూ.48వేల కోట్లతో టెండర్లును పిలిచి పనులను ప్రారంభించింది.దాదాపు రూ.9వేల కోట్లు చెల్లింపులను కుడా చేయడం జరిగిందన్నారు. మంత్రులకు,కార్యదర్శులకు,అధికారులకు,ఉద్యోగుల నివాసానికి సంబంధించి భవనాల నిర్మాణం కుడా దాదాపు 90శాతం పూర్తి అయినట్లు ఆయన తెలిపారు.రాజధాని నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో భాగంగా 2015 జనవరి1న ల్యాండ్ పూలింగ్‌కు నోటిఫికేషన్ ఇస్తే 2015 ఫిబ్రవరి28వ తేది అర్ధరాత్రికల్లా ఎటువంటి లిటిగేషన్ లేకుండా 34వేల ఎకరాలను రైతులు ప్రభుత్వానికి అందజేసారన్నారు.అటువంటి రాజధాని అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణానికి గతంలో ఎంతో స్టడీ చేసి మంచి అనుభవాన్ని సాధించడం జరిగిందన్నారు. అదే దృష్టితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్లీ రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించారన్నారు.నేటి నుండి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ రానున్న పది,పదిహేను రోజుల్లో ఒక క్లారిటీకి వచ్చి, ఏ సమయంలోపు ఏదీ పూర్తి >>2



## పాఠశాల వ్యవస్థలో కొత్త సంస్కరణలు

**పారదర్శకంగా టీచర్ల బదలీ**

**- మంత్రి నారా లోకేష్**

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం విద్యావ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఎపి ఏడ్యుకేషన్.ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాల వ్యవస్థలో మంచి సంస్కరణలను తమ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. కొత్తగా పాఠశాలల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయంలో నిలిచిపోయిన ఫేజ్-2, ఫేజ్-3 పనులన్ని ఏడాదిలోగా పూర్తి చేయాలన్నారు.పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యా సంస్థల్లో అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం నాణ్యత విషయంపై అధికారులను ఆరా తీసారు.
పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర రాష్ట్రాల్లో స్కూల్స్ శానిటేషన్‌ను అధ్యయనం చేయాలన్నారు. విద్యార్థులకు విద్యాకానుక కిట్‌లు అందజేసే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జూలై15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ఇవ్వకపోవడం పట్ల లోకేష్: అసంతృపింత వ్యక్తం చేసారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కోనుగోలు చేసిన సైకిళ్లను గత ప్రభుత్వం పంపిణీ చేయకుండా మూలన పడేసిన నేపథ్యంలో వాటి వివరాలను ఇవ్వాలన్నారు.
ఇకపై ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని మంత్రి స్పష్టం చేసారు.ఈ విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వం గతంలో అనుసరించిన రీతిలో బదిలీలు ఉంటాయన్నారు.గత అయిదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలు నుంచి ప్రైవేటు పాఠశాలలకు మారిన విద్యార్థుల సంఖ్య, అందుకుగల కారణాలను విశ్లేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారరు. జనరల్ డ్రాప్ అవుట్స్ వివరాలు కూడా అందజేయాలన్నారు. ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయి. అందుకుగల కారణాలను కూడా తెలియ >>2


## 19 నుంచి అసెంబ్లీ?

**స్పీకర్‌గా అయ్యన్న లేదా మండలి**

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 19న జరిగే అవకాశాలు ఉన్నట్లు సంబంధిత ఉన్నతాధికార యంత్రాంగం సమాచారం. సిఎం చంద్రబాబు నాయుడు ఈ దిశలో ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారంటున్నారు.అసెంబ్లీ సమావేశం తొలిరోజున ముందు ప్రొటెర్మ్ స్పీకరుగా గోర్లంట్ల బుచ్చయ్య చౌదరికి అవకాశం కల్పిస్తారు.తరువాత ఎంఎల్ఏ ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉంది.ఆ వెంటనే స్పీకరు, డిప్యూటీ స్పీకరు పదవులకు ఎన్నికలు జరుగుతాయి. టిడిపి స్పీకరు పదవికి చింతకాయల అయ్యన్న పాత్రుడి పేరును ఖరారు చేసినట్లు చెబుతున్నారు.ఇదే సందర్భంలో మండలి బుద్ధప్రసాద్‌కు కేటాయించాలని జనసేన అడుగుతున్నట్లు సమాచారం.
వాస్తవానికి ఎంపీ కేంద్రమంత్రి మండలిలో జనసేనకు స్థానం లభించే అవకాశం వచ్చిన వదులుకున్నందున రాష్ట్రమంత్రివర్గంలో జనసేన అయిదు పదవులు కోరింది.అయితే చంద్రబాబు మూడు కీలక శాఖలను జనసేనకు అప్పగించారు.ఈ క్రమంలో మండలికి మంత్రి పదవిని డిమాండ్ చేస్తే పవన్ అన్ని పదువులు అగ్రవర్ణాలకు కట్టబెట్టారనే అపవాదును మూటగట్టుకోవడం ఇష్టం లేక ఆ దిశలో ఆలోచన విరమించుకుని స్పీకరు పదవికి తమకు ఇవ్వాలని చంద్రబాబును కోరినట్లు చెబుతున్నారు.చంద్రబాబు అయ్యన్న వైపు మొగ్గు చూపే అవకాశం ఉందంటున్నారు. అదే జరిగితే మండలికి 2014లో కూటమి ప్రభుత్వంలో లభించినట్లుగా డిప్యూటీ స్పీకరు పదవి లభించే అవకాశం ఉంది.

## వైద్య, ఆరోగ్యంలో గత ప్రభుత్వ అక్రమాలపై శ్వేత పత్రం

**- మంత్రి సత్యకుమార్**



ఆదివారం బాధ్యతలు స్వీకరించిన మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిని క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మార్పు చేస్తామని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సత్యకుమార్‌కు సిఎం చంద్రబాబు నాయుడు వైద్యఆరోగ్యశాఖను కేటాయించారు. ఆదివారం ఉదయం మంత్రి వేదమంత్రోచ్ఛరణల నడుమ సచివాలయంలోని తనకు కేటాయించిన చాంబర్‌లో ప్రవేశించారు.మంత్రిత్వబాధ్యతలను స్వీకరించిన వెంటనే 18 సంవత్సరాల విద్యార్థులకు రాష్ట్రీయ స్వాస్థ కార్యక్రమం,క్యాన్సర్ రహిత ఎపి ఫైల్స్‌పై సంతకాలు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సగటున ఏడాదికి 40వేల మంది చనిపోతున్నార >>2



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## త్వరలోనే మహిళలకు 'ఫ్రీ బస్సు'

**రవాణా, క్రీడా శాఖల్లో మార్పులు తెస్తా**

**-మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి, జూన్ 16, ప్రభాతవార్త:** తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రజానీకానికి తొలి సారిగా ఎమ్మెల్యేగా గెలిచిన తన మీద నమ్మకంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. కూటమితో మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైందని మంత్రి వర్గంలో జనసేన, బిజెపి పాలుపంచుకోవడం శుభ పరిణామమన్నారు. గత 5 సంవత్సరాలుగా వైఎస్సార్సీ అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ఆ పార్టీకి అతి ఘోర పరాజయాన్ని మూట కట్టి ఇచ్చారని ఇదే స్థాయిలో కూటమికి అత్యంత భారీ విజయాన్ని అందించారన్నారు. ప్రజలకు మేలు చేయకుంటే ఎవరైనా గద్దె దిగాల్సిందేనన్నారు. చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో నీతివంతమైన పాలనకు శ్రీకారం పలికిందన్నారు. మూడు పర్యాయాలు సిఎంగా చంద్రబాబుకు సుదీర్ఘ అనుభవం ఉందని, నవ్యాంధ్రలో తొలి సీఎంగా స్వర్ణ యుగం ప్రారంభమైందన్నారు. అప్పట్లో జగన్ మాటలు నమ్మి వైఎస్సార్సీకి ప్రజలు అధికారం ఇస్తే కుక్కలు చించిన విస్తరిలా రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు మేనిఫెస్టో ప్రతి పార్టీ ప్రకటిస్తుందని కొందరు మాత్రమే ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి చరిత్రలో నిలుస్తారని ఆ కోవకు చెందిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయక అరాచక పాలన చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన మరుక్షణమే ఇచ్చిన మాట ప్రకారం ఐదు హామీలపై తొలి సంతకాలు చేసి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టారన్నారు. మెగా డీఎస్సీ మీద తొలి సంతకం చేసి 16వేలకు పైగా ఉద్యోగాలకు శ్రీకారం చుట్టారన్నారు. మన రాష్ట్రంలో మేధోశక్తి కలిగిన యువత ఉద్యోగ అవకాశాలు లేక వలస వెళ్లాల్సిన పరిస్థితి జగన్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో తీసుకువచ్చిందన్నారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ 2వ సంతకం చేశారని చంద్రబాబును కొనియాడారు. గత చంద్రబాబు పాలనలో ఏకంగా రూ.2వేలు పెంచిన పింఛను జగన్ రూ.3వేలకు నాలుగు వాయిదాలుగా పెంచారని విమర్శించారు. ఇప్పుడు అధికారంలోకి రాగానే పింఛను రూ.4వేలు పెంచుతూ 3వ సంతకం చేసి అవ్వా తాలకు అండగా ఉంటానని నిరూపించుకున్నారన్నారు. అలాగే స్కిల్ డెవలప్ మెంట్ మీద 4వ సంతకం చేసి >>2



## నేడు, రేపు పిడుగులు, వానలు

**విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్**

**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశంఉందని తెలిపారు. అలాగే అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు, శ్రీసత్యసాయి, వైఎస్సార్, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతోకూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.
అలాగే పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య,చిత్తూరు, తిరుపతి జిల్లాల్ల అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడే >>2

## సీనియర్ ఐఎఎస్ శ్రీలక్ష్మికి చేదు అనుభవం!



మంత్రి నారాయణకు విగ్రహాన్ని బహూకరిస్తున్న శ్రీలక్ష్మి

**అభినందన పుష్పగుచ్ఛం అందుకోని సిఎం!**

**ఫైలుపై సంతకం చేయని మంత్రి నారాయణ**

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మికి ఆదివారం చేదు అనుభవం ఎదురైంది.మంత్రి పి.నారాయణ బాధ్యతల స్వీకరణ సందర్భంగా సంతకం కోసం ఆమె ఫైల్ తెచ్చారు.ఆమె తెచ్చిన ఫైల్‌పై సంతకం పెట్టేందుకు మంత్రి నారాయణ నిరాకరించారు. ఆ దస్త్రాన్ని తిప్పి పంపారు. ఇప్పుడు సమయం కాదంటూ తిరస్కరించారు.అయితే మంత్రిగా పి.నారాయణ బాధ్యతలను స్వీకరించిన వెంటనే శ్రీలక్ష్మి ఆయనకు శ్రీలక్ష్మీనరసింహారావు ప్రతిమను అందించారు.ఈ ప్రతిమను నారాయణ చిరునవ్వుతోనే స్వీకరించారు. అయితే >>2



జమ్ము ఉగ్రదాడిలో గాయపడిన బాధితుని ఆదివారం పరామర్శిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

# పోలవరానికి చంద్రబాబు

>> లోను తుది నిర్ణయాలు తీసుకోవాలి. పోలవరం పర్యటన సందర్భంగా సిఎం చంద్రబాబు జలవనరుల శాఖాధికారులతో మాట్లాడుతూ వరదల నుంచి గత ప్రభుత్వం ఈ కట్టడాన్ని రక్షించలేకపోయిందన్నారు. ఎగువ కాఫర్ డ్యాంలో ఉన్న గ్యాప్‌లను సకాలంలో పూడ్చక పోవడం వల్లే వరదలు డయా ఫ్రం వాల్ ధ్వంస మైందన్నారు. జాతీయ జలవిద్యుత్ పరిశోధన కేంద్రం దీని సామర్థ్యంపై పరీక్షలు చేసింది. దెబ్బతిన్న ప్రాంతంలో సమాంతర డయాఫ్రం వాల్ నిర్మించి,దాన్ని పాతవాల్‌కు యు ఆకారంలో అను సంధానించాలని సూచించింది. అలా కాని పక్షంలో కొత్త డయాఫ్రంవాల్ నిర్మించాలని సిఫార్సు చేసింది. బావర్ కంపెనీ కొత్త డయాఫ్రం వాల్ నిర్మించడమే మేలని స్పష్టం చేసింది.ఇందుకు రూ.600కోట్లు అవుతుంది.దీనిపై నిపుణులతో చర్చించాల్సి ఉంటుంది. ఇంకా కాపర్ డ్యామ్‌ల అంశంలోను నిర్ణయం తీసుకోవాలి.తాము ప్రాజె క్టును పరిశీలించి. జలవనరుల నిపుణులు,ఆ శాఖ యంత్రాంగంతో చర్చించి కీలకనిర్ణయం తీసుకుం టామన్నారు. నిర్దిష్ట కాలవ్యవధిని ప్రకటించి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు.ప్రాజెక్టు ప్రస్తుత నిర్మాణ వ్యయానికి అనుగుణంగా నిధుల కేటాయింపు కోసం కేంద్రంపై వత్తిడి తీసుకుని వస్తామన్నారు.

## సిఎం చంద్రబాబు పోలవరం పర్యటన వివరాలు

**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం నారా చంద్రబాబునాయుడు సోమవారం పర్య టనకు అధికారులు ఖరారు చేశారు. ఉదయం 11 గంటలకు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు సిఎం చంద్రబాబు ఉండవల్లిలోని తననివాసం నుంచి బయలుదేరుతారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30గంటల వరకు పోలవరం ప్రాజెక్టును సిఎం సందర్శిస్తారు. మధ్యాహ్నం 2.05 గంటలనుంచి 3.05 గంటల వరకు పోల వరం ప్రాజెక్టుపై అధికారులతో సమీక్ష జరుపు తారు.మధ్యాహ్నం 3.10 నుంచి 3.40 గంటల వరకు అతిథి గృహంలో మీడియా సమావేశంలో మాట్లాడతారు. సాయంత్రం 4 గంటలకు పోల వరం నుంచి ఉండవల్లికి బయలుదేరుతారు.

## ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జూన్ 16,ప్రభాతవార్త ప్రతినిధి:** సర్వేశ్వరునికి మానవునికి మధ్య ఉన్న బంధం ,విశ్వాసం,నమ్మకం,త్యాగానికి బక్రీద్ ప్రతీకని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానిం చారు. ఈపర్వదినం ప్రేమతత్వాన్ని, మానవీయ బంధాల్లోని త్యాగాన్ని,అల్లాహ్ పట్ల అపారవిశ్వా సాన్ని బక్రీద్ బోదిస్తుందన్నారు.మానవీయ సంబంధాల్లో ఉన్న ఆప్యాయత, ఆకలితో ఉన్న వారికి అండగా ఉండటంవంటి మంచి లక్షణా లను కలిగిస్తోందన్నారు. అంతా ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలన్నారు.స్వార్థంలేని జీవన విధానానికి బక్రీద్ ఒక మార్గదర్శిని అన్నారు. ఇతరులకు తమకున్నం తలో అందివ్వాలనే ఆలోచన బక్రీదు కలిగిస్తుందన్నారు.

# అదే మాస్టర్ ప్లాన్

>> చేస్తామనే విషయాన్ని కుడా ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు.అమరావతి రాజధాని అభివృద్ధి పనులను మూడు దశల్లో నిర్వహించేందుకు గతంలో ప్రణాళిక రూపొందించిన ప్లాన్‌నే అమలు పరుస్తామన్నారు.అమరావతి రాజధాని అభివృద్ధికి తొలిదశలో రూ.48వేల కోట్లు అవుతాయని అంచనా వేయడం జరిగిందన్నారు.ఈ తొలి పనులతో సీటీ నిర్మాణం పనులు పూర్తవుతా యన్నారు. రెండో దశలో మెట్రో రైలు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు.మంత్రి బాధ్య తలు స్వీకరించిన తరువాత నారాయణను రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి, సిడిఎంఎ శ్రీధర్, సీఆర్‌డిఏ కమీషనర్‌న వివేక్‌యాదవ్,అదనపు కమీషనర్ కట్టా సింహచలం,విజయవాడ మున్సి పల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్,సీఆర్డీఏ చీఫ్ ఇంజినీర్ ఎన్‌విఆర్‌కె ప్రసాద్,సిహెచ్ ధనుంజయ్ తదితరులతో పాటు పలువురు అధికారులు, అనదికారులు మంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

**అన్న క్యాంటీన్లు ఏర్పాటుపై మంత్రి నారాయణ సమీక్ష**

అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై మంత్రి నారాయణ సమీక్షను నిర్వహించారు.మూడు వారాల్లో అన్న క్యాంటీన్లని ప్రారంభించేలా కార్యచరణకు మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు.ఇప్పుడు కుడా గతంలో మాదిరిగా రూ.5కే అన్న క్యాంటీ న్లల్లో భోజనం, టిఫిన్లు ఏర్పాటు చేస్తామన్నారు. 203 అన్న క్యాంటీన్లుకు గత టిడిపి ప్రభుత్వం అనుమతించిందన్నారు.వీటిలో చాలా వరకు భవ నాల నిర్మాణంజరిగిందన్నారు. అన్ని రకాల సౌక ర్యాలు కల్పించామన్నారు.గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లని వేరే అవసరాలకు వినియోగించు కుంద న్నారు.కండిషన్‌లోలేని నాటిక్యాంటీన్ల భవనాలను రెన్నొవేట్‌చేయాలని ఆదేశించామన్నారు.

రూ.73కు మూడు పూటల భోజనం పెడతామని ఇస్కాన్ చెప్పిందన్నారు.కానీ తాము పేదలను దృష్టిలో పెట్టుకుని సబ్సీడీపై రూ.5కు భోజనం పెట్టామని మంత్రి అన్నారు. రూ.58 మేం ఇస్కాన్‌కు నాటి తమ తెలుగుదేశం పార్టీ తరపున చెల్లించిందన్నారు. అప్పట్లో రోజుకు 2.25 లక్షల మంది భోజనం చేసేవారని, టిడిపి హయాంలో 4.25 కోట్లు మంది అన్న క్యాంటీన్లును సద్విని యోగం చేసుకున్నారన్నారు. ఇస్కాన్ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నా మన్నారు. ఇస్కాన్‌కే అన్న క్యాంటీన్లు నిర్వహణ బాధ్యత ఇవ్వొచ్చా? వేరే టెండర్లు పిలవాలా?అనే అంశంపై చర్చిస్తున్నా మన్నారు. మూడువారాల్లో అన్న క్యాంటీన్లును ప్రారంభిస్తామన్నారు.తొలి విడుతలో 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించగలమని ఇస్కాన్ ప్రతిని ధులు చెప్పారన్నారు.గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఇస్కాన్ సంస్థకు ఉన్న సెంట్రలైజ్డ్ కిచెన్స్ కడా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్16, ప్రభాతవార్త ప్రతినిధి :** ముస్లీం సోదర .సోదరీమణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బక్రీద్ శుభాకాం క్షలు తెలియచేశారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించు కుంటూ... అందరు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలంద రికి ఎల్లప్పుడు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిలషించారు. బక్రీద్ ద్వారా మనలో ఆత్మవిశ్వాసం,మనతో దైవం ఉంటాడనే ప్రగాఢ నమ్మకం కలుగుతాయ న్నారు.అదేసందర్భంలో ఉన్నదానిలోనే పొరుగు వారికి పంచాలనే ఓ ప్రబోదం మనకు కలుగు తుందన్నారు.తమ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ లకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.

## సీనియర్ ఐఎఎస్ శ్రీలక్ష్మికి చేదు అనుభవం!

>> ఆయన శ్రీలక్ష్మి సంతకం కోసం పెట్టిన ఫైల్‌ను తరువాత చుద్దామని వ్యాఖ్యానించడంపై పలు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనకుముందు వై.శ్రీలక్ష్మి ముఖ్యమంత్రిగా బాధ్య తలను స్వీకరించిన చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇచ్చేందుకు ప్రయత్నించారు.ఆమె నుంచి పుష్ప గుచ్ఛం తీసుకోకుండానిరాకరించినట్లు సమాచారం. ఇదే సందర్భంలో కీలక జీవోలపై శ్రీలక్ష్మి సంత కాలు ఉండకూడదని ప్రభుత్వ పెద్దలు ఆదేశించి నట్లు ప్రచారం జరుగుతుంది. సిఎం చంద్రబాబు ఆమెను తన గది నుంచి వెలుపలికి వెళ్లిపొమ్మని ఆదేశించినట్లు సమాచారం. ఎపి సర్వీసులనుంచి తననుతిరిగి తెలంగాణ పంపాలని శ్రీలక్ష్మి ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరారు.ఆమెను తిరిగి తెలంగాణకు పంపడంగాని సాధారణ పరిపాలన శాఖ పరిధిలో పోస్టింగ్ లేకుండా చేసే అవకాశం ఉందంటున్నారు.



హరిద్వార్‌లో ఆదివారం పవిత్ర గంగా స్నానం కోసం తరలివచ్చిన వేలాది భక్తులు

# త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్

## - సిఎం చంద్రబాబు

**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వార్ధం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్యఉద్దేశ్యమని సిఎం చంద్రబాబు అన్నారు. అన్నిగుణాల కన్నా దాన గుణమే ఉత్తమమన్నది బక్రీద్ సారాంశమని, పండుగ సందర్భంగా ఖుర్బానీ ద్వారా పేదలకు ఆహారం వితరణగా ఇస్తారన్నారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగగుణాన్ని ప్రబో ధించే బక్రీద్ పండుగను స్ఫూర్తిగా తీసుకుని సమైక్యతను, సమానత్వాన్ని సాధిద్దామని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

# అక్రమాలపై శ్వేత పత్రం

>> న్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.600కోట్లు వ్యయం చేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయ న్నారు. రాష్ట్రంలో 5.30కోట్ల మందికి క్యాన్సర్ స్క్రినింగ్ టెస్టులు చేయిస్తామన్నారు.విలేజీ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,సామాజిక ఆరోగ్యకేంద్రాలకు మౌలిక వసతులు కల్పిస్తామ న్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ద్వారా సేవలను విస్తృతం చేస్తామన్నారు. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యారోగ్యశాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు.గత ప్రభుత్వంలో నాడు,నేడు,ఆరోగ్యశ్రీలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యకళాశాలలు ఏర్పాటులో అప్పటి ప్రభుత్వం నిబంధనలు పాటించలేదని ఆరోపించారు.గత ప్రభుత్వంలో జరిగిన తప్పులన్నీ సరిచేస్తామ న్నారు. వైద్యంలో రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిది ద్దుతాం, క్యాన్సర్ ముందస్తుగా గుర్తించి చికిత్స, నివారణకు చర్యలు తీసుకుంటాం, వైద్యారోగ్య శాఖ సిబ్బంది సంక్షేమ,ఆసుపత్రుల్లోల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం ఎయిమ్స్ తరహాలో ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యానికి చర్యలు తీసుకుంటా మని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేసారు. వైద్యం కోసం కేంద్రం నుంచి వచ్చిన రూ.వేల కోట్ల నిధులను గత ప్రభుత్వం దారి మళ్ళించిందన్నారు. వైద్యరంగానికి రాష్ట్రం తన వంతు వాటా ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రులకు రూ.1500 కోట్లు నిధులు ఇవ్వకుండా బకాయి పెట్టారన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశాఖకే అనారోగ్యం తెచ్చిందన్నారు. వైద్యశాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చే విధంగా ఉద్యోగులంతా పనిచేయాలని సూచించారు.ఇక మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయనకు ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్వా తిరుమల కృష్ణబాబు,బిజెపి నాయకులు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:16/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 181913
2nd Prize Rs.7000/- 49318
3rd Prize Rs.3500/-
14203 16702 27615 49612 56534
56727 59169 69156 78009 80182
4th Prize Rs.200/-
1197 4714 5725 5757 6060 6324 8300
9187 9256 9716
5th Prize Rs.100/-
0633 1994 4038 5273 5691 5728 6403
6435 7820 9705
6th Prize Rs.50/-
0002 1362 2616 4226 5841 7249 8790
0093 1452 2823 4397 6049 7252 8819
0099 1476 2900 4420 6061 7261 8952
0114 1567 2940 4902 6088 7598 9141
0166 1693 3324 4924 6185 7656 9536
0286 1736 3531 4969 6267 7837 9560
0441 1741 3562 4972 6270 7946 9575
0502 2000 3694 5000 6420 7983 9750
0884 2020 3773 5133 6458 8112 9909
0910 2224 3786 5301 6523 8355 9975
1024 2283 3821 5386 6895 8415
1049 2430 3871 5477 6956 8495
1136 2502 3875 5559 7015 8524
1212 2541 4136 5572 7043 8655
1345 2593 4156 5823 7233 8771

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 921976
2nd Prize Rs.7000/- 00759
3rd Prize Rs.3500/-
04265 11720 14947 23609 43188
72220 77345 78379 83541 93658
4th Prize Rs.200/-
1209 2791 4624 4809 5266 5926 6076
6725 6840 7321
5th Prize Rs.100/-
0252 2591 2908 4596 5303 5895 8256
9200 9324 9540
6th Prize Rs.50/-
0107 1319 3297 4290 5796 7726 9549
0141 2024 3310 4380 5855 7783 9551
0149 2334 3353 4517 6010 7789 9559
0398 2397 3365 4685 6116 7882 9580
0479 2585 3397 4749 6132 7883 9617
0503 2618 3567 4785 6168 7968 9695
0543 2652 3593 4806 6194 8301 9846
0567 2861 3596 4825 6213 8371 9855
0710 3003 3601 4838 6508 8534 9886
0895 3015 3737 4869 6814 8543 9955
1023 3018 3800 4962 6941 8601
1067 3072 3810 5034 6979 8641
1107 3129 3845 5419 6988 8653
1200 3154 3966 5525 7556 8669
1294 3268 4077 5643 7706 8820

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:16/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 272757
2nd Prize Rs.7000/- 05807
3rd Prize Rs.3500/-
05943 20660 25603 43081 47753
63788 76141 84553 85404 99200
4th Prize Rs.200/-
0089 0940 2925 3135 3510 6478 7021
7149 8080 9094
5th Prize Rs.100/-
0194 0449 0725 1835 3924 5036 5056
5853 5897 9914
6th Prize Rs.50/-
0012 1239 3102 4458 5906 6796 8948
0126 1330 3181 4697 5911 6876 9051
0133 1652 3240 4724 5950 6896 9370
0233 1720 3266 4766 6052 7145 9453
0380 2023 3331 4797 6124 7163 9458
0465 2138 3371 4955 6161 7290 9676
0498 2222 3393 4969 6308 7410 9705
0547 2233 3773 5240 6340 7606 9744
0592 2320 3947 5360 6410 7902 9772
0597 2670 4034 5421 6514 8010 9927
0604 2711 4098 5426 6525 8207
0636 2991 4099 5649 6568 8575
0845 3003 4290 5710 6714 8623
1108 3044 4401 5763 6750 8705
1143 3051 4422 5833 6787 8868

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 324199
2nd Prize Rs.7000/- 02670
3rd Prize Rs.3500/-
00368 07963 33073 39716 45174
51099 74156 77529 79259 89795
4th Prize Rs.200/-
0464 3617 4211 5116 7134 7165 7491
8700 8746 9235
5th Prize Rs.100/-
1202 1274 3289 5273 5288 7117 7153
8487 8489 9044
6th Prize Rs.50/-
0044 2017 3601 5543 6799 7769 8955
0689 2120 3733 5596 6817 7778 8996
0756 2193 4038 5652 6940 7822 9125
1050 2201 4239 5701 6987 7850 9148
1052 2204 4256 5808 7030 8089 9283
1182 2228 4339 5886 7254 8098 9310
1486 2375 4395 5945 7425 8141 9737
1633 2399 4545 5976 7451 8205 9750
1670 2499 4588 5997 7483 8479 9870
1711 2544 4626 6307 7521 8597 9878
1719 2697 4658 6355 7558 8609
1735 2710 4829 6513 7564 8699
1746 3277 4991 6569 7567 8709
1879 3382 5294 6684 7574 8849
1933 3447 5313 6706 7614 8868

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:16/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 116343
2nd Prize Rs.7000/- 76735
3rd Prize Rs.3500/-
12708 16898 22635 24576 27949
40169 45758 49481 75441 80107
4th Prize Rs.200/-
0600 0756 1395 2901 3017 4060 5135
5573 6565 7276
5th Prize Rs.100/-
3481 4496 4788 5036 6182 6419 8136
8147 8501 9258
6th Prize Rs.50/-
0045 1187 2678 4552 6285 7783 9231
0175 1250 2905 4905 6352 7789 9292
0234 1337 3102 4948 6368 7824 9356
0336 1498 3313 5098 6402 7835 9372
0385 1532 3388 5205 6613 7860 9418
0434 1752 3409 5494 6704 7887 9524
0524 1797 3511 5695 6891 8141 9539
0585 1812 3712 5696 6995 8329 9661
0730 1881 3963 5750 7029 8389 9739
0777 1915 4051 5825 7125 8406 9942
0807 2056 4057 5855 7196 8674
1059 2325 4175 5898 7311 8702
1110 2326 4325 5999 7368 8753
1116 2560 4471 6217 7655 8960
1185 2674 4524 6229 7723 9027

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 863805
2nd Prize Rs.7000/- 98291
3rd Prize Rs.3500/-
02955 06878 14387 22380 25059
57755 60637 82102 87501 89172
4th Prize Rs.200/-
1089 1210 1426 1512 2838 4772 5546
6718 7235 9169
5th Prize Rs.100/-
1225 2162 4424 5392 5405 6272 8067
8171 9180 9389
6th Prize Rs.50/-
0022 1660 3728 5432 6597 8488 9204
0034 1684 3765 5437 6775 8516 9288
0122 1881 3879 5453 6804 8541 9495
0206 1923 4093 5619 6941 8560 9503
0232 1961 4285 5632 7169 8591 9511
0382 2098 4405 5645 7180 8640 9551
0459 2295 4645 5676 7218 8652 9700
0607 2484 4814 5705 7330 8705 9716
0625 2836 4838 5706 7537 8735 9749
0749 2850 4887 5832 7585 8788 9809
0919 2982 4924 6063 8222 8857
0922 3133 4967 6206 8226 8876
1184 3433 5084 6441 8261 8921
1238 3593 5169 6455 8438 9001
1585 3634 5193 6511 8444 9013

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:16/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 438202
2nd Prize Rs.7000/- 51410
3rd Prize Rs.3500/-
15718 25334 36562 51136 53326
59789 71307 84255 92560 94890
4th Prize Rs.200/-
0740 1983 2235 2826 3540 5173 5560
8904 9406 9475
5th Prize Rs.100/-
0546 0575 1032 1213 5119 5488 6764
6997 9101 9970
6th Prize Rs.50/-
0058 1776 3779 5170 6819 8004 9320
0117 1810 3818 5184 6840 8053 9412
0346 1898 3927 5304 6885 8157 9456
0371 2020 4031 5322 7103 8242 9517
0405 2140 4230 5402 7408 8511 9540
0529 2414 4263 5516 7550 8648 9707
0573 2787 4316 5597 7612 8717 9752
0774 2877 4438 5667 7639 8718 9831
0887 3032 4455 5972 7646 8819 9838
1182 3263 4510 6003 7680 8866 9895
1379 3268 4642 6405 7681 8929
1484 3466 4643 6407 7715 8975
1546 3668 4743 6414 7740 8998
1756 3697 4977 6521 7843 9064
1757 3732 5090 6787 7920 9309

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 685718
2nd Prize Rs.7000/- 01678
3rd Prize Rs.3500/-
08582 10429 35973 49131 53512
55617 57861 78630 81087 98985
4th Prize Rs.200/-
0027 0516 1214 2086 4423 4664 6089
6475 7442 8159
5th Prize Rs.100/-
0395 2744 2949 4344 5002 7559 8412
8469 9159 9557
6th Prize Rs.50/-
0075 1257 2565 4078 5989 7599 9054
0137 1336 2586 4197 6106 7706 9157
0153 1433 2619 4257 6139 7921 9161
0329 1501 2631 4352 6328 8117 9316
0366 1890 2638 4366 6587 8160 9397
0375 1905 2781 4421 6620 8167 9416
0393 2016 2953 4483 6699 8238 9476
0550 2223 3013 4702 6818 8409 9651
0710 2270 3050 4883 6920 8444 9749
0801 2343 3108 5178 7036 8600 9849
0802 2379 3644 5431 7152 8888
1014 2443 3753 5719 7359 8933
1033 2463 3802 5911 7422 8936
1117 2529 3830 5922 7448 8970
1132 2549 3879 5942 7517 8987

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:16/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 132528
2nd Prize Rs.7000/- 48731
3rd Prize Rs.3500/-
05610 12793 16598 22007 39498
42820 44003 54713 67173 71948
4th Prize Rs.200/-
0551 1366 1383 1447 2026 2705 3477
6063 6155 7687
5th Prize Rs.100/-
0285 1204 2285 2776 3279 4392 4761
5070 8135 9298
6th Prize Rs.50/-
0122 1880 3419 5111 6125 7993 8941
0334 1912 3604 5379 6228 8190 8962
0417 2032 3611 5585 6436 8206 8987
0465 2183 3677 5589 6708 8244 9078
0607 2241 3752 5592 6739 8290 9129
0632 2447 3839 5632 6779 8346 9246
0707 2532 4194 5644 6809 8609 9325
0717 2566 4358 5680 6829 8665 9354
1161 2575 4462 5704 6902 8681 9587
1252 2654 4522 5727 6987 8691 9643
1281 2677 4675 5844 7362 8702
1588 3095 4823 5948 7425 8727
1688 3104 4855 5990 7755 8868
1862 3122 4864 5994 7759 8880
1863 3232 4922 6067 7981 8897

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 556574
2nd Prize Rs.7000/- 36610
3rd Prize Rs.3500/-
12298 24671 41058 42461 55196
62669 74967 87745 94307 96368
4th Prize Rs.200/-
2736 3241 5354 6732 6808 7362 8223
8899 9281 9655
5th Prize Rs.100/-
1315 1675 1954 4551 6688 6904 7291
7557 7992 8582
6th Prize Rs.50/-
0136 1416 2668 4385 6315 7495 8989
0137 1628 2675 4399 6430 7565 9061
0207 1643 2745 4404 6549 7700 9139
0286 1683 2773 4588 6611 7834 9231
0347 1698 2924 4789 6703 7943 9270
0569 1712 2928 4830 6709 7964 9349
0832 2011 2956 4867 6749 7970 9452
0877 2080 3000 5005 6773 8130 9522
0891 2101 3071 5166 6856 8134 9823
1112 2152 3488 5234 6865 8496 9861
1178 2201 3750 5801 7006 8563
1223 2415 3796 5805 7119 8685
1251 2480 3848 5878 7125 8704
1256 2629 4122 5965 7205 8790
1300 2659 4261 6015 7249 8868

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:16/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 742123
2nd Prize Rs.7000/- 75744
3rd Prize Rs.3500/-
18674 29100 29909 31666 42352
42835 53996 75178 86404 97208
4th Prize Rs.200/-
0437 1329 2388 2601 3484 7180 8845
8987 9087 9364
5th Prize Rs.100/-
1251 2867 3817 4067 6022 6037 6562
7128 8418 9739
6th Prize Rs.50/-
0098 1576 2497 4201 6216 7676 9008
0101 1579 2585 4798 6223 7819 9142
0251 1588 2686 5009 6303 8062 9228
0295 1601 2879 5039 6332 8148 9454
0351 1612 2916 5053 6397 8271 9553
0425 1728 3153 5084 6430 8504 9606
0439 1730 3263 5167 6496 8610 9701
0453 1836 3449 5258 6738 8766 9784
0464 2001 3536 5621 6844 8767 9845
0662 2077 3691 5868 6983 8768 9867
0663 2122 3791 5977 7049 8808
1075 2199 3804 6054 7210 8813
1116 2441 3879 6071 7253 8853
1159 2455 4040 6095 7479 8890
1555 2476 4159 6206 7548 8960

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 574836
2nd Prize Rs.7000/- 17985
3rd Prize Rs.3500/-
17611 28801 39140 41425 52478
63816 74717 85528 96349 96931
4th Prize Rs.200/-
0528 0853 1900 2345 2604 3060 4642
5817 9435 9743
5th Prize Rs.100/-
0508 2749 3157 3858 5563 6618 7700
8566 9653 9896
6th Prize Rs.50/-
0426 2369 3666 4787 5949 6995 8364
0663 2489 3769 4795 6040 7239 8367
0666 2710 4072 4830 6104 7317 8651
0741 2777 4099 5116 6142 7319 9003
0843 2843 4108 5236 6201 7328 9061
1206 2931 4226 5339 6260 7349 9091
1354 3103 4340 5364 6294 7362 9123
1358 3148 4355 5435 6304 7514 9508
1436 3199 4366 5509 6514 7643 9652
1574 3272 4436 5546 6525 7838 9683
1969 3287 4452 5576 6614 7849
2030 3373 4563 5599 6663 7853
2087 3456 4577 5719 6694 7960
2186 3633 4722 5772 6764 8146
2324 3635 4750 5903 6989 8250

# లోక్‌సభ కొత్త స్పీకర్ 26న ఎన్నిక

>> మేకర్లుగా మారిన టిడిపి,జెడియుల్లో ఒకపార్టీకి రావచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఎంవిఎ నేత ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ స్పీకర్ బరిలోకి దిగితే టిడిపికి ఎంవిఎ మద్దతిస్తుం దని ఒక ఫీలర్ విసిరారు. ఎన్డీయే మిత్రపక్షాలకే దక్కుతుందా లేక ఈసారి కూడా కేవలం బిజెపి అభ్యర్థికే స్పీకర్ పదవి వెళుతుందా అన్నది జోరుగాచర్చ సాగుతోంది. 2014లో తొలిసారి ఎన్డీయే ప్రభుత్వ హయాంలో మధ్యప్రదేశ్‌కు చెందిన సుమిత్రా మహాజన్ స్పీకర్‌గా పనిచేసి అందరి మన్ననలు పొందారు. అలాగే 2019లో రాజస్థాన్‌లోని కోట నియోజకవర్గంనుంచి గెలుపొందిన బిజెపి అభ్యర్థి ఓంబిర్లాకు స్పీకర్‌పదవి వరించింది. ఆయన హయాంలోనే ట్రిపుల్ తలాక్, జమ్ముకాశ్మీర్ అధికరణం రద్దు, పౌరసత్వ సవరణచట్టం, జనభా నమోదు పట్టిక వంటి బిల్లులు ఆమోదం పొందాయి. ఇపుడు 2024లో కొత్తగా ఆయన్నే వరించినా ఆశ్చర్యంలేదు. అయితే మధ్యప్రదేశ్‌నుంచి వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ వంటి వారు కూడా ఎన్నికయినందున ఈసారి ఎన్డీయే మిత్రపక్షాలకు వెళుతుందా లేక స్వపక్షంలోనే సీనియర్ నాయకులకు వెళుతుందా అన్నది అంతుబట్టకుండా ఉంది. ఒకవేళ ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీయే కూటమికే ఆ పదవి వెళుతుంటే ఎవరికి వెళ్లవచ్చన్న భావన కూడా వ్యక్తం అవుతోంది.

ఇందులో గతంలో కేంద్రమంత్రిగా పనిచేసిన దగ్గుబాటి పురందీశ్వరి పేరుకూడా చర్చకు వస్తోంది. అయితే 24తేదీ తర్వాత కానీ బిజెపి ఈ స్పీకర్ ఎంపికపై నోరు మెదపకూడదని నిర్ణయించు కుంది. ఈలోపే హైకమాండ్‌లోని టాప్ సీనియర్లు స్పీకర్ పదవికి అర్హులైన క్రోడీకరించిన అభ్యర్థుల జాబితాపై కసరత్తులుచేసారని అంచనా. అయితే ఇదే విషయమై 17వ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా స్పందిస్తూ లోక్‌సభ స్పీకర్ ఎంపిక తనపరిదిలో ఉండదని, స్పీకర్ ఎన్నిక నియామకం ఎంపిక అన్నీ కూడా రాజకీయ పార్టీలపరిధిలోనే ఉంటుం దని స్పష్టంచేసారు.

# నేడు, రేపు పిడుగులు, వానలు

>> టపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు, గొర్రెల కాపరులు చెట్లు, స్తంభాలు, టవర్స్ కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి కాకినాడ రూరల్‌లో 83 మిమీ, ఏలూరు జిల్లా నిడమర్రు 80.7మిమీ, విజయనగరంలో 70మిమీ, అల్లూరి జిల్లా కూనవరంలో 48.5 మిమీ, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలో 47.5 మిమీ, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 45మిమీ, కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 31.5 మిమీ చొప్పున వర్షపాతం నమోదైందని తెలిపారు.

**విజయవాడ, మంగళగిరి, గుంటూరులో భారీ వర్షం**

ఆదివారం రాత్రి విజయవాడ, గుంటూరుతోపాటు మంగళగిరి ప్రాంతాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షం పడింది.సుమారు 40 నిముషాలపాటు పిడుగులతో కూడిన వర్షం కురిసింది. ఆ తర్వాత తెనాలి, గుంటూరు మీదుగా విస్తారంగా వర్షం కురిసింది. దీంతో ఆయా మార్గాల్లో ట్రాఫిక్‌కు ఒకింత అంతరాయం కలిగింది. రోడ్డు, సైడుకాల్వల్లో భారీగా వర్షం నీరు చేరుకోవటంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు.

# త్వరలోనే మహిళలకు 'ఫ్రీ బస్సు'

>> యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రణాళిక చేపట్టారన్నారు.

**రవాణా, క్రీడా శాఖలలో పెన్న మార్పులు తీసుకువస్తాం**

రవాణా శాఖలో పెను మార్పులు తీసుకొచ్చి రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ప్రతి తల్లిదండ్రుల కంట్లో కన్నీరు రాకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళిక లను రూపొందిస్తున్నామన్నారు. రూ.4700 కోట్ల లాభం గడించిన 4వ అతి పెద్ద శాఖలో రవాణా శాఖ ఒకటన్నారు. మహిళల ఉచిత ప్రయాణం విషయంలో పక్క రాష్ట్రాలలో కొన్ని సమస్యలు తలెత్తాయని వాటిని దృష్టిలో ఉంచుకొని ప్రక్షాళన చేసి త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. క్రీడా శాఖలో గత ప్రభుత్వం కోట్లు అవినీతి జరిగిందని త్వరలో అన్నీ బయటకు తీస్తామని తెలిపారు. గ్రామీణ, పేద వర్గాలకు చెందిన క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు వారికి క్రీడా రంగంలో ముందుకు వెళ్లేందుకు ప్రణాళికలు రూపొందిం చడం జరుగు తుందని తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి కుటుంబ అక్రమాలను బయటికి తీస్తామని మంత్రి రాముడు అన్నారు. మేలు చేస్తారని ప్రజలు అధికారం ఇస్తే అధిక స్థాయిలో ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసి ప్రజల సొమ్మును కాజేసిన కుటుంబం పెద్దిరెడ్డి దన్నారు.

ఆరు నెలల్లో పెద్దిరెడ్డి చిట్టా తీసి అన్నీ బయట పెడతామని తెలిపారు. గత ఎన్నికల్లో పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి ఓటమి భయంతో కోట్లు ఖర్చు చేసి కేవలం స్వల్ప ఓట్లతో గట్టున పడ్డారని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకున్నా యని ఆయన ఆరోపించారు. రెవెన్యూ వ్యవస్థలో అధికంగా అక్రమాలు జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన భూమిని రెగ్యులైజేషన్ చేసుకోవడానికి కార్యాలయానికి వెళ్తే 30-40 వేలు డిమాండ్ చేశారన్నారు. సర్వేయరు వద్ద నుంచి ఆర్‌ఐ, తహసీల్దారు, ఆర్డీవో ఇలా ఒక్కో మెట్టుకు ఒక్కో ధర కల్పించి పేద ప్రజల ఉసురు పోసుకు న్నారన్నారు. అసైన్‌మెంట్ కమిటీ విషయంలో నూతన ప్రణాళికలను రూపొందించే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# సంస్కరణలు

>> జేయాలన్నారు.దేశంలోనే బెస్ట్ లైబ్రరీ మోడల్ ఎక్కుడవుందో తెలుసుకుని, సమీక్ష చేసి అందుకు సంబంధించిన నోట్‌ను సిద్ధం చేయాలని తెలిపారు.బైజూస్ కంటెంట్,ఐఎఫ్‌బి వినియోగం మీద సమగ్ర నోట్ ఇవ్వాలని సూచించారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విష యంలో ప్రభుత్వం రాజీపడదని స్పష్టం చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 17-06-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి పూర్తి,
చిత్త మ.1.50,
వర్జ్యం రా.7.55-9.39,
దు.మ.12.42-1.35, 2) మ.3.20-4.13
శుభ సమయం : ఉ.6.44-7.15,
సా.4.30-5.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**వృషభం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. కోపతాపాలకు వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** దీర్ఘకాలిక సమస్యలు వేధిస్తున్న సన్నిహితుల సహాయంతో తీరుస్తారు. భాధ్యతలు పెరుగుతాయి.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇతరుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**సింహం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**కన్య :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. ఊహించని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** బంధువులను కలిసి, ఆనందంగా గడుపుతారు. ధన, వస్తు, లాభాలు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు చికాకు కలిగిస్తాయి. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**మకరం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**కుంభం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**మీనం :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


# ప్రతి భక్తుడిలో సంతోషం చూసేలా పనిచేస్తా

**సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు**

**సిఎం విజన్‌కు తగ్గట్లు తిరుమలలో పాలన**

**టిటిడి నూతన ఇఒ శ్యామలరావు**

**తిరుమల,జూన్ 16ప్రభాతవార్త్రప్రతినిధి:** కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడు సంతోషంగా స్వామిని చూశామని వెళ్ళేలా పనితీరు సాగిస్తానని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తానని టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ప్రతి భకుడిలో భగవంతుని చూసుకునేలా చక్కటి,సంతృప్తికర దర్శనమ్ చేయించేలా ప్రణాళికలు రూపొందిస్తానన్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్‌కు తగ్గట్లు తిరుమలలో చక్కటి వ్యవస్థను ఏర్పాటు చేస్తానన్నారు. టిటిడి నూతన ఇఒగా నియమితులైన జె.శ్యామలరావు ఆదివారం మధ్యాహ్నం వేంకటేశ్వరస్వామి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. సెలవులో ఉన్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి నుండి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. సాంప్రదాయం ప్రకారం నూతన ఇఒ శ్యామలరావు దంపతులు రంగనాయకుల మండపంలో ఇఒగా ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, గౌతమి నూతన ఇఒకు ఆలయ మర్యాదలతో అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ హిందువులకు పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుమల అని, ఇక్కడ పవిత్రతను కాపాడేలా చూస్తానన్నారు. టిటిడి ఇఒగా స్వామివారి చెంత సేవచేసుకునే భాగ్యం కలగడం తన అదృష్టమన్నారు. ఆ దేవదేవుని దయతోనే తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో పనిచేసే భాగ్యం దక్కిందన్నారు. టిటిడిలో మంచి పరిపాలన సాగించేలా చూస్తానన్నారు. జవాబుదారీ తనంతో తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.




ఆదివారం టిటిడి నూతన ఇఒగా బాధ్యతలు స్వీకరిస్తున్న జె.శ్యామలరావు, అనంతరం ధ్వజస్థంభానికి ప్రణమిల్లుతున్న దృశ్యం

స్వామివారి దర్శనార్థం వచ్చే ప్రతి భక్తుడు సంతోషంగా వెళ్ళేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆగమోక్తంగా స్వామివారికి కైంకర్యాలు సక్రమంగా నిర్వహించడంతోబాటు తిరుమలకు వచ్చిన భక్తులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు భక్తులకు చిన్నపాటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. టిటిడి నిధులు సక్రమంగా వినియోగించేలా చూస్తానన్నారు. అంతకుముందు నూతన ఇఒ శ్యామలరావు దంపతులు ఆలయ సాంప్రదాయం మేరకు తోలుత వరాహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం వెంకన్న ఆలయంకు చేరుకుని ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడిసివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,డిప్యూటీ ఇఒ పెంచలకిశోర్ ఉన్నారు.


### నిమిషాల్లోనే భక్తుల సౌకర్యాలపై ఆరా

సామాన్యభక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని, భక్తులు స్వామివారిని దర్శించుకుని సంతోషంగా వెళ్ళేలా చూస్తానని చెప్పిన మాట ప్రకారమే నూతన ఇఒ శ్యామలరావు తనదైన రీతిలో పనితీరు మొదలుపెట్టారు. ఇఒగా బాద్యతలు చేపట్టిన నిమిషాల్లోనే కిలోమీటర్ల దూరం బారులుతీరిన సామాన్య భక్తుల క్యూలైన్లను ఆయన తనిఖీ చేశారు. అక్కడ క్యూలో నిలబడిన భక్తులను పలకరించి వారికి అందుతున్న సౌక ర్యాలు, ఇబ్బందులును అడిగి తెలుసుకున్నారు. ఇలా వెలుపల క్యూలైన్లలో భక్తులకు చిన్నపాటి ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## తిరుమల సమాచారం

# భోగశ్రీనివాసుడికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం

**తిరుమల,జూన్ 16ప్రభాతవార్త్రప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని పంచబేరాలలో ఒకటైన భోగశ్రీని వాస మూర్తిని పల్లవరాణి సామవై ప్రతిష్టించిన రోజు గుర్తుగా ఆదివారం ఉదయం ఆలయంలో భోగశ్రీనివాస మూర్తికి ప్రత్యేక సహస్రకళశాభిషేకం నిర్వహించారు. ఆలయంలోపల గరుడాళ్వార్ సన్నిధిలో శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి, భోగశ్రీనివాస మూర్తిని, విశ్వక్సే నులనుకొలువుదీర్చారు.



శ్రీనివాసమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో అబిముఖంగా కౌతుకమూర్తి భోగశ్రీనివా సమూర్తిని, ఆయనకు అభిముఖంగా విశ్వక్సే నుల వారిని ఉంచారు. అనంతరం మూలమూర్తిని భోగశ్రీనివా సమూర్తికి కలుపుతూ దారంకట్టి అనుసం ధానం చేశారు. భోగశ్రీనివాసమూర్తికి నిర్వహించే అభిషేకాది క్రతువులు మూలమూర్తికి నిర్వహించినట్లు అవుతుంది. అనంతరం వేదపండితులు వేదపారాయణం చేయగా, అర్చకులు ప్రత్యేక సహస్రకళశాభిషేకం వైభవంగా జరిపించారు. ఆర్జితసేవలన్నీ యధావిధిగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంప తులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల్ దీక్షి తులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,పడికావలి ఏఇఒ నాయక్ ,అర్చకులు పాల్గొన్నారు.




ఆదివారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న అశోక్‌బాబు, పాల్గొన్న సభ్యులు

## తెలుగు రాష్ట్రాలకు రైల్వే కొత్త ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్

**గుంతకల్లు రైల్వే, జూన్ 16 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ కొత్త ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్‌ను నియమిస్తూ రైల్వేశాఖ నిర్ణయించింది. రైల్వే బోర్డు యాజమాన్యపు ప్రత్యేక సంచాలకులు రవిందర్ పాండే ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పిసిఇగా పని చేస్తున్న రామకృష్ణ ఈ నెల 30న పదవి విరమణ గావిస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో ప్రస్తుతం నైరుతి రైల్వే జోన్‌లో పిసిఇగా పనిచేస్తున్న బ్రహ్మానందంను నియమించారు.

## 19న బాధ్యతలు స్వీకరించనున్న డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ ఈనెల 19న తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ,సాంకేతిక శాఖల బాధ్యతలను పవన్‌కు కేటాయించిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ ఆలోచనలకు, జనసేన సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్న శాఖలను కేటాయించటంతో పార్టీశ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



## రైతును హతమార్చిన ఒంటరి ఏనుగు

**రామకుప్పంలో సంఘటన, ఐదు లక్షల ఆర్థికసాయం**




కన్న నాయక్(ఫైల్)

**కుప్పం, జూన్ 16 ప్రభాతవార్త:** వ్యవసాయ పొలాల వద్దగల పశువుల క్షేత్రంనుంచి ఇంటికి తిరిగి వస్తున్న ఓ రైతుపై హఠాత్తుగా ఒంటరి ఏనుగు దాడి చేసి హతమార్చిన సంఘటన రామకుప్పం మండలం పులిమడుగు తాండాలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు పులిమడుగు తాండాకు చెందిన రైతు కన్న నాయక్ (73) శనివారం రాత్రి తమ వ్యవసాయ పొలాల వద్దగల పశువుల షెడ్డులో పశు వులకు మేతపెట్టి ఇంటికి రోడ్డు మార్గంలో తిరుగుప్రయాణ మయ్యాడు. మార్గమధ్యలో సౌందర్ నాయక్ అనే రైతు టమోటా పొలంలో నుంచి ఒక్కసారిగా వచ్చిన ఒంటరి ఏనుగు కన్ననాయక్‌పై దాడికి దిగింది. తన తొండంతో ఒక్కసారిగా కన్ననాయక్‌ను పైకి ఎత్తి దూరంగా విసిరేసినట్లు తెలిపారు. దీంతో తీవ్రంగా గాయపడ్డ కన్న నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. పొలం వద్దకు వెళ్లిన కన్ననాయక్ ఎంతసేపటికీ తిరిగిరాకపోవడంతో కుటుంబీకులు గాలించగా తీవ్రగాయాలతో ఉన్న రక్తనాయక్ మృతదేహాన్ని గుర్తించారు. విషయాన్ని అటవీ అధికారులకు తెలియజేశారు. ఆదివారం ఉదయం చిత్తూరు అటవీ అధికారి చైతన్య కుమార్‌రెడ్డి, కుప్పం డిఎస్పీ శ్రీనాథ్, ఎఫ్ఆర్వో జయశంకర్‌లు సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిఎఫ్ఒ చైతన్యకుమార్‌రెడ్డి, దేశం నేతలు ఆనందరెడ్డి, కృష్ణా నాయక్, మునస్వామి, పత్ర నారాయణ, తదితరులు ప్రభుత్వం తరపున ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.

# రెండోరోజు నారా లోకేష్ 'ప్రజాదర్బార్'

**మంగళగిరి,జూన్ 16,ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చిన విద్యా,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రెండో రోజు "ప్రజాదర్బార్" నిర్వహించారు.ఉండవల్లిలోని నివాసంలో యువనేత స్థానిక ప్రజలను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు."ప్రజాదర్బార్" కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుంచి విశేషమైన స్పందన వచ్చింది,పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. డిఎస్సీ-2008, జీవో నెం.39 ప్రకారం ఎంటిఎస్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 2,193మందిని రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యువనేతను కలిసి విన్న వించారు.గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా చెల్లించనందున తన పాలిటెక్నిక్ సర్టిఫికేట్లు నూజివీడు కాలేజి నుంచి ఇప్పించాలని జగదీష్ అనే విద్యార్థి కోరారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సేవలను 62ఏళ్ళ వరకు కొనసాగించాలని సిబ్బంది కోరారు.నులకపేట ఎంపియూపి ఉర్దూ ప్రభుత్వ పాఠశాల్లో 9వ తరగతి విద్యా బోధనకు అనుమతి ఇవ్వాలని పాఠశాల పేరెంట్స్ కమిటి సభ్యులు యువనేత దృష్టికి తీసుకొచ్చారు.అరుదైన వ్యాధితో బాధపడుతున్న 5నెలల తన మేనల్లుడికి వైద్యసాయం అందించాలని మంగళగిరికి చెందిన షేక్ నజీనా కోరారు.డిగ్రీ,ఎంబియే పూర్తిచేసిన తనకు,తన సోదరికి ఉద్యోగాలు కల్పించాలని తాడేపల్లికి చెందిన కె.కిరణ్‌బాబు,కే.మౌనిక విజ్ఞప్తి చేశారు.దివ్యాంగుడైన తనకు 40ఏళ్ళు వచ్చినా ఉద్యోగం రాలేదని,గత ప్రభుత్వంలో నష్టపోయానని,జీవనోపాది కల్పించాలని తాడేపల్లికి చెందిన బి.శ్రీనివాసరావు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.శాశ్వత నివాసం లేనందున తమకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వడ్డేశ్వరం రాధారంగా నగర్‌కు చెందిన యర్రంశెట్టి సీతారాములు,బొంతల మారుతీ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.అంగన్‌వాడీ హెల్పర్‌గా పనిచేస్తున్న తనకు ధర్నా చేశామనే నెపంతో గత ప్రభుత్వం ప్రమోషన్ నిలిపివేసిందని,ఇప్పించాలని ఉండవల్లికి చెందిన కొలనుకొండ రాజేశ్వరీ లోకేష్‌ను కలిసి కోరారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన పెదపూడి మార్తమ్మ విజ్ఞప్తి చేశారు.ఆయా సమస్యలను విన్న లోకేష్ పరిష్కారానికి కృషిచేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు.



## త్యాగనిరతిని పెంపొందించే బక్రీద్: మంత్రి లోకేష్

**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో త్యాగనిరతిని పెంపొందించే బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు అని రాష్ట్ర విద్య,ఐటిశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇస్లాంలో త్యాగం, దానగుణాలకు ప్రత్యేకమైన స్థానముందని తెలిపారు. ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ ఈద్ అల్ అదా (బక్రీద్)

# రోడ్డు ప్రమాదంలో తెలంగాణ యువకుడు మృతి

**మరో ఇద్దరికి తీవ్రగాయాలు**

**రేణిగుంట, జూన్ 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి శ్రీకట్ట పుట్టాలమ్మ దేవస్థానం వద్ద జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. **వివరాలు** తెలంగాణ జడ్జర్లకు చెందిన గిరి(40), తిరుపతికిచెందిన మహేష్, హైదరాబాద్‌కు చెందిన అరుణ్ తిరుపతిలోని రెడ్డిభవన్ హోటల్‌లో ప్లంబింగ్ వర్క్ చేస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో ఓ ద్విచక్రవాహనంపై రేణిగుంట మండలం మామండూరు వాటర్వాల్ వద్దకు వెళ్లారు. విహార యాత్ర ముగించుకుని అదే ద్విచక్రవాహనంలో తిరిగి వస్తుండగా కరకంబాడి శ్రీకట్ట పుట్టాలమ్మ దేవస్థానం వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే క్షతగాత్రులను 108 ద్వారా చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి గిరి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. రేణిగుంట అర్బన్ సిఐ మల్లికార్జున్ ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఐపిఎస్ అధికారి బిందు మాధవ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

**విజయవాడ,జూన్16,ప్రభాతవార్త్రప్రతినిధి:** ఐపీఎస్ అధి కారి గరికపాటి బిందు మాదవ్‌పై ఉన్న సస్పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసింది. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయనను వెంటనే సర్వీసుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులో ఆదేశించింది. ఎన్నికల సమ యంలో పల్నాడు జిల్లాల్లో అల్లర్లు జరిగాయి. హిం సాత్మక ఘటనలు జరిగిన నేపథ్యంలో అప్పటి పల్నాడు జిల్లా ఎస్పీగా ఉన్న బిందుమాదవ్‌ను సస్పెండ్ చేస్తూ గతంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఘటనలు జరిగిన ఐపిఎస్ అధికారి బిందుమాదవ్ వివ రణ ఇచ్చారు. వివరణను పరిశీలించిన అనంతరం సం తృప్తి చెందిన అధికారులు సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసారు.పల్నా డులో పోలింగ్ రోజున అవాంఛ నీయ ఘటనలు పలు చోటు చేసుకున్నాయి. పలు స్టేషన్లలో ఇందుకు సంబంధించి కేసులు నమోదైయ్యాయి. ఈవీ ఎంల ధ్వంసం ఘటనలు ఈ జిల్లాలో చోటు చేసు కున్నాయి. ఇందుకు బింధు మాధవ్ ముం దుస్తు చర్యలను తీసుకో నందునే ఇలా జరిగాయనే ఫిర్యాదులు ఇసి వరకు వెళ్ళి సస్పెన్షన్‌కు గురయ్యారు. ప్రభుత్వం ఇప్పుడు ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేసింది.



# ఫర్నిచర్ అప్పగించని జగన్ నీతులు చెప్పడమా?

**నాడు 'కోడెల'పై అసత్య ఆరోపణలు చేసి పొట్టన పెట్టుకొన్నారు: మంత్రి అనగాని సత్యప్రసాద్**



**అమరావతి, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్ష నేత జగన్ ఇంట్లో ఉన్న ప్రభుత్వ ఫర్నిచర్ సరెండర్ చేయకుండా వాడు కుంటూ, వైఎస్సార్సీ నేతలు నీతులు చెప్పటం సిగ్గుచేటని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాదన పేర్కొ న్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, గతంలో ఫర్నిచర్ విషయంలో టిడిపి నాయకుడు, ఎపి రాష్ట్ర మాజీ స్పీకర్ దివంగత కోడెల శివప్రసాద్‌పై అసత్య ఆరోపణలు చేసిన వైఎస్సార్సీ నాయకులు ఇపుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కోడెల శివప్రసాద్ తప్పు చేసి చనిపోలేదని, వైఎస్సార్సీ నేతల వేధింపులకు గురై చనిపోయారన్నారు. కోడెలది ఆత్మహత్య కాదని, వైఎస్సార్సీ నేతలు చేసిన హత్య అని అన్నారు. నాడు కోడెల శివప్రసాద్‌పై లేనిపోని నిందలు వేసి మంచి మనిషిని పొట్టనబెట్టుకోవటమే కాక కోడెల కుటుంబాన్ని మొత్తం మానసిక క్షోభకు గురిచేశారన్నారు. కె.ట్యాక్స్ అని, ఫర్నిచర్ అని 30 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబంపై లేని మరకలు మోపారన్నారు. తన ఇంటి నుంచి ఫర్నిచర్ తీసుకెళ్లాలని, అప్పటి స్పీకర్‌కు రెండు సార్లు కోడెల లేఖలు రాసినా పట్టించుకోకుండా తప్పుడు కేసులు పెట్టటం మీ కక్షసాధింపు చర్యలకు నిదర్శనం కాదా? అని ప్రశ్నిం చారు. తాడేపల్లి, లోటస్ పాండన ఇళ్లకు రూ.50 కోట్లు సిఎంఒ ఖాతా నుంచి తీసుకువచ్చి ఫర్నిచర్, ఇతర వసతు లను తన నివాసంలో అమర్చుకున్నారని అన్నారు. ఆ ఫర్ని చర్‌ను తిరిగి అప్పగిస్తానని ప్రతిపక్షనేత జగన్ ఇప్పటివరకు ప్రభుత్వానికి ఒక్కలేఖ కూడా రాయలేదన్నారు. నేడు ఆ భగ వంతుడు కోడెల కుటుంబాన్ని కడిగిన ఆణిముత్యం లాగా జనాల్లోకి నిలిపారన్నారు. వారిపై నిందులు మోపిన వారి దొంగబుద్ధిని రాష్ట్ర ప్రజలు మొత్తం తెలుసుకునే విధంగా చేశాడన్నారు. కర్మసిద్ధాంతం ప్రతిఒక్కరూ నమ్మాల్సిందేనని మంత్రి 'అనగాని' పేర్కొన్నారు. జగన్‌రెడ్డి కోడెలకే చేసిందే ఈరోజు తనకు తిరిగి వచ్చిందన్నారు. అది కూడా ఒక్క ముఖ్యమంత్రిగా చేసిన తర్వాత, ప్రజలు జగన్ దొంగ బుద్ధి చూసి నేడు ఛీ కొడుతున్నారని తెలిపారు. ప్రజల్లో ఈ అరాచకాలపై చర్చజరగాలని అనగాని పేర్కొన్నారు. జగన్‌కి ఏమాత్రం నైతిక విలువలున్నా, ప్రభుత్వ సొమ్ముతో తన ఇంట్లోకి కొనుగోలు చేసిన ఫర్నిచర్‌ను ప్రభుత్వానికి అప్పగించాలని మంత్రి 'అనగాని' అన్నారు.

# పారిశ్రామిక వేత్తల సహకారంతో గురుకులం రూపు రేఖలు మార్చేస్తా

**ఒక ఇరుకు గదిలో 25 మంది విద్యార్థినులా?: అవాక్కయిన ఎంఎల్ఎ సుధీర్‌రెడ్డి**




ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్,జూన్ 16 ప్రభాతవార్త:** ఐదేళ్ళ పాటు నిరుపేద విద్యార్థులు చదువుకునే హాస్టళ్ళను గురించి పట్టించుకోలేదు. నాడు నేడు అంటూ నిధులు మంజూరు చేసుకొని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన అనుచరులు భోంచేసేసారు. రాబోవు ఆరు నెలల్లో చుట్టుపక్కల ఉన్న పారిశ్రామికవేత్తల సౌజన్యంతో గురుకులాలు, హాస్టళ్ళ రూపురేఖలను మార్చి వేస్తానని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన శ్రీకాళహస్తిలోని దళిత బాలికల గురుకులంను ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన ఒకచిన్న ఇరుకు గదిలో 25 మంది ఉన్నట్లు గుర్తించి అవాక్కయ్యారు. ఇంత దారుణమా? వయస్సుకు వచ్చిన అమ్మాయిలు పాతిక మంది ఒక గదిలో ఉంటే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.ఇక్కడ పరిస్థితి కనీస సదుపాయాల్లేదు. మరుగుదొడ్లు అధ్వాన్నం.పారిశుద్యం అస్తవ్యస్తం. డైనింగ్ హాల్ చక్కగా నిర్వహిస్తున్నందుకు అధికారులను అభినందించారు.

### ఆర్నెల్లలో శ్రీకాళహస్తి రూపు రేఖలు మార్చేస్తాం

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం రూపు రేఖలను ఆర్నెల్ల లోపల మార్చేస్తానని బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. దళిత బాలికల గురుకులాన్ని పరిశీలించిన తరువాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ల వ్యవస్థల్ని వైకాపా శాసనసభ్యుడు బియ్యపు మధు సూదనరెడ్డి తన చెప్పు చేతుల్లో పెట్టుకొని తన స్వార్థానికి వాడుకుంటూ నిర్వీర్యం చేసారన్నారు.తాను గెలిచిన వారం నుంచి వ్యవస్థలపై దృష్టి సారించానన్నారు. మొదట అవినీతికి ఆలవాలంగా మారిన ఆలయంలో సంస్కరణలు చేపట్టామ న్నారు. తరువాత నిరుపేదల ఇళ్ళకు సంబంధించిన టిడ్కొ ఇళ్ళ ఎదుట కొందరు ఆక్రమణ దారులు అడ్డంగా కాంప్లేక్సులు నిర్మించి దారిలేకుండా చేసారన్నారు.వాటిని తొలగించామన్నారు.మున్సి పాలిటిలో ఆక్రమణలను తొలగించమని గతంలో పలుకుబడికి తలొగ్గిన అధికారులు స్వేచ్ఛగా పని చేయమని సూచించామన్నారు. ఆర్నెల్లలో పుణ్యక్షేత్రం రూపు రేఖలు మార్చటానికి కంకణం కట్టుకున్నామన్నారు.నిరుపేదలు స్వేచ్ఛగా బతకాలన్నది లక్ష్యం అన్నారు.ఐదేళ్ళలో కనీస సదుపాయాల గురించి,సమస్యలను పట్టించుకోలేదన్నారు. మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. ఆర్నేల్లో గ్రీన్ ప్యానల్,కజారియా పరిశ్రమల దారులను భాగస్వాముల్ని చేసి ఈ ఆహ్లాదకర వాతావరణంతో కార్పొరేట్ పాఠశాలగా తీర్చిదిద్దుతామని వివరించారు. నిరుపేద విద్యార్థులు చదువు కునే విద్యాసంస్థల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. మీడియా కూడా సమస్యలను నిర్భయంగా రాయాలని సూచించారు.ప్రజలుమార్పు కోరుకొని తమకు అవకాశం కల్పించారు.నేను ప్రజా తీర్పుకు అనుగుణంగా పని చేయాలి. నాతో పాటు అధికారుల తీరు మారాలన్నారు. సుధీర్‌రెడ్డి ప్రిన్సిపల్ ప్రభావతికి, వార్డెన్ సలోనిలకు పలు సూచనలు చేసారు. ఆయనతో పాటు విజయకుమార్ నాయుడు, కంఠా రమేష్, షాకిర్ అలి, కాసరం రమేష్,ముని రాజానాయుడు, పోలూరు శ్రీనివాసులరెడ్డి, గ్రీన్‌ప్యానల్ పరిశ్రమ ఎజిఎం హెచ్ఆర్ డి.బాల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.


**CSB Bank** Trusted Heritage Smart Future

## PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 24th June 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal Outstanding as on 14-06-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | RAJAMUNDRY | VUDATHU VENKATA SATYA SURYA GOPALAKRISHNAKAMALNABHAM | 1553960 | 1 | 69272.75 | 220 |
| 2 | VISAKHAPATNAM | NATTI APPALARAJU | 3413045 | 1 | 18975 | 4.6 |
| 3 | NARSIPATNAM | PAILA RAMANAMMA | 4720726 | 1 | 48828.5 | 9.8 |
| 4 | NARSIPATNAM | POLUPARTHI NAIDU | 4730591 | 1 | 19922.5 | 4 |
| 5 | NARSIPATNAM | POLUPARTHI NAVEEN | 4730682 | 1 | 85227.94 | 17.2 |
| 6 | NARSIPATNAM | PARIMI SURESH | 4747108 | 1 | 90920.98 | 22.8 |
| 7 | ELURU | NAGA DURGA RAO KOMMOJU | 4699579 | 1 | 20611.94 | 4.7 |
| 8 | ELURU | ISUKAPATI SUNEEL DAYANAND KUMAR | 4732567 | 1 | 53049.19 | 11.6 |
| 9 | ELURU | RUPPA SINDHU | 4734834 | 1 | 187383.64 | 41.1 |
| 10 | ANAKAPALLE | YARRAMSETTI SAI KIRAN | 4724479 | 1 | 36663.94 | 7.4 |
| 11 | CHODAVARAM | YELISETTI RAMANABABU | 4519021 | 1 | 82037.97 | 17.37 |
| 12 | CHODAVARAM | PATTA KAMESWARARAO | 4643061 | 1 | 110654.14 | 23.31 |
| 13 | CHODAVARAM | ALAJANGI ANITHA | 4726848 | 1 | 55488.44 | 12.24 |
| 14 | CHODAVARAM | GOKADA VARAHAMURTHY | 4729203 | 1 | 20845 | 4.3 |
| 15 | CHODAVARAM | MALLAPUREDDY BALAJI | 4730239 | 1 | 19922.57 | 4.26 |
| 16 | CHODAVARAM | ATTHILI DIVYA SANKARI | 4734729 | 1 | 115794.64 | 25.53 |
| 17 | CHODAVARAM | SENAPATHI SANKARA RAO | 4751552 | 1 | 43916.32 | 11.67 |
| 18 | PEDAGUMMALURU - ADDAROAD | CHOKKA JAGADEESH | 4719334 | 1 | 82865.69 | 16.7 |
| 19 | PEDAGUMMALURU - ADDAROAD | SUNKARA NAGAMANI | 4729522 | 1 | 129083.5 | 34.2 |
| 20 | PEDAGUMMALURU - ADDAROAD | GANGALA LAJAR | 4730987 | 1 | 29915.44 | 6.1 |
| 21 | SABBAVARAM | SARIPALLI YERNAIDU | 4643891 | 1 | 202055.46 | 50.2 |
| 22 | SABBAVARAM | OMMI HARISH NAIDU | 4669086 | 1 | 18928.44 | 3.8 |
| 23 | SABBAVARAM | BALIREDDI PENTAYYA | 4722173 | 1 | 111304.39 | 22.3 |
| 24 | SABBAVARAM | MUPPIDI NOOKALAMMA | 4728780 | 1 | 16371.36 | 6 |
| 25 | SABBAVARAM | POTHALA VARALAKSHMI | 4735538 | 1 | 107149 | 26.9 |
| 26 | RAVULAPALEM | ADIKARI DURGA PRASAD | 4730287 | 1 | 81871.8 | 16.5 |
| 27 | KOTHAPETA | VANGURI SAI RAMANJANEYULU | 4652978 | 2 | 165895.68 | 33.4 |
| 28 | JAGGAMPETA | VELIDI NAGESWARARAO | 4698570 | 1 | 78052.94 | 15.7 |
| 29 | DUPPITURU | PANCHADARLA SANDEEP | 4709715 | 1 | 80501.19 | 16.1 |
| 30 | DUPPITURU | PALISETTY TRINADH | 4714564 | 1 | 14881 | 3.02 |
| 31 | DUPPITURU | MYLAPALLI DURGAMMA | 4723000 | 1 | 90970 | 22.35 |
| 32 | DUPPITURU | AYETE SRINU | 4724474 | 1 | 78284.69 | 15.68 |
| 33 | DOWLESWARAM | KORNI KISHORE KUMAR | 4704070 | 2 | 150838.2 | 30.5 |
| 34 | DOWLESWARAM | THIGIREDDY GANIRAJU | 4707577 | 1 | 18798.5 | 3.8 |
| 35 | DOWLESWARAM | NAGIREDDY NANIBABU | 4721211 | 1 | 88828.95 | 17.8 |
| 36 | DOWLESWARAM | KANCHI SUDHAKAR | 4722328 | 1 | 19809.86 | 4.1 |
| 37 | DOWLESWARAM | APPARABOTHU SATISH | 4730028 | 1 | 114246.98 | 23 |
| 38 | DOWLESWARAM | TAMMISETTI POSI BABU | 7665215 | 1 | 453883 | 97.1 |
| 39 | KADIYAM | CHOLLANGI DURGA PRASAD | 4730995 | 1 | 65159.94 | 13.2 |
| 40 | KOTHAKOTA | GANJI ALEKYA | 4729004 | 1 | 69692.5 | 14 |
| 41 | MUMMIDIVARAM | MENDA HARIKA | 4659014 | 4 | 567995.65 | 117.2 |
| 42 | MUMMIDIVARAM | YEDIDA SATYANANDAM | 4753125 | 1 | 118172.46 | 29.4 |
| 43 | PERURU | NANDYALA NAGENDRA BABU | 4725642 | 1 | 199519 | 41 |
| 44 | PERURU | NANDAYALA NAGENDRABABU | 4725710 | 1 | 12098 | 2.5 |
| 45 | PERURU | SRIMANTHULA JANAKI RAMA BHAVANI SATYA PAVAN KUMAR | 4729405 | 1 | 116233.89 | 23.4 |
| 46 | PERURU | VITTANALA RAJESH | 4731699 | 1 | 49752.94 | 10.6 |
| 47 | PERURU | GUBBALA SRINIVAS RAO | 4734697 | 1 | 127361.76 | 25.7 |
| 48 | AMBAJIPETA | SARELLA SAI RAM | 4653330 | 1 | 19244 | 3.91 |
| 49 | AMBAJIPETA | MUSHINI GANESH | 4692237 | 1 | 14400.5 | 3 |
| 50 | AMBAJIPETA | NELA VENKANNA | 4710587 | 1 | 12729.5 | 4.8 |
| 51 | AMBAJIPETA | SARELLA SURESH | 4716509 | 1 | 56333.44 | 11.4 |
| 52 | AMBAJIPETA | THOTTARAMUDI MANJU BHARGAVI | 4724487 | 1 | 117644.39 | 24.4 |
| 53 | AMBAJIPETA | URRAM NAGARJUNA | 4727037 | 1 | 26355 | 5.4 |
| 54 | AMBAJIPETA | CHEVALA RANJITH KUMAR | 4729977 | 1 | 182566.64 | 36.7 |
| 55 | AMBAJIPETA | VANUMU SATYANARAYANA | 4732067 | 1 | 212068.64 | 42.7 |
| 56 | AMBAJIPETA | VITTANALA KUMARI | 4732074 | 1 | 95006.69 | 19.9 |
| 57 | AMBAJIPETA | VASAMSETTI JAYA PRAKASH | 4732353 | 1 | 205378.14 | 41.4 |
| 58 | AMBAJIPETA | TOLETI SUBRAHMANYESWARA RAO | 7699020 | 1 | 149113.49 | 37 |
| 59 | NARASAPUR | YADLAPALLI LAKSHMIPATI | 4642149 | 1 | 139670.5 | 28 |
| 60 | NARASAPUR | SIDDIREDDY VIJAYA LAKSHMI | 4734781 | 1 | 17707.94 | 3.6 |
| 61 | NARASAPUR | JUTTIGA VENKATA SAI PAVAN | 4734855 | 1 | 210513.14 | 42.5 |
| 62 | CHAGALLU | PEDAVEGI VENKATESH | 4714492 | 1 | 19776 | 4 |
| 63 | CHAGALLU | ADI VENKATA MALLIKHARJUNARAO | 4733640 | 1 | 73428.19 | 14.8 |
| 64 | BICCAVOLU | CHAPALA SURESH | 4730532 | 1 | 19121.75 | 3.9 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

VISHAKHAPATNAM | 17 June 2024

17-6pg4.qxd OK:17-6pg4.qxd 1/1/02 6:03 AM Page 1



వార్త

నేరస్తులను శిక్షించుటే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.

-ఆల్బర్ట్ కామూ

# జి7 వేదికపై 'గ్లోబల్‌సౌత్' సవాళ్లు

ప్రపంచంలోని సంపన్న దేశాలకూటమి జి7 సదస్సులో విశిష్ట అతిథిగా పాల్గొన్న మోడీ ప్రపంచ దేశాలకు ఇచ్చిన పిలుపు గ్లోబల్ సౌత్ సాధికారత దిశగానే సాగిందని చెప్పాలి. సాంకేతిక రంగంలో గుత్తాధిపత్యం ఉండకూడదని అది ఏ ఒక్క ప్రాంతానికి పరిమితం కారాదని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు ప్రపంచ దేశాలను ఆలోచింప చేసింది. ఆధునిక సాంకేతికతలు అందరికీ అందుబాటులోకి వచ్చేలా చూడాల్సిన బాధ్యత సంపన్న దేశాలు,అగ్రరాజ్యాలపైనే ఉందని భారతప్రధాని నొక్కిచెప్పారు.సమ్మిళిత సమాజానికి పునాదులు వేయడం ద్వారా అసమానతలు వాటికవే కనుమరుగవుతాయని ఉద్ఘాటించారు. గ్లోబల్‌సౌత్‌కు ఎదురవుతున్న సవాళ్లను ప్రస్తావించి ఈదేశాలను ఒకవిధంగా హెచ్చరించారు. తన 50వ శిఖరాగ్ర సదస్సులో ఏడు సంపన్న దేశాల కూటమి ప్రధానంగా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, ఉక్రెయిన్‌కు ఆర్థికసాయం, గాజాపై ఇజ్రాయిల్ యుద్ధం, ఆఫ్రికా వలసలు, ఆర్థికభద్రత, కృత్రిమ మేధపై అంతర్జాతీయ సహకారం వంటి అంశాలపైనే చర్చించేందుకు జి7కూటమి సమావేశమైంది.ఇక రెండు దేశాలపై జరుగుతున్న యుద్ధాలు ప్రధానచర్చకు వచ్చాయని చెప్పాలి. ఉక్రెయిన్‌పై దండయాత్రను ప్రారంభించిన తర్వాత రష్యా సెంట్రల్ బ్యాంకుకు చెందిన సుమారు 300బిలియన్ డాలర్ల ఆస్తులను యూరోపియన్, అగ్రరాజ్యాలు స్తంభింపచేసాయి.ఇప్పుడు వడ్డీరూపంలో వచ్చే50బిలియన్ డాలర్లు రుణంరూపంలో ఉక్రెయిన్‌కు అందించాలని నిర్ణయించాయి. ఇందుకు సంబంధించిన విధివిధానాలు కూడా రూపొందించాలని తీర్మానించాయి. గాజాలో యుద్ధం ముగింపు కోసం అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రతి పాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను జి7 దేశాలు అన్నీకూడా సమర్థించాయి. అయితే ఈలోపు పుతిన్ ప్రతిపాదించిన సంధి సూత్రం ఇందుకు అడ్డంకులు వేసేందుకేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తక్షణమే కాల్పులు విరమించాలని, సైన్యాన్ని వెనక్కి తీసుకోవడంతోపాటు నాటోలో చేరబోమని లిఖితపూర్వక హామీఇస్తే వెంటనే తమ సైన్యాన్ని వెనక్కి రప్పిస్తామంటూ పుతిన్ జి7 దేశాల కూటమి నేతలకు తనవంతు ప్రతిపాదనగా చూపారు. అయితే రష్యా ఆస్తులు స్తంభింపచేసిన కూటమికి తగినట్లుగానే ధీటుగా రష్యావద్ద ఉన్న యూరోపియన్ ఆస్తులను స్తంభింపచేసే సత్తా తమకు కూడా లేకపోలేదంటూ సంకేతాలిచ్చిన పుతిన్‌కూటమి ప్రతిపాదనలకు తలొగ్గుతారా అన్నది ప్రశ్నార్థకమే. దాదాపు రెండేళ్లకు పైబడి ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రతో ఆచిన్న దేశం వణికిపోయింది. నాటో మద్దతు లేకుండా ఈదేశం పూర్తి స్మశానంగా మారేదని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. బ్రిటన్, అమెరికా,ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యాలు అందిస్తున్న సాయంతోనే ఉక్రెయిన్ రష్యాపై ధీరోదాత్తంగా పోరాడుతోంది. తాజాగా అందిస్తున్న 50 బిలియన్ డాలర్ల రుణం కూడా ఆదేశానికి ఆపత్‌సమయంలో ఎంతోమేలు చేస్తుందని నిస్సందేహంగా చెప్పగలం.గతఏడాది జరిగిన జి7సదస్సులో చైనా, రష్యావంటి దేశాలు తమ ఆర్థికబలంతో ఇతరులపై ఇష్టాయిష్టాలను రుద్దకుండా ఉండేందుకు 'యాంటీ కోర్సి న్‌ప్యాక్ట్'అవసరమన్న తీర్మానాన్ని జి7కూటమి ఆమోదించింది.అలాగే ఆనాడు జపాన్‌లో జరిగిన ఈ సదస్సులోఅత్యంత విశ్వసనీయమైన కృత్రిమమేధను విశ్వవ్యాప్తం చేయాలని నిర్ణయించారు.కానీ ఇక్కడ ఒక విషయంమనం గుర్తుంచుకోవాలి. ఈ జి7 కూటమికి ఎలాంటి చట్టాలను కూడా చేసే అధికారాలుండవు.అయితే ఆర్థికపరంగా అన్ని దేశాలకు సాయం అందచేతలో కీలకంగా వ్యవహరిస్తాయి. మూడేళ్లక్రితం నిర్వహించినసదస్సులో ఆర్థికమంత్రులు సమావేశమై బహుళజాతి కంపెనీల నుంచి అధికపన్ను కట్టేలావ్యవస్థలు అమలు చేయాలని నిర్ణయించాయి. అలాగే అభివృద్ధిచెందుతున్న దేశాలకు ఆర్థికసాయంచేయడం,వాతావరణంలో ఏర్పడే మార్పులు, అధికవేడిని నివారించే కార్యాచరణ చేపట్టడం వంటివి జి7ప్రధాన బాధ్యతలుగా ఉంటాయి. తాజాగా ఇటలీలోని అపూలియాలో జరిగిన జి7కూటమి సదస్సులో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, గాజాపై ఇజ్రాయిల్ నరమేధం వంటి వాటిపైనే చర్చకు వచ్చాయి. పనిలోపనిగా ఉక్రెయిన్ అధ్యక్షుడు స్విట్జర్లాండ్‌లో జరిగే అంతర్జాతీయ సదస్సుకు అందరినీ ఆహ్వానించడం,రూ.25 వేలకోట్ల మేర రుణప్యాకేజిని జి7 కూటమి అందించేందుకు నిర్ణయించడంపై ధన్యవాదాలు తెలిపేందుకు హాజరై భారత ప్రధానిమోడీకి కూడా ఆహ్వానంపలికారు. జి7కూటమిలో భారత్ సభ్యదేశం కాదు. శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశం మాత్రమే.అయితే ఇటలీ ప్రధాని ఆహ్వానంమేరకు విశిష్ట అతిథిగా హాజరైన ప్రధాని మోడీ అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను ప్రస్తావించి ప్రపంచదృష్టిని ఆకర్షించారు.ప్రపంచ దేశాల్లోని అనిశ్చిత పరిస్థితులు, ఉద్రిక్తతల ప్రభావం ఒత్తిడి గ్లోబల్ సౌత్‌దేశాలకు సవాలుగానే మారుతోందని మోడీ ఈకూటమికి గుర్తుచేసారు. గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతపై అంతర్జాతీయ వేదికల్లోప్రస్తావించడం భారత్ తనబాధ్యతగా గుర్తించింది. అందువల్లనే జి20కూటమిలో ఆఫ్రికాదేశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామనికూడా గుర్తుచేసారు. కృత్రిమ మేధపై జాతీయ వ్యూహాన్ని రూపొందించిన కొద్దిదేశాల్లో భారత్ కూడాచేరిందని కృత్రిమమేధకు విస్తృత ప్రాచుర్యం కల్పించాలని కూడా మోడీ అభిలషించారు. వాతావరణ మార్పులపై తక్షణ స్పందన కోసం మిషన్‌లైఫ్ అమలును ఈవేదికపై మోడీప్రస్తావించి ఇతరదేశాలకు మార్గదర్శకమయ్యారు.మొక్కలు నాటడం మహోద్యమంగా మార్చాలని సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించినమోడీ ఎన్నికల్లో తమ గెలుపును ప్రజాస్వామ్య విజయంగా మోడీ సంపన్న కూటమికి వివరించారు.మొత్తంగా చూస్తేజి7 కూటమి వేదికను ప్రధానిమోడీ గ్లోబల్‌సౌత్ నినాదానికి వినియోగించుకోవడంలో సఫలీకృతులయ్యారని చెప్పవచ్చు.

మనం ఎంత పనిచేయబోతున్నామన్నదే ముఖ్యం కాదు. ఎలా చేయబోతున్నామనేది ముఖ్యం.



సెయింట్ థెరిస్సా

మాట ఇవ్వటానికి తొందరపడొద్దు. ఇచ్చిన మాట నెరవేర్చటానికి వెనుకాడవద్దు.



లియో టాల్‌స్టాయ్

# ప్రజావాక్కు



## జనరల్ బోగీలను పెంచాలి

నిత్యం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రయాణికులు రైళ్ల ద్వారారాకపోకలు సాగిస్తున్నారు.జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఉంది. సీట్లు తక్కువగా ఉండటం,స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో ఊపిరాడక చిన్నారుల ప్రాణాలుపోయిన సందర్భాలున్నాయి. రెండోఅతిపెద్ద రవాణావ్యవస్థగా ఉన్న రైల్వేలు,ప్రజలకు అందిస్తున్న సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. అదేసమయంలో దూర ప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేక రైళ్లలో స్లీపర్‌క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. స్లీపర్ బోగీలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నారు. స్లీపర్ స్థానంలో ఎసిబోగీల సంఖ్యను పెంచుతున్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో స్లీపర్ క్లాస్‌బోగీలకు కోతపడుతోంది. ఫలితంగా సీటు, బెర్త్ దొరక్క ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## యువతకు ఉపాధి కల్పించాలి

**యువతకు** ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే దేశం ఎదుర్కొనే అతిపెద్ద సవాల్ అని ఇటీవలి రాయిటర్స్ సంస్థ అధ్యయనం తెలియచేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగకపోవడం,ఆరుశాతం మంది పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నాలుతుశాతం మంది పేదరికాన్ని ప్రధాన సమస్యలుగాసదరు అధ్యయనం పేర్కొంది.2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికంలో 20-24యేళ్ల మధ్య యువతలో నిరుద్యోగం 44.49 శాతానికి పెరిగిందని, మార్చి 2021 నాటి దేశవ్యాప్తంగా 9.79లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్రప్రభుత్వం నివేదిక తెలియచేస్తోంది. ఇందులో ఒక్క రైల్వేలోనే 2.93 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ఇవికాక వివిధ రాష్ట్రాల్లో భర్తీ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలూ లక్షల సంఖ్యలోనే ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## చిన్నారులను రక్షించాలి

**దేశంలో** గంజాయి విక్రేతలు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. చాక్లెట్ల రూపంలో విక్రయిస్తున్నారు. యువత, చిన్నారులను లక్ష్యంగా చేసుకొని, వారి భవితని చిదిమేస్తున్నారు. పోలీసులు గట్టి నిఘా పెట్టి, దాడులు చేసి, యువత చిన్నారుల్ని రక్షించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## అవకతవకగా నీట్

**దేశవ్యాప్తంగా** వైద్యకళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష, ఆశావహ విద్యార్థులకు వేటుగా మారడం కడు శోచనీయం.అవకతవకల విధానంగామారి,లక్షలాది విద్యార్థుల భవితను డోలాయానంలో పడవేయడం ఖండనీయం. ఈ దుస్థితికి కేంద్రం బాధ్యత వహించాలి. ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు వైద్యకళాశాలలో ప్రవేశానికై ఈ పరీక్ష రాస్తుంటారు. ఒక సీటు పొందడానికి పాతిక మంది పోటీ పడుతుంటారు. వారి కుటుంబాలు ఈ పరీక్షకు సన్నద్ధం చేయడం కోసంలక్షల రూపాయల్ని వెచ్చిస్తుంటారు.పేద, మధ్య తరగతి కుటుంబాలు ఈ పరీక్షస్థాయికి తమ పిల్లలు చేరడానికే అప్పులపాలవుతుంటారు. ఇంకోవైపు కోచింగ్ సెంటర్లలో విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడి. ఆత్మహత్యల దాకా వెళ్లే పరిస్థితి. ఇంతమంది ప్రతిష్టాత్మకంగా భావించే, ఇంత పోటీ ఉన్న ఈ ప్రవేశ పరీక్షను కేంద్రం ఎంత పకడ్బందీగా జరపాలి? అర్హులైన విద్యార్థులు నష్టపోకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి?

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## పాఠ్యపుస్తకాల్లో రాజకీయాలా?

**ఇటీవల** తెలంగాణలో విడ్డూరం జరిగింది. విద్యార్థుల పాఠ్య పుస్తకాలలోబిఆర్ఎస్‌నాయకుల గురించి ముందుమాట ముద్రించారు.ఇది సిగ్గుచేటు.ఇది గమనించిన ప్రస్తుత సర్కార్ వెంటనే వాటిని తొలగించే ప్రయత్నంచేసింది. అసలు విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో రాజకీయాలు ఎందుకు? అంతగా ప్రచార ఆర్భాటం భారసాకు అవసరమా?బడిపిల్లలు మనసులని కలుషితం చేయడం భావ్యమా? అనిఆలోచించాలి.దీనివల్ల పిల్లలకు ఎటువంటి లాభమో తెలియచెప్పాలి. మరోసారి ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టిచర్యలు తీసుకొని జరిగిన తప్పులని వెంటనేసరిదిద్ది తక్షణం విద్యార్థులకు పుస్తకాలు అందచేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఉచిత విద్య, వైద్యం అవసరం

**అమరావతి** రాజధానిగా నూతన ప్రభుత్వం చేపట్టబోయే ప్రజా పథకాల్లో హెచ్చుశాతం ప్రజలు సీనియర్ సిటిజన్లు, ఉచిత వైద్యం, విద్య ప్రధానంగా కోరుతున్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కన్నా 50శాతం రాయితీ సమంజసం. రాజధాని అభివృద్ధి,పోలవరం నిర్మాణం,పోస్టుల భర్తీఎన్నో సమస్యలను పరిష్కరిస్తుంది. ఇప్పటికే మార్చిన ముఖ్య నిర్ణయాలు హర్షదాయకం.

-బొల్లోజు మెఘానాథం, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తీవ్రవాదం తీవ్రత తగ్గేదెప్పుడు?

*ఉగ్రవాదంలో అధిక ప్రభావిత ప్రాంతంగా దక్షిణాసియా కొనసాగుతోంది. మనదేశంలో ఉగ్రవాద మరణాల సంఖ్యతగ్గింది. దేశంలో 2022-23లో 18 మరణాలు, 2021-22లో 45 మరణాలు, 2020- 21లో 49 మరణాలు తగ్గాయి. ఉగ్రవాదం మధ్యస్థంలో ఉండడం వల్లనే తక్కువ స్కోర్ నమోదైంది. దక్షిణాసియాలో భారతదేశం మాత్రమే అభివృద్ధిని నమోదు చేసిన దేశం కాదు. శ్రీలంక, నేపాల్‌లో ఎటువంటి ఉగ్రదాడులు మరణాలు లేవు. అయినప్పటికీ 2023లో దక్షిణాసియా అత్యధిక సగటు జిటిఐ స్కోర్‌ను కలిగి ఉన్న ప్రాంతంగా ఉంది. ఇది 2007 నుండి కొనసాగుతోంది. ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తత లు పరిష్కరించబడాలి. లేకుంటే తీవ్రవాదం మరింత పెరిగే అవకాశం ఉంది. గాజా సంఘర్షణ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలి.*

**డి.జయరామ్**

టెర్రర్ అంటే భయం అని అర్థం. ఉగ్రవాదం మానసికంగా చూస్తే ఇదో రుగ్మత. సామాజికంగా చూస్తే ఇదో పైశాచికత్వం. మతపరంగా చూస్తే ఇది నిషిద్ధం. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద కార్యకలాపాల మూలంగా ఎంతో మంది అమాయకులైన ప్రజలు బలవుతున్నారు. ప్రముఖ అంతర్జాతీయ థింక్ ట్యాంక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ ప్రచురించిన గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ (జిటిఐ) 2024 నివేదిక ఇటీవల విడుదలైంది. జిటిఐ ప్రపంచ తీవ్రవాద పోకడలపై అత్యంత సమగ్రమైన వనరులను అందిస్తుంది. ఇది మొత్తం ఉగ్రవాద సంఘటనల సంఖ్య. ఉగ్రవాదుల పట్ల సంభవించిన మొత్తం మరణాల సంఖ్య, ఉగ్రవాదుల వల్ల సంభవించిన మొత్తం గాయాలు, ఉగ్రవాదుల ద్వారా బందీలుగా ఉన్న మొత్తం సంఖ్య అనే నాలుగు సూచికల ఆధారంగా 163 దేశాలకు ర్యాంక్ ఇచ్చింది. మొదటి ఐదు స్థానాలలో బుర్కినా ఫాసో, ఇజ్రాయెల్, మాలి, పాకిస్థాన్, సిరియా దేశాలు ఉన్నాయి. చివర్లో ఉన్నది జింబాబ్వే దేశం. మనదేశం 14వ స్థానంలో ఉంది. ఈ నివేదిక తీవ్రవాదం ప్రపంచానికి ఓ ముప్పుగా మారిందని పేర్కొంది. జిటిఐ నివేదికలో 2023 సంవత్సరానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. రాజకీయ అస్థిరత ప్రాంతాల్లో తీవ్రవాదం వృద్ధిచెందింది. మత ప్రేరేపిత ఉగ్రవాదం గణనీయంగా తగ్గింది. తీవ్రవాద మరణాలు 2015లో 57 దేశాలలో, 2022లో 44 దేశాలలో జరగగా 2023లో మాత్రం 41 దేశాలకు తగ్గింది. బుర్కినాఫాసో దేశం తీవ్రవాదంలో మొదటిస్థానాన్ని ఆక్రమించింది. ఇక్కడ దాడులు 17 శాతం తగ్గినప్పటికీ మరణాలు 68శాతం పెరిగాయి. 2014 నుంచి ఈ దేశంతోసహా పొరుగున ఉన్న మాలి, నైజర్లలో కూడా ఉగ్రవాదం యేటా క్షీణిస్తోంది. 2023లో జరిగిన మొత్తం ఉగ్రవాద మరణాల్లో కేవలం పది దేశాలు మాత్రమే 87శాతంగా ఉన్నాయి. గత దశాబ్దంలో ఇక్కడ తీవ్రవాద కార్యకలాపాల కేంద్రీకరణ తీవ్రమయ్యాయి.ప్రపంచంలో తీవ్రవాద సంఘటనలు22శాతం తగ్గి3350గా నమోదయ్యాయి. 22 శాతం పెరుగుదలతో 8352 మంది మరణించారు. 2017 తరువాత ఇదే గరిష్టం. హమాస్ దాడులను మినహాయించినా మరణాలు ఐదు శాతం పెరిగాయి. కనీసం ఒక్క మరణమైనా నమోదు చేసిన దేశాల సంఖ్య 2015లో 57 ఉండగా 2023లో 41 దేశాలకు పడిపోయింది. పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల్లో తీవ్రవాద సంఘటనలు 2022తో పోలిస్తే 55 శాతం తగ్గుదల కనిపించింది. 23 దాడుల్లో 21 మరణాలు సంభవించాయి. ఇది 15 సంవత్సరాల కనిష్ట స్థాయిని సూచి




స్తుంది. అమెరికా ఏడు దాడులలో 76 శాతం మరణాలను నమోదు చేసింది. తీవ్రవాద కేంద్రం మధ్యప్రాచ్యం నుండి సహెల్ ప్రాంతంలోకి మారింది. ఇక్కడ మొత్తం తీవ్రవాద మరణాలలో సగం కంటే ఎక్కువ. అక్టోబర్ 7న హమాస్ దాడులు తరువాత ఉత్తర ఆఫ్రికా, యూరప్, ఉత్తర అమెరికాతోపాటు మధ్యప్రాచ్యంలో తీవ్రవాద సంఘటనలు తగ్గాయి. సంఘర్షణ దేశాల్లో 2023లో 90 శాతంపైగా దాడులు, 98 శాతం మరణాలకి సంఘర్షణ ప్రధాన కారణం. 2022లో తీవ్రవాద ప్రభావిత పది దేశాలు సాయుధ పోరాటంలో పాల్గొన్నవే. తీవ్రవాద తీవ్రత ఈ దేశాల్లో సంఘర్షణ లేని వాటికంటే ఎక్కువగా ఉంది. సంఘర్షణ లేని దేశాలలో ఒక్కో దాడికి 0.48 మరణాలు సంభవిస్తే, సంఘర్షణ ఉన్న దేశాలలో 2.7 మరణాలు సంభవించాయి. సంఘర్షణకు ముందు పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇజ్రాయెల్‌లో భద్రతా పరిస్థితి క్షీణించింది. 2023 మొదటి పది నెలల్లో ఇజ్రాయెల్ పాలస్తీనాలో 2500 కంటే ఎక్కువ మత హింస కేసులు నమోదయ్యాయి. అక్టోబరు 7న ఇజ్రాయెల్ హమాస్ నేతృత్వంలోని అత్యంత ఘోరమైన ఉగ్రవాద సంఘటనలో 1200 మంది చనిపోయారు. 2024 ఫిబ్రవరి మధ్య నాటికి ఇజ్రాయెల్ సైనికఆపరేషన్ కారణంగా ముప్పైవేలకుపైగా పాలస్తీనీయన్లు మరణించారు. గతదశాబ్దంలో తీవ్రవాద మరణాలు 99 శాతానికి తగ్గడంతో ఇరాక్ మెగురుపడింది. 2007లో గరిష్ట స్థాయినుండి 2023లో 69కి చేరుకుంది. గత యేడాది మరణాలు 65 శాతానికి తగ్గడంతో తీవ్రవాద ప్రభావిత పది దేశాలలో ఇరాక్‌లేదు. 2023కి ముందు జిటిఐ ప్రారంభమైనప్పటి నుండి ప్రతి సంవత్సరం ఇరాక్ మొదటిపది స్థానాల్లో ఉండేది. జిటిఐ ర్యాంకింగ్స్‌లో మనదేశం 2022 సంవత్సరం కంటే ఒక స్థానం మెరుగుపడి 14వస్థానంలో నిలిచింది. దక్షిణాసియాలోని ఏడు దేశాలలో పాకిస్థాన్ (4) అఫ్ఘానిస్థాన్ (6) తర్వాత భారతదేశం (14) మూడవ అత్యధిక ర్యాంక్‌ను పొందింది. ఉగ్రవాదంలో అధిక ప్రభావిత ప్రాంతంగా దక్షిణాసియా కొనసాగుతోంది. మనదేశంలో ఉగ్రవాద మరణాల సంఖ్యతగ్గింది. దేశంలో 2022-23లో 18 మరణాలు, 2021-22లో 45 మరణాలు, 2020-21లో 49 మరణాలు తగ్గాయి. ఉగ్రవాదం మధ్యస్థంలో ఉండడం వల్లనే తక్కువ స్కోర్ నమోదైంది. దక్షిణాసియాలో భారతదేశం మాత్రమే అభివృద్ధిని నమోదు చేసిన దేశం కాదు. శ్రీలంక, నేపాల్‌లో ఎటువంటి ఉగ్రదాడులు మరణాలు లేవు. అయినప్పటికీ 2023లో దక్షిణాసియా అత్యధిక సగటు జిటిఐ స్కోర్‌ను కలిగి ఉన్న ప్రాంతంగా ఉంది. ఇది 2007 నుండి కొనసాగుతోంది. ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తతలు పరిష్కరించబడాలి. లేకుంటే తీవ్రవాదం మరింత పెరిగే అవకాశం ఉంది. గాజా సంఘర్షణ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలి.

# ప్రజాస్వామ్యమా! ధనస్వామ్యమా?

**డాక్టర్ తిరునవారి శేషు**

రాజరిక ప్రభుత్వాలు నియంతృత్వ ప్రభుత్వాల కంటే ప్రజాస్వామిక ప్రభుత్వాలు సంక్షేమ ప్రభుత్వాలుగా ప్రజల కోసం ముఖ్యంగా పేద ప్రజల కోసం వారి సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తాయని బలంగా విశ్వసిస్తారు. ప్రపంచంలో పేదలు అధికంగా ఉన్న దేశాలలో భారతదేశం కూడా ఒకటి. దేశంలో 25 కోట్ల మంది పేదరికంలో ఉన్నారని దరిదాపు 11.2 శాతం మంది పేదరికపు రేఖ దిగువన నివసిస్తున్నారని 2023లో నీతి ఆయోగ్ విడుదల చేసిన తన రిపోర్టులో వెల్లడి చేసింది. దేశంలో 80కోట్ల పేద కుటుంబాలు ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్నా యోజన లాంటి పథకం ద్వారా ఉచిత రేషన్ బియ్యం పొందుతున్న దేశంలో ఇటీవల 18వ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో 93శాతంమంది కోటీశ్వరులు 50శాతం మంది క్రిమినల్ కేసులు ఉన్నవారు లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అనే సంస్థ తన అధ్యయనంలో వెల్లడి చేసిన నేపథ్యంలో భారతదేశం లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంలో ఎన్నికలు ధనస్వామ్యంగా నేరస్వామ్యంగా మారినాయా అనే ఆందోళన కలగకమానదు. 18వ లోక్‌సభ ఎన్నికైన మొత్తం 543 మంది లోక్‌సభ సభ్యులలో 504 మంది అంటే 93 శాతం సభ్యులు కోటీశ్వరులే అని ఏడిఆర్ అనే సంస్థ తన నివేదికలో వెల్లడి చేసింది. అలాగే వరుసగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న బిజెపి నుండి 240 మంది లోక్‌సభ సభ్యులు విజయం సాధిస్తే వారిలో 227 మంది లోక్‌సభ సభ్యులు కోటీశ్వరులే. అలాగే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నుండి 92 మంది కోటీశ్వరులు లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు. ప్రస్తుత ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటులో కీలక భాగస్వామ్య పక్షాలైన టిడిపి నుండి గెలిచిన 16 మంది లోక్‌సభ సభ్యులు జెడి(యూ) నుండి గెలిచిన 12 మంది లోక్‌సభ సభ్యులందరూ కోటీశ్వరులే. 2009 లోక్‌సభ



ఎన్నికల నుండి ప్రతి ఎన్నికలోనూ లోక్‌సభకు ఎన్నికయ్యే కోటీశ్వరుల సంఖ్య పెద్దఎత్తున పెరుగుతూనే ఉన్నదని గణాంకాలు చెప్తున్నాయి. 2009లో 315 మంది, 2014లో 443 మంది, 2019లో 475 మంది 2024లో 504 మంది కోటీశ్వరులు లోక్‌సభకి ఎన్నికైనారు. ఇదే ధోరణి కొనసాగితే లోక్‌సభకి చట్టసభలకి ఎన్నికయ్యే కోటీశ్వరుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. లోక్‌సభకు ఎన్నికవుతున్న వారిలో ఒకపక్క కోటీశ్వరుల సంఖ్య పెరుగుతుంటే మరొకవైపు క్రిమినల్స్, క్రిమినల్ కేసులు, క్రిమినల్ రికార్డ్స్ ఉన్నవారు కూడా పెరిగిపోవడం ఆందోళన కలిగించే విషయమే. 18వ లోక్‌సభలో క్రిమినల్ కేసులు ఉన్నవారు 50 శాతం క్రిమినల్ రికార్డ్స్ ఉన్నవారు 46 శాతం మంది లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు. వీరిలో బిజెపి నుండి 94 మంది కాంగ్రెస్ నుండి 49 మంది లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు. మరీ ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే మహిళలపై దాడులు అత్యాచారాలు చేసిన 15 మంది విద్వేషపు ప్రసంగాలు చేసే 43 మంది కూడా లోక్‌సభ సభ్యులుగా ఎన్నికవ్వటం. క్రిమినల్ కేసులు ఉన్నవారు సంఖ్య కూడా లోక్‌సభలో పెరిగిపోతూనే ఉన్నారు. 2009లో 162 మంది 2014లో 185 మంది,2019లో 233 మంది, 2024లో 251 మంది లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు.కోటీశ్వరులు, నేరగాళ్లు క్రిమినల్ రికార్డ్స్ ఉన్నవారు, బ్యాంకులకు డబ్బులు ఎగవేతదారులు లోక్‌సభ లాంటి అత్యున్నత విధాన నిర్ణయాక సభలలోకి అడుగుపెడుతుంటే సభలో వారిసంఖ్య పెరుగుతుంటే ఆ సభకి గౌరవం పెరుగుతుందా?సంపన్నులైన లోక్‌సభ సభ్యులు దేశంలోని పేదలకోసం వారిసంక్షేమం కోసం పనిచేస్తారా?ఆ సమయం తీరిక వారికిఉంటుందా? పేదల స్థితిగతులు సమస్యలు వారికి అవగతం అవుతాయా? చట్టసభలలో జరిగే చర్చలలో వారు పాల్గొంటారా? పాల్గొన్నా సహేతుకమైన సూచనలు చేస్తారా? అనేసందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాబట్టి చట్టసభలకు నేరగాళ్లని,సొంత లాభాల కోసం వ్యాపారాలు చేసే కార్పొరేట్లనుకాకుండా దేశాభివృద్ధి కోసం పేదల సంక్షేమంకోసం పనిచేసేవారిని ప్రజలు ఎన్నుకునే రోజులు రావాలని

# బిఆర్ఎస్ ఉనికిని కోల్పోతున్నదా?



మోటె చిరంజీవి

అసెంబ్లీ ఎన్నికల్లోను,పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసింది భారత రాష్ట్రసమితి. ఇలా ఓడిపోవడానికి చాలా కారణాలున్నాయి. తెలంగాణ స్వరాష్ట్రమే ధ్యేయంగా పనిచేసినటువంటి తెలంగాణ రాష్ట్ర సమితి అనే పదంలోనే తెలంగాణ ఉంది.రాష్ట్ర సాధన కోసం మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, సబండ వర్గాలు అందరి సమిష్టి కృషితో తెలంగాణ సాధించడం జరిగింది. 2014లో తెలంగాణ రాష్ట్రసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేసేందుకు, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తారనేటువంటి ఉద్దేశంతో కెసిఆర్‌కు అన్ని వర్గాల ప్రజలు వెన్నుదన్నుగా నిలిచారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో అనేక సమస్యలతో ఉన్న రాష్ట్రాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటాడనేటువంటి ఆశతో కెసిఆర్‌కు అవకాశం ఇచ్చారు. అందుకు తగ్గట్టుగానే మొదటి దఫా పాలన సాగింది. 2018లో రెండో దశలో జరిగినటువంటి ఎన్నికల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులు పూర్తి చేయడానికి వీలుంటుందనేటువంటి అవకాశంతో మరొక్కసారి భారీ మెజారిటీతో తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కెసిఆర్ నాయకత్వంలో మరొకసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటివరకు బాగానే ఉంది.కానీ రెండోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేధావులను, ఉద్యోగులను, విద్యార్థి నాయకులను, ఉద్యమకారులను కెసిఆర్ ప్రభుత్వం విస్మరించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు సైతం అపాయింట్మెంట్ ఇవ్వని దుస్థితి దాపురించింది. వారి సమస్యలను విన్నవించుకుందామనేటువంటి నాయకులు సైతం కొన్ని ఏళ్లపాటు నిరీక్షించి నిస్పృహతో ఇతర పార్టీల్లోకి వెళ్లడం జరిగింది. కెసిఆర్ కుటుంబంలో ఉన్నటువంటి వారే వారి ఆధ్వర్యంలోనే ప్రభుత్వాన్ని నడిచే విధంగా అన్ని ఏర్పాట్లు చేసుకున్నారనే విమర్శ ఉంది. ద్వితీయ, తృతీయశ్రేణి నాయకుల గోడు వినేనాధుడే కరువయ్యాడు. ఒక్కమాటలో చెప్పాలంటే క్యాడర్ను కానినవారే లేరు. తమ జిల్లాలకు వచ్చిన తమ నియోజకవర్గాలకు వచ్చిన కనీసం తమను కలవనీయకపోవడం, వారితో మాట్లాడకపోవడం, వారిసమస్యలను, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల అలాంటి ద్వితీయ, తృతీయశ్రేణి నాయకులు పార్టీకి దూరమయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా ఇబ్బంది పడినటువంటి ఉద్యమకారులకు కనీస గుర్తింపు లేదు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే బాస్ అని చెప్పినటువంటి టిఆర్ఎస్ పార్టీ అంతకుముందు ఉన్నటువంటి ఉద్యమకారులను,సీనియర్ నాయకులను కలుపుకొనిపోక, వారి మధ్య సఖ్యత లేక, అనేక మంది ఇతర పార్టీల నుండి వచ్చినటువంటి ఎమ్మెల్యేల వల్ల పార్టీ జెండాలుమోసిన వారికి ఎన్నోఅవమానాలు జరిగాయి. అవినీతి, అక్రమాలు, కబ్జాలు పెరిగిపోయాయి. ఇలా ఎమ్మెల్యేలపైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది.ఆ వ్యతిరేకతే పార్టీ కొంపముంచింది. మూడోసారి అధికారంలోకి రావాలనుకున్నటువంటి టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చడం కూడా తప్పయింది. ఎన్నికల ముందు కొంత మంది ఎమ్మెల్యేల ప్రవర్తన, వారు ఓడిపోతారని తెలిసి కూడా వారికే టికెట్లు కేటాయించిన కెసిఆర్‌కు తగిన గుణపాఠం జరిగింది. నీళ్లు, నిధులు, నియామకాలు అనేటువంటి ట్యాగ్‌లైన్‌తో ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రంలో నియామకాల విష యంలో టిఎస్‌పిఎస్‌సి చేసినటువంటి పేపర్ లీకేజీలో భాగ స్వాములైనటువంటి వారిని ఆ పదవుల నుండి తొలగించ లేదు. నిరుద్యోగభృతి ఇస్తానని ఇవ్వలేదు. అది నిరుద్యోగుల్లో నాటుకుపోయి ఈసారి ఎలాగైనా బిఆర్ఎస్ పార్టీని గద్దెదించాలనే దృఢనిశ్చయంతో ఉన్న యువతీ యువకులు మార్పుకోసం అన్వేషించి మార్పును తీసుకొచ్చారు. నీళ్ల విషయంలో గొప్పగా చెప్పినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టు సైతం ఎన్నికలు సమీపిస్తుండగా మేడిగడ్డ కృంగిపోవడం, కెసిఆర్ కుమార్తె శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ కావడం కెసిఆర్ ప్రభుత్వాన్ని డామేజ్ చేసింది. సంక్షేమ పథకాలలో కొన్ని పథకాలు కొన్ని వర్గాలకే ఉండడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. అవికూడా బిఆర్ఎస్ పార్టీ ఓటమికి కారణమయ్యాయి. గత కొన్ని సంవత్సరాల కిందటే డబుల్ బెడ్ రూమ్ ఇల్లుకట్టి కూడా ఇవ్వలేని పరిస్థితి. ఇలా ఒకటికాదు, రెండుకాదు, కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లుగా బిఆర్ఎస్ పార్టీ పతనానికి ఎన్నో కారణాలున్నాయి. ఒకే నియోజకవర్గం నుండి ఇద్దరు లేదా ముగ్గురు ఆశావాహులు ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలని ఉంటే వారిని సమన్వయం చేయడంలో బిఆర్ఎస్ పార్టీ విఫలమైంది. సభలకు, సమావేశాలకు, రోడ్‌షోలకు జనాన్ని తరలించడం తప్ప, వచ్చినటువంటి జనాల ఓట్లను వేయించుకునేటువంటి పరిస్థితి రాలేదు. ఓటర్ నాడీ పట్టలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు విలువ ఇవ్వలేదు. పార్టీని నమ్ముకుని పని చేసినటువంటి కార్యకర్తకు, నాయకులకు న్యాయం జరగలేదనేటువంటి మాట వాస్తవం. ఎప్పుడు చెప్పుడు మాటలు వినుకుంటూ, వారి మాటలకే వత్తాసు పలుక్కుంటూ, చెవులు కొరికినటువంటి వారికి ఇతర పార్టీల నుండి వచ్చినటువంటి వారికి బిఆర్ఎస్ పార్టీలో పెద్దపీట వేశారే తప్ప, పార్టీని పట్టుకొని ఏడ్చిన వారికి ఎవరికి కూడా సరైన సమయంలో న్యాయం జరగ లేదు.అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత కూడా కెసిఆర్, కెటిఆర్ పంథా మారలేదు. ఎందుకు ఓడిపోతున్నాం అనే దానికి గల కారణాలను సైతం ఎవరైనా చెబితే వారి మాటలను వినే పరిస్థితి లేదు. ఇప్పటికీ వారు చెప్పిందే వేదంఅన్నట్లుగా నడుస్తుంది.గ్రామ,మండల, జిల్లా స్థాయి పార్టీకమిటీలు సైతం లేకపోవడం దౌర్భాగ్యం.నియోజక వర్గాల వారీగా సమీక్షలుసైతం నిర్వహించకపోవడం, అందులో కొందరిని మాత్రమే మాట్లాడించి కొందరి అభిప్రాయాలను వినకుండా, మాట్లానివ్వకుండా చేయడం కూడా ఒక కారణం.ప్రతి నియోజకవర్గంలో ఎన్నో నామినేటెడ్ పోస్టులు కూడా ఉన్నా వాటిని భర్తీ చేయలేనటువంటి అసమర్థ ఎమ్మెల్యేల వల్లే ఈరోజు కెసిఆర్‌కు ఈ గతి. అందుకే బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైంది. ఇప్పటికీ నాయకులలో ఐక్యత లేదు.ఒకరంటే ఒకరికి పడదు. సమిష్టిగా పోరాటం చేయాలి. సమిష్టిగా గెలవాలి అనేటువంటి సంకల్పం లేదు. అందువల్ల పార్లమెంటు ఎన్నికల్లో సైతం ఓటమిపాలై, కనీసం లోక్‌సభలో బిఆర్ఎస్ పార్టీ ఉనికే లేకుండాపోయింది. ఇప్పటికైనా తమ తప్పును తెలుసుకొని,అందరితో మాట్లాడి, వారి అభిప్రాయాలు విని, సలహాలు సూచనలు తీసుకొని ముందుకు వెళితేనే పార్టీకి మనుగడ ఉంటుంది. లేకపోతే పార్టీయే తెలంగాణలో కనుమరుగయ్యే పరిస్థితి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త. పార్టీలో అందరినీ కలుపుకుని ముందుకు పోతారో, కొందరి మాటలు విని పార్టీని నడుపుతారో ఆలోచించుకోవాలి. తప్పులను సరిదిద్దుకుంటూ, సరైన ప్రణాళికతో ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తే వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం. కానీ చాలా మంది నాయకులు కాంగ్రెస్, బిజెపివైపు వెళ్లడానికి చూస్తున్నారు. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి పోవడం జరిగింది. ఇప్పుడున్న ఎమ్మెల్యేల్లో ఎంత మంది ఉంటారో, ఎంతమంది ఇతర పార్టీలకు వెళ్తారో తెలియనటువంటి పరిస్థితి ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీని నమ్ముకొని ఉన్నటువంటి కార్యకర్తను కాపాడుకునేటువంటి బాధ్యత బిఆర్ఎస్ పార్టీపైన ఉంది. అదే పార్టీకి శ్రీరామరక్ష.

# ఉగ్రవాదాన్ని తక్షణమే పారద్రోలాలి

## జమ్ముకాశ్మీర్‌పై ఉన్నతస్థాయి సమీక్షలో మార్గదర్శకాలు జారీ చేసిన కేంద్రహోంశాఖ

## అమిత్‌షా అధ్యక్షతన కీలక సమావేశం: 29 నుంచి ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర




**న్యూఢిల్లీ,జూన్ 16:** జమ్ముకాశ్మీర్‌లో వరుసగా చోటు చేసుకుంటున్న ఉగ్రఘటనలు కలకలం రేపుతున్నాయి. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరంచేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి శాంతిభద్రతలపరిస్థితిపై కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా అధ్యక్షతన ఆదివారం ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఉగ్రవాదం అణచి వేతను వేగవంతం చేయడానికి ఆయన మార్గ దర్శకాలు జారీచేసినట్లు సంబంధిత వర్గాలు వెల్ల డించాయి. జూన్29నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానుంది. లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొంటున్న నేపథ్యంలో అక్కడతీసుకోవాల్సిన భద్రతా చర్యలపైనా అమిత్‌షా సమీక్ష చేసారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో బలగాల మొహరింపు చొరబాటు యత్నాలు తిప్పికొట్టడం ఉగ్రవాద నిర్మూలనా కార్యకలాపాలపై షా అధికారులతో చర్చించారు. నాలుగు రోజుల వ్యవధి లోనే జమ్ముకాశ్మీర్‌లో వరుస ఉగ్రదాడులు చోటు చేసుకున్నాయి. అక్కడిపరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోడీ హోంమంత్రి అమిత్‌షా, ఎన్ఎస్ఏ అజిత్‌దోవల్, జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హాలతో ఇటీవలే సమీక్ష చేసారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదం నిర్మూలనకు పూర్తిస్థాయిలో శక్తి సామర్థ్యాలను వినియోగించాలని ప్రధాని ఆదేశించారు. ఆయన ఆదేశాలమేరకు చర్యలను ముమ్మరంచేస్తున్నారు. నేటి సమీక్షలో ఆర్మీచీఫ్‌జనరల్‌మనోజ్‌పాండే, లెఫ్టినెంట్ ఝనరల్ ఉపేంద్ర ద్వివేది సహా ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారంరోజునే యాత్రికులే లక్ష్యంగా పర్యాటక బస్సుపై ఉగ్రవాదులు జరిపిన దాడి సంచలనం సృష్టించింది. ఈ దారుణానికి పాల్పడింది తామేనంటూ పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తాయిబాకు ముసుగుసంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. రానున్న రోజుల్లో మరిన్ని దాడులుచేస్తామని కూడా హెచ్చరికలు చేసింది. సమావేశంలో ఇంటెలిజెన్స్ బ్యూరోచీఫ్ తపన్ డేకా, చీఫ్ ఆఫ్ ఆర్మీస్టాఫ్ జనరల్‌మనోజ్‌పాండే, చీఫ్‌ఆఫ్ ఆర్మీస్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్‌జ నరల్ అనిశ్ దయాల్ సింగ్‌లున్నారు. గతవారంలోనే తొమ్మిది మంది యాత్రికులు చనిపోగా 41 మంది ముష్కరుల కాల్పులకు గురయ్యారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందికొరుచనిపోయారు. 2019లో జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా తొలగించినతర్వాత మౌనంగానే ఉన్న ఈ ప్రాంతంలో భారీ ఎత్తున ముష్కరుల కదలికలు పెరిగాయి. ఈనెల 29నుంచి అమర్‌నాథ్‌యాత్ర ప్రారంభం కానున్నది. లక్షలాదిగా యాత్రికులు జమ్ముకాశ్మీర్, బల్టాల్ పహల్గామ్ రెండురూట్ల లోను ప్రయాణిస్తారు. గత ఏడాది నాలుగు లక్షలమంది ఈ మందిరాలను సందర్శించు కున్నారు.

# నీట్ అవకతవకలపై సుప్రీం ప్రత్యేక బృందం దర్యాప్తు అవసరం

### కేంద్ర మాజీ మంత్రి కపిల్ సిబాల్



**న్యూఢిల్లీ, జూన్ 16:** నీట్‌లో అవకతవకల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఏర్పాటు చేసే బృందంతో దర్యాప్తు జరిపించాలని కేంద్ర మానవవనరుల శాఖ మాజీ మంత్రి కపిల్ సిబల్ డిమాండ్ చేసారు. భవిష్యత్తులో ఈపరీక్షను సమర్థవంతంగా ఎలా నిర్వహించాలనే దానిపై అన్ని రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రధాన మంత్రి మౌనంగా ఉండటం సరికాదన్నారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో అన్ని రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని బలంగా లేవనెత్తాలని సిబల్ విజ్ఞప్తిచేసారు. అయితే ఇది చర్చకు రాకపోవచ్చని కోర్టుపరిధిలో ఉందని చెపుతూ ప్రభుత్వం దీనిని అనుమతించకపోవచ్చున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విధానంలో అవినీతి జరిగిందని ప్రచారం గుప్పుమంది. గుజరాత్‌లో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలు ఎంతో కలవసరపరిచాయి. జాతీయ స్థాయిలోను తీవ్ర ఆందోళన కలిగించిందని తాజా పరిణామాలపై మాట్లాడుతున్న కొందరు యుపిఎ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని డైరెక్టర్లు 2010లోనే నీట్ నిబంధనలు రూపొందించారని, ఎంసిఐ అనేది ఆరోగ్యశాఖపరిధిలోకి రాదని, విద్యాశాఖ కిందకు వస్తుందని అందుకే హెచ్‌ఆర్‌డి మంత్రిగా నాకు దాంతో సంబంధం లేదని కపిల్‌సిబల్ అన్నారు. బిజెపి హాంలో 2019లో ఐఎంసిఐ 1956 స్థానంలో ఎన్ఎంసిఐ చట్టాన్ని ఆమోదించారని అందులోని సెక్షన్ 14లో నీట్‌ప్రస్తావన ఉందన్నారు. 2020 అక్టోబరు 29లో సుప్రీంకోర్టుకూడా ఈచట్టాన్ని సమర్థించిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన గత యుపిఎ ప్రభుత్వానికి దీనితో సంబంధంలేదన్నారు. ఇది ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితం కాలేదని దేశవ్యాప్తంగా ఈపరీక్ష నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈనేపథ్యంలో సిబిఐతో దర్యాప్తు జరిపితే అధికారులను కాపాడే అవకాశాలు ఉన్నాయని అందుకే సుప్రీంకోర్టు ఏర్పాటుచేసే స్వతంత్ర దర్యాప్తు బృందం లేదా ప్రభుత్వంతో సంబంధంలేని నిపుణులతో దర్యాప్తు జరిపించాలని కపిల్ సిబాల్ డిమాండ్ చేసారు.

# ఢిల్లీ నీటిపైపులైన్లకు పోలీస్ కాపలా..




**న్యూఢిల్లీ, జూన్ 16:** దేశ రాజధాని నీటి సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సంగతి తెలిసిందే. యమునానదికి ప్రవాహం తగ్గడంతో నగరానికి నీటి ఇక్కట్లు పెరిగాయి. ఇదే సమయంలో నీటి సరఫరా వ్యవస్థను దుండగులు ధ్వంసం చేసేందుకు యత్నిస్తున్నట్లు ప్రభు త్వం గుర్తించింది. ఈక్రమంలోనే ఢిల్లీ జలమంత్రిత్వ శాఖ నగరానికి వచ్చే ప్రధాన పైపులైన్లకు పహారాకాయాలని పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది. యమునా నదికి ప్రవాహం తగ్గింది. రోజుకు 70 మిలియన్‌గ్యాలన్ల నీటికొరత ఏర్పడుతోంది. దీనితో నగరంలోని చాలాప్రాంతాలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. ప్రతి నీటిబొట్టూ విలువైనదేనని పంపిణీ వ్యవస్థను పరిరక్షించు కోవాలని కమిషనర్‌కు రాసిన లేఖలో ఢిల్లీమంత్రి అతిశి పేర్కొన్నారు, నగరానికి నీటిని సరఫరాచేసే ప్రధానపైపులైన్ల వద్ద ఢిల్లీ జల్‌బోర్డు ఇప్పటికే గస్తీబృందాలను ఏర్పాటు చేసిందన్నారు. నగరానికి నీటిని పం పిణీచేసే ప్రధానపైపులైన్లలో అనేక చోట్ల బోల్టులను తొలగించడంతో లీకేజిలు ఏర్పడుతున్నట్లు గుర్తించామని మంత్రి అతిశి పేర్కొన్నారు. వీటి వెనక ఏదో దురుద్దేశం లేదా విధ్వంసం ఉందనే అనుమానం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో నగరానికి వచ్చే నీటిపైపులను ట్యాంపరింగ్ చేయకుండా రక్షించేందుకు 15రోజులపాటు గస్తీ నిర్వహించాలని పోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసారు. లేదంటే తాజా సంక్షోభం మరింత తీవ్రతరం అవుతుందని ఆందోళన వ్యక్తం చేసారు.

# రాజస్థాన్ కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

## 11కు పెరిగిన విద్యార్థుల మరణఘోష



**కోట(రాజస్థాన్), జూన్ 16:** రాష్ట్రంలోని కోటాలో విద్యార్థులు వరుస ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఐఐటి జెఇఇకి సిద్ధం అవుతున్న ఒక విద్యారిథ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఏడాది ఇది 11వ మరణం కావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌లోని మోతీహారికి చెందిన ఆయుష్‌జైస్వాల్ అనే 17 ఏళ్ల విద్యార్థి రెండేళ్లుగా సామ్రాట్‌చౌక్‌ప్రాంతంలో ఉంటూఐఐటి జెఇఇకి సిద్ధం అవుతున్నాడు. శనివారం రాత్రి ఆతడు గది బయటకు రాకపోవడంతోస్నేహితులు అద్దె ఇంటి యజమానికి తెలిపారు. ఎన్నిసార్లుపిలిచినా ఆయుష్ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికిచేరుకుని తలుపులు పగలగొట్టిచూస్తే గదిలో ఉరివేసుకుని కనిపించాడు. పోలీసులు ఆ విద్యార్థిని వెంటనే న్యూ మెడికల్‌కళాశాల ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. గదిలో ఎటువంటి లేఖలు కనిపించలేదు. ఆత్మహత్యకు గల కారణాలు కూడా తెలియలేదు. ఆతడి కుటుంబానికి సమాచారం ఇచ్చామని, వారు వచ్చాక పోస్టుమార్టం నిర్వహిస్తామన్నారు. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధిచెందిన కోటాలో విద్యార్థులు ఒత్తిడి కారణంగానే బలవన్మరణాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఆత్మహత్యలు తగ్గించేందుకు రాజస్థాన్‌ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. అక్కడి విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబరు అందుబాటులో ఉంచినా ఆత్మహత్యలు తగ్గడంలేదు.

# భారత్‌తో కలిసి పనిచేసేందుకు కట్టుబడి ఉన్నాం: కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో



**టొరంటో, జూన్ 16:** భారత్ కెనడా సంబంధాలు తీవ్ర ఒత్తిడిలోఉ న్న సమయంలో ఇరుదేశాధినేతలు జీ7 సదస్సు సందర్భంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కీలక అంశాలపై భారత్‌తో కలిసి పనిచేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఆదేశ ప్రధాని జస్టిన్‌ట్రూడో అన్నారు. భారత ప్రధాని మోడీతో భేటీ అనంతరం ఈ వ్యాఖ్యలుచేసారు. ఇరుదేశాలు కలిసి పనిచేయాల్సిన సున్నితమైన అంశాల వివరాలజోలికి తాను వెళ్లడంలేదని, కానీ కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని భవిష్యత్తులో చాలా ముఖ్యమైన పనులను మేం డీల్‌చేస్తామనిట్రూడో జీ7 చివరిరోజు మీడియాకు తెలిపారు. ప్రధాని మోడీతో ట్రూడో కరచాలనం చేస్తున్న ఫోటోను సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడోను జీ7 సదస్సులో కలిసాను అంటూ దానికి క్యాప్షన్ జతచేసారు. మరోవైపు కెనడా ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ఇరుదేశాధినేతలు ద్వైపాక్షిక అంశాలపై సంక్షిప్తంగా చర్చించారని పేర్కొంది. మోడీ తిరిగి ప్రధానిగా ఎన్నిక కావడంతో ట్రూడో శుభాకాంక్షలు తెలిపారని వెల్లడించింది. జీ20 సదస్సు తర్వాత కెనడా ప్రధాని భారత్‌పై నేరుగా ఆరోపణలు చేయడంతో ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు వచ్చాయి. గత ఏడాది జులై 18న బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య జరిగింది. దీని వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. తగిన ఆధారాలివ్వాలని ఆతర్వాతే తదుపరి చర్యలు తీసుకుంటామని ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేసింది. ఈ కేసులో తాజాగా ఎడ్మంటన్ ప్రాంతంలో నివాసం ఉంటున్న కరణ్ ప్రీత్‌సింగ్(28), కమల్‌ప్రీత్‌సింగ్(22) కరణ్‌బ్రార్ (22)లను కెనడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో కేంద్ర మంత్రి సెల్ఫీలు



**న్యూఢిల్లీ,జూన్ 16:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కేంద్రమంత్రి శిరాజ్‌సింగ్‌చౌహాన్ ఢిల్లీనుంచి బోపాల్‌కువెళ్లారు. నిరాడంబర నేతగా ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న ఆయన తన సతీమణితో కలిసి శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. తమతో కలిసి ప్రయాణిస్తున్న కేంద్ర మంత్రిని చూడగానేప్రయాణీకులు ఆశ్చర్యం వ్యక్తంచేసారు. కొందరు ఆయనతో సెల్ఫీలు దిగారు. తనరైలు ప్రయాణ అనుభ వాలను కేంద్ర మంత్రి తన సోషల్‌మీడియాలో పంచుకున్నారు. ప్రధాని మోడీ మార్గదర్శ కత్వంలో మంత్రి అశ్వినివైష్ణవ్ కృషితో భారతీయ రైల్వేలో విప్లవాత్మక మార్పులు చోటుచేసు కున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆశాఖ నిరంతరం శ్రమిస్తోందని అభివర్ణించారు.

ఈ పోస్ట్‌సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెటిజన్లు కేంద్రమంత్రి నిరాడంబరతపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. మధ్య ప్రదేశ్‌కు దీర్ఘకాలం ముఖ్య మంత్రిగా పని చేసిన శివ రాజ్‌సింగ్ చౌహాన్ ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో విదిశ నియోజకవర్గం నుంచి పోటీ చేసారు. అక్కడ ఆయన 8.2లక్షల ఓట్ల తేడాతో విజయం సాధించారు. మోడీ 3.0 మంత్రి వర్గంలో స్థానం సంపాదించారు.

# టెక్సాస్‌లో కాల్పుల మోత




**వాషింగ్టన్, జూన్ 16:** అమెరికాలో మరోసారి కాల్పుల మోతమోగింది. టెక్సాస్‌లో రెండు గ్రూపులమధ్య జరిగిన ఘర్షణ కాల్పులకు దారి తీసింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. స్థానిక కాలమానం ప్రకారం శనివారం రాత్రిరౌండ్ రాక్‌లోని పార్కులో ఒక ఈవెంట్ జరిగింది. స్థానికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఈవెంట్‌కు సమీపంలో రెండుగ్రూప్‌లమధ్య వివాదంచోటు చేసుకుంది. దీనితో ఓ వర్గం మరోవర్గంపై కాల్పులకు పాల్పడింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలుకోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరు చిన్నారులున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే నిందితులు పరారయ్యారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

# రమేష్‌నాయక్‌కు కేంద్రసాహిత్య అకాడెమీ యువపురస్కారం



**న్యూఢిల్లీ,జూన్ 16:** నిజామాబాద్ జిల్లా యువరచయిత గిరిజన పుత్రుడు రమేశ్ కార్తీక్ నాయక్(26)కు కేంద్రసాహిత్య అకాడమీ యువ పురస్కారం లభించింది. ఈ ఏడాది వివిధ భాషల్లో అత్యుత్తమ రచనలుచేసిన రచయితకు శుక్రవారం యువ బాల సాహిత్య పురస్కారాలను ప్రకటించింది. ఇంగ్లీష్ రచయిత కె వైశాలి, హిందీ రచయిత గౌరవ్ పాండే సహా 23 మంది రచయితలను యువ సాహిత్య పురస్కార అవార్డు లకు ఎంపికచేసింది. అలాగే 24 మందిని బాల సాహిత్య పురస్కారాలకు ఎంపికచేసారు. జావేద్ అంబర్ మిషాబీకి ఉర్దూలో యువసాహిత్య పురస్కారం లభించగా బాలసాహిత్య పురస్కారం అందుకున్నవారిలో పి చంద్రశేఖర్ ఆజాద్(తెలుగు) షంశుల్ ఇస్లామ్ ఫరూఖి (ఉర్దూ) ఉన్నారు. పాఠశాల విద్యార్థిగా ఉన్నపుడే సాహిత్యంపై మక్కువ పెంచుకున్న రమేశ్ కార్తీక్‌ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎ తెలుగు, ఇంగ్లీష్‌చేసారు. ప్రస్తుతం దూరదర్శన్‌లో సాహిత్య కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. యువ, బాల సాహిత్య పురస్కారాల కింద విజేతలకు రూ.50వేల నగదు రాగిఫలకాన్ని అందచేస్తారు.

# రెండురోజుల్లోనే మృత్యు ఒడికి చేర్చే కొత్త వైరస్



**న్యూఢిల్లీ, జూన్ 16:** జపాన్‌లో కరోనా కాలం ఆంక్షలు సడలించిన తర్వాత కొత్త వైరస్ వేగంగా వ్యాప్తిచెందుతోంది. మనిషి మాంసాన్ని తినేసే బ్యాక్టీరియా కారణంగా ఈ వ్యాధి సోకుతుందని ఈ బ్యాక్టీరియా ప్రాణాంతకమని దీని బారిన పడిన బాధితులు రెండురోజుల్లోనే మృతిచెందే అవకాశం ఉందని జపాన్ వైద్యనిపుణులు చెపుతున్నారు. కరోనా పీరియడ్ ఆంక్షలు సడలించిన అనంతరం ఈ వ్యాధి వేగంగా వ్యాప్తిచెందుతూ వస్తోంది. వైద్యుల అంచనాల ప్రకారం ఈ వ్యాధి మనిషిని 48 గంటల్లోనే మృత్యు ఒడికి చేరుస్తుంది. ఈ బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధిని స్ట్రెప్టోకోకల్ టాక్సిక్ షాక్ సిండ్రోమ్ అని చెపుతున్నారు. జపాన్‌లోనినేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫెక్షనల్ డిసీజెస్ తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి ఈ వ్యాధి కేసులు 977కిచేరాయి. గత ఏడాది 941 కేసులునమోదయ్యాయి. ఈ సంస్థ 1999నుంచి ఈ వ్యాధికి సంబంధించిన రికార్డులు భద్రపరుస్తోంది. మొదట గొంతునొప్పితో మొదలవుతుంది. అలాగే శరీరంలోని వివిధ అవయవాల్లో వాపు నొప్పి జ్వరం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. ఇది శ్వాస సమస్యలు అవయవ వైఫల్యానికి దారితీసి చివరికి బాధితుడిని మృత్యు ఒడికి చేరుస్తుంది. 50 ఏళ్లపైబడిన వారిలో ఈవ్యాధి వచ్చే ప్రమాదం అధికంగా ఉంటున్నదని సర్వేల్లో తేలింది ఈ వ్యాధిపై టోక్యో ఉమన్ మెడికల్ యూనివర్సిటీ అంటువ్యాధుల ప్రొఫెసర్ కెన్ కికుచి మాట్లాడుతూ ఈ వ్యాధి సోకినపుడు మరణం 48 గంటల్లో సంభవించే అవకాశం ఉన్నదన్నారు. జపాన్‌లో ఈఏడాది చివరినాటికి ఈ కేసుల సంఖ్య 2500కి చేరుకోవచ్చని కికుచి తెలిపారు.

# డిజెబి కార్యాలయం ధ్వంసం.. ఆప్, బిజెపి మాటల యుద్ధం




**న్యూఢిల్లీ, జూన్ 16:** దేశ రాజధాని ఢిల్లీలో తలెత్తిన నీటి సంక్షోభం మరింత ముదురుతోంది. ఆప్, బిజెపి కార్యకర్తల మధ్య నిరసనల పర్వం క్రమంగా విధ్వంసకాండకు దారితీస్తోంది. నీటి సంక్షోభంపై ఆగ్రహించిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఛతర్పూర్‌లోని ఢిల్లీ జల్‌బోర్డు (డిజెబి) కార్యాలయాన్ని ఆదివారం ధ్వంసం చేశారు. కార్యాలయం అద్దాలు, మట్టికుండలు పగిలినట్లు పలు విడియోలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్నాయి.ఈ విధ్వంసానికి సంబంధించిన ఒక విడియో ఆమ్ ఆద్మీ పార్టీ షేర్ చేస్తూ, బిజెపి కార్యకర్తలే ఈ విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించింది. బిజెపి జిందాబాద్ అంటూ ఆపార్టీ కార్యకర్తలు ఎలాంటి విధ్వంసం సృష్టించారో చూడండని 'ఆప్' సామాజిక మాధ్యమం 'ఎక్స్'లోమండిపడింది. ఒకవైపు హర్యానాలోని బిజెపి ప్రభుత్వం ఢిల్లీకి నీటి వాటా ఇవ్వ కుండా అడ్డుకుంటోందని,మరోవైపు ఢిల్లీప్రజల ఆస్తులను బిజెపి ధ్వంసం చేస్తోందని ఆరోపించింది.

**ప్రజాగ్రహం సహజమేనన్న బిజెపి:** కాగా, ప్రజల ఆగ్రహం సహజమేనని, ఆగ్రహంలో ఉన్నప్పుడు ప్రజలు ఏదైనా చేస్తుంటారని బిజెపి నేత రమేశ్ బిదూరి వ్యాఖ్యానించారు. ఆగ్రహించిన ప్రజలను అదుపుచేస్తున్న బిజెపి కార్యకర్తలను తాను అభినందిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం, ప్రజల ఆస్తులను ధ్వంసం చేయడం వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదని హితవు పలికారు. ప్రజాగ్ర హానికి ఆప్ ప్రభుత్వ అవినీతి, నిర్వహణాలోపాలే కారణమని బిజెపి ఎంపి హర్ష మల్హోత్రా తప్పుపట్టారు. ప్రజల అవసరాలకు తగినంత నీరు ప్రభుత్వం అందుకుంటోందని, అయితే ప్రభుత్వ అవినీతి, సరైన ప్రణాళిక, కార్యాచరణ లేకపోవడమే ప్రస్తుత నీటి కొరతకు కారణమని ఆయన ఆరోపించారు. కాగా, ద్వారకా జిల్లాలోనూ కామన్ వాటర్ ట్యాప్ నుంచి నీళ్లు పట్టుకునే విషయంలో తలెత్తిన ఘర్షణలో ముగ్గురు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఇందులో ఎలాంటి మతపరమైన కోణం లేదని, ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

# మద్యం ఫ్యాక్టరీలో బాలకార్మికులు 50 మందిని రక్షించిన ఎన్సీపిసిఆర్



**భోపాల్, జూన్ 16:** మద్యం ఫ్యాక్టరీలో పిల్లలు పనిచేస్తున్నట్లు జాతీయ బాలల పరిరక్షణ కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి. ఈక్రమంలో మద్యం తయారీ సంస్థపై దాడిచేసారు. సుమారు 50 మంది పిల్లలను రక్షించారు. అయితే ఆ తర్వాత ఆ పిల్లలు అక్కడినుంచి మాయమయ్యారు. మధ్యప్రదేశ్‌లోని రైసిన్‌జిల్లాలో ఈసంఘటన జరిగింది. సెహత్ గంజ్‌లోని సోమ్ డిస్టిలరీస్, బ్రూవరీస్‌లో బాలకార్మికులతో పనులుచేయిస్తున్నట్లు బచ్‌పన్ బచావో ఆందోళన్ సంస్థ నుంచి తమకు ఫిర్యాదు అందిందని ఎన్సీపిసీఆర్ ఛైర్మన్ ప్రియాంక్ కనుంగో తెలిపారు. శనివారం తమ బృందంతో కలిసి అక్కడ రైడ్ చేసినట్లు చెప్పారు. సుమారు 50 మంది బాలబాలికలను రక్షించినట్లు వెల్లడించారు. కాగా పిల్లలను స్కూలుబస్సులో మద్యం ఫ్యాక్టరీకి తరలించి పనులు చేయి స్తున్నట్లు తమకు తెలిసిందని ప్రియాంక్ కనుంగో తెలిపారు. రసాయనాల వల్ల పిల్లల చేతులు పాడయ్యాయని అన్నారు. రక్షించిన పిల్లలను అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. అయితే కొన్ని గంటల తర్వాత ఆ పిల్లలు మద్యం ఫ్యాక్టరీనుంచి మాయ మయ్యారని ఎన్సీ పిసీఆర్ ఛైర్మన్ ఆరోపించారు. మరోవైపు మధ్య ప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈసంఘటనపై స్పందించారు. కార్మిక, ఎక్సైజ్ పోలీస్‌శాఖలనుంచి సమగ్ర నివేదికలనుకోరామని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. బాధ్యులపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఐసియు వార్డులో పెళ్లి, విడియో వైరల్, తండ్రి కోరిక నెరవేర్చిన కుమార్తెలు



**లక్నో, జూన్ 16:** అనారోగ్యంతో ఆస్పత్రిలోని ఐసియులో ఉన్న తండ్రి కోరికను ఇద్దరు కుమార్తెలు నెరవేర్చారు. వైద్యులు, సిబ్బంది సమక్షంలో ఆయన కళ్లెదుట వివాహం చేసుకున్నారు. ఈ అసాధారణమైన పెళ్లికి సంబం ధించిన విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మోహన్‌లాల్‌గంజ్ గ్రామానికి చెం దిన 70 యేళ్ల జునైద్ మియాన్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. చావు బతుకుల మధ్య ఉన్న ఆయనకు లక్నో హాస్పిటల్‌లోని ఐసియులో చికి త్స అందిస్తున్నారు. కాగా, జునైద్ మియాన్ ఇద్ద రు కుమార్తెలకు పెళ్లి సంబంధాలు కుదిరాయి. మరికొన్ని రోజుల్లో వారికి వివాహం జరగాల్సి ఉంది. అయితే తండ్రి జునైద్ ఆస్పత్రిపాలు కావడంతో కుమార్తెలు ఆందోళన చెందారు. వారి పెళ్లి చూడాలన్న తండ్రి కోరికను నెర వేర్చారు. ఆయన కళ్ల ముందే పెళ్లి చేసు కోవాలని నిర్ణయించారు. దీంతో ముంబైకి చెందిన వరులు లక్నో చేరుకున్నారు. మరోవైపు శనివారం జునైద్ కుమార్తెలు, వరులు, నిఖా జరిపే మత పెద్ద, ఒకరిద్దరు బంధువులు మెడికల్ దుస్తులు ధరించారు. ఐసియులోని మిగతా రోగులకు ఇబ్బంది కలుగకుండా, వైద్యుల సమక్షంలో చాలా సింపుల్‌గా ఐదు నిమిషాల్లో పెళ్లి తంతు పూర్తి చేశారు.

అసాధారణ రీతిలో జరిగిన ఈ పెళ్లికి సంబంధించిన విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# 19న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

కొయ్యూరు, జూన్16, ప్రభాతవార్త



ఈనెల19న చింతపల్లి విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంలో సిజిఆర్‌ఎఫ్ మరియు ఎపిఇపిడిసిఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారవేదిక నిర్వహించనున్నట్టు మండల విద్యుత్‌శాఖాధి కారులు ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల ంతా ఈ సదవకాశాన్ని వినియోగిం చుకుని, విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సమావేశమునకు సిజిఆర్‌ఎఫ్ చైర్‌పర్సన్ డా.బి.సత్యనారాయణ, సాంకేతికసభ్యులు వి.జనార్ధన్‌రావు, ఆర్థికసభ్యులు ఎం.శ్రీనివాస్, స్వతంత్ర్యసభ్యులు డా.ఆర్.సురేంద్రకుమార్ హాజరవుతున్నారని సిజిఆర్‌ఎఫ్ కార్యదర్శి తరపున మండలవిద్యుత్‌శాఖ అధికారులు వివరించారు.

# ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు 'టోకరా'

## కేర్ ఫౌండేషన్'కు రూ.5 లక్షల 40 వేలు ముట్టజెప్పిన బాధితులు?

కొయ్యూరు, జూన్16, ప్రభాతవార్త



ఉద్యోగాలిప్పిస్తామంటూ నిరుద్యోగులను ఎంతోమంది నాయకులు, ప్రజాప్రతినిధులు తరచూ మోసం చేస్తూనే ఉన్నారు. ఈ కోవలోనే విజయవాడకు చెందిన కేర్‌ఫౌండేషన్ పేరుతో గిరిజన నిరుద్యోగులను ఉద్యోగాలపేరిట మోసంచేసిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. ఈమేరకు బాధితులైన మండలంలోని కొండగోకిరి పంచాయితీ, కొత్తపాడి గ్రామానికి చెందిన పొట్టిక మల్లేశ్వర్రావు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. నాలుగోతరగతి ఉద్యోగాలిప్పిస్తామంటూ విజయవాడకు చెందిన కేర్‌ఫౌండేషన్ ప్రతినిధులు భాను, శ్రీకాంత్‌రెడ్డి తనవద్దనుండి రూ.90వేలు, అలాగే నాతవరం మండలం, శరభవరం గ్రామానికి చెందిన రేగటియేసుబాబు నుండి రూ.1లక్షా10వేలు, మండలంలోని నెల్లిపూడి గ్రామానికి చెందిన పొట్టికరాజుబాబు నుండి రూ.1,50వేలు, అలాగే రావణాపల్లి గ్రామానికిచెందిన పాడిరాజేశ్వరి నుండి రూ.1లక్షా90వేలు కలిపి మొత్తం రూ.5లక్షల40వేలు వసూలు చేసారని, అటుపై కొన్నాళ్లకు తమకు వేర్వేరుచోట్ల అటెండర్ తదితర ఉద్యోగాలు మంజూరుచేసినట్టు ఫేక్ ఆర్డర్స్ ఇచ్చి, ఒకనెల జీతం తమ అకౌంట్లలోవేసి, అటుపై నెలలతరబడి కేర్‌ఫౌండేషన్ ప్రతినిధులు ఫోన్‌కు అందుబాటులోనికి రాలేదని వాపోయాడు. దీనితో తాము ఉద్యోగాలపేరుతో మోసపోయామని గుర్తించి, అప్పులు తీర్చలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని బాధితుడు పొట్టిక మల్లేశ్వర్రావు వాపోయాడు. కాగా నిందితులపై చర్యలుతీసుకుని తమకు న్యాయంచేయాలంటూ పోలీసులను ఆశ్రయించినట్టు బాధితుడు మల్లేశ్వర్రావు వివరించాడు.

# బాబు'ఐదు'సంతకాలు..పంచఅద్భుతాలు

## సిఎం చిత్రపటానికి కూటమిశ్రేణుల పాలాభిషేకం

కొయ్యూరు, జూన్16, ప్రభాతవార్త



నూతన సిఎంచంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తొలిరోజు పెట్టిన ఐదుసంతకాలు రాష్ట్రభవిష్యత్‌కు పంచఅద్భుతాలు వంటివని పలువురు కూటమినేతలు అభివర్ణించారు. ఆదివారం మండలకేంద్రంలోని పాత ఎంపిడిఒకార్యాలయభవన ఆవరణలో సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ–మెగాడిఎస్సీ నిరుద్యోగులకు వరమన్నారు. ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేయడం శుభపరిణామమని, ఎన్టీఆర్ పెన్షన్‌భరోసాను రూ.4వేలకు పెంచడం అవ్వాతాతల ఇళ్లల్లో వెలుగును నింపుతుందన్నారు. అన్నక్యాంటీన్‌లు పునరుద్ధరించడం, నైపుణ్యగణన చేపట్టడం ఎంతోఅభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ, కొర్రరామమూర్తి, వై.వరహాలబాబు, బి,శివరామరాజు, ఏలూరిరత్నం, సర్పంచులు పీటాసింహాచలం, మాకాడబాలరాజు, బిజెపినేతలు మురుకుర్తి అప్పలరాజు, మేడిబోయినచిన్నా, అరిమెలరాజు, రీమెలచంద్రరావు, అన్నపూర్ణ తదితరులు పాల్గొని పెద్దఎత్తున నినాదాలు చేసారు.

# బీజేపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

గాజువాక, జూన్ 16,ప్రభాతవార్త:



బీజేపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని విశాఖ జిల్లా బీజేపీ అధ్యక్షుడు మేడపాటి రవీందర్ రెడ్డి శ్రేణులకు సూచించారు. ఆదివారం గాజువాక బీజేపీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటైన 88వ వార్డు కమిటీ సభ్యులకు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కర్రెడ్డి నర్సింగరావుతో కలిసి రవీందర్‌రెడ్డి నియామకపత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి, నర్సింగరావులు మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలో ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టంకట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని కూటమి నిలబెట్టుకుంటుందని అన్ని రంగాల్లో దేశం,రాష్ట్రం దూసుకుపోతుందని అన్నారు. అనంతరం బీజేపీలో చేరిన పలువురు యువకులకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ప్రధాని మోదీ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.ఎల్లాజీరావు, ఎ.ఈశ్వరరావు, కె.తాతారావు,బాబూరావు,తేజస్విని, రవికుమార్, ఆదిలక్ష్మి, చందనశిల్పి,కోటి,పోలినాయుడు,నరేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు ఉద్యోగులకు అందని వేతనాలు...ఆందోళనలో కార్మికులు

గాజువాక,జూన్16,ప్రభాతవార్త:



విశాఖ ఉక్కు కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న ఉక్కు కార్మికులకు వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జూన్ 16దాటిన ఇంకా వేతనాలు అందక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. గత కొన్ని నెలల నుంచి ఇదే పరిస్థితిని కార్మికులు ఎదుర్కొంటున్నారని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మార్చి 5న,ఏప్రిల్ 8,15తేదీల్లో రెండు దఫాలుగా, మే 21,24న వేతనాలు చెల్లించారు.వేతనాలకోసం జేసీఎం కార్మికులు ఈ నెల 9న ఉక్కు సీఎండీ అతుల్‌భట్ ను కలిసినప్పుడు 13న వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని అయినా నేటికీ వేతనాలు అందలేదని ఉక్కు ఉద్యోగులు వాపోతున్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఉక్కు యాజ మాన్యం తక్షణమే జీతాలు అందజేసి ఉక్కు కార్మిక కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారం కొనఊపిరితో ఉంది

## పాలకులారా ప్రభుత్వ రంగంలో కొనసాగేలా ఉక్కును పరిరక్షించండి - ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

గాజువాక,జూన్16,ప్రభాతవార్త:



విశాఖ ఉక్కుకర్మాగారం కొన ఊపిరితో ఉందని, దానిని ఏపీ సి.యం. చంద్రబాబు, డిప్యూటీ సి.యం.పవన్‌కళ్యాణ్‌లు రక్షించాలని ఉక్కు పరిరక్షణ నేతలు విజ్ఞప్తి చేసారు. ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు ఆదివారం నాటికి 1,221రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరంలో పాల్గొన్న పోరాట కమిటీ నేతలు మాట్లాడుతూ కేంద్రం ఇప్పటికైనా స్పందించాలన్నారు. 22సార్లు ప్రధానమంత్రిని కలిసిన ఫలితం లేదని, గత వైకాపా ప్రభుత్వం కూడా ఉక్కుపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అందుకే ప్రజలు సాగనంపారని అన్నారు. ఇతర స్టీల్ ప్లాంట్ లో అమలు చేస్తున్న వేతనాలు ఇక్కడ కూడా అమలు చేయాలని కోరారు. వర్కింగ్ క్యాపిటల్ కావాల్సిన ఆర్థిక వెసులుబాటు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూములను స్టీల్‌ప్లాంట్‌కు బదలాయించాలని,సెయిల్‌లో విలీనం చేసి ఉక్కు కర్మాగారాన్ని ఆదుకోవాలని, అప్పుడే కార్మికుల భవిష్యత్‌కు భరోసావుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కు నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, విళ్లా రామోహన్ కుమార్,కామేశ్వరరావు సన్యాసిరావు, దాసరిశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గిరిజన గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

## అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్థులు

అరకులోయ, జూన్ 16, ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండల పరిదిలోకి వచ్చే మారుమూల గ్రామాలను ఆదివారం అరకులోయ శాశనసభ్యులు రేగం మత్స్యలింగం సందర్శించారు. ఎమ్మెల్యేగా విజయం సాదించిన తరువాత అనంతగిరి మండలంలో పర్యటించిన ఆయన సందర్శనలో బాగంగా మండలంలోని పెదకోట పంచాయతీ పరిదిలోకి వచ్చే అతి మారుమూల గ్రామాలైన పాటపల్లి, బంధకొండ, చీడిపల్లి గ్రామాలను సందర్శించి, అక్కడి గ్రామస్థులను ఆప్యాయతగా పలకరించి, ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. కాగా గతంలో ఏ రాజకీయ నాయకుడు తమ గ్రామాలను సందర్శించలేదని, మొట్టమొదటి సారిగా తమ గ్రామాలను ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సందర్శించారని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేసారు. ఇదిలా ఉండగా గిరిజన మారుమూల గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కు పాటపల్లి, బంధకొండ, చీడిపల్లి గ్రామాలకు చెందిన గిరిజనులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న కాదేల భీమన్న కుమారుడు మత్స్యరాజు వివాహ వేడుకకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కొత్తభల్లుగుడ ఎంపిటీసి సభ్యులు స్వాభి రామ్మూర్తి, హుకుంపేట మండలం దుర్గం ఎంపిటిసి కిల్లో మీనా, వైసిపి నాయకులు సాంబ, పూజారి దావీదు, జి వెంకటరావు, మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాకు అరుకు డిగ్రీ కళాశాల విద్యార్థులు

అరకులోయ, జూన్ 16, ప్రభాతవార్త:




విశాఖపట్నం డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 14 న కమీషనర్ ఆఫ్ కాలిజియేట్ ఎడ్యుకేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగానికి చెందిన 10 మంది విధ్యార్థులు పాల్గొన్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ ఆదివారం విలేకరుతో మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన పది మంది విధ్యార్థులు విశాఖలో జరిగిన మెగా జాబ్ మేళా కు వెళ్ళారని, వారిలో ఎంపికైన విధ్యార్థుల జాబితా త్వరలో ప్రకటిస్తారని తెలిపారు. కాగా ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు విధ్యార్థులతో కలిసి రసాయన శాస్త్ర అధ్యాపకురాలు ఎం అనితకుమారి విధ్యార్థులతో కలిసి వెళ్ళారు.

# యండపల్లివలసలో ఘనంగా ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ గంగమ్మతల్లి జాతర మహోత్సవం

## మూడు రోజుల పాటు వేడుక - 19 న అన్నసమారాధన

అరకులోయ, జూన్ 16, ప్రభాతవార్త:

అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ పరిదిలోకి వచ్చే యండపల్లివలస గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ గంగమ్మతల్లి జాతర మహోత్సవం ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యింది. మూడు రోజులు పాటు జరిగే ఈ మహోత్సవంలో బాగంగా మొదటి రోజు ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి కుంకుమ అర్చనలు, నీరాజన మంత్రపుష్పములు భక్తిశ్రద్ధలతో జరిగాయి. కాగా నేడు, చివరి రోజు మంగళవారం కూడా ఆలయ పూజారి కె నాగేశ్వరావు మంత్రార్చన లతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆలయ కమిటి విలేకరులకు తెలిపారు.అలాగే చివరి రోజు మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి గ్రామ తిరువీధిలో అమ్మవారి ఊరేగింపు ఉత్సవం ఉంటుందని, రాత్రి 8 గంటలకు అగ్నిగుండం తొక్కబడుతుందని చెప్పారు. అదే విదంగా ఈ నెల 19 వ తేదీన మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం ఉంటుందని, ఆయా కార్యక్రమాల్లో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటి కోరింది.

# అత్యాధునిక ఫెర్టిలిటీ కేంద్రాలు ప్రారంభించిన ఫెర్టీ9

అల్లిపురం, జూన్ 16, ప్రభాతవార్త

భారతదేశంలో మూడవ అతిపెద్ద దక్షిణ భారతదేశంలోని ప్రముఖ ఐవిఎఫ్ చైన్‌లలో ఒకటైన ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ తిరుపతి రాజమండ్రి లలో రెండు అత్యాధునిక ఫెర్టిలిటీ క్లినిక్‌లను ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఒక దశాబ్దానికి పైగా కార్యకలాపాలతో ఏడు సంతానోత్పత్తి కేంద్రాల ద్వారా సంతానం లేని జంటలకు విశ్వసనీయ భాగస్వామిగా ఫెర్టీ 9 సేవలందిస్తుంది. ఈ రెండు కొత్త యూనిట్ల ప్రారంభంతో దక్షిణ భారతదేశంలో మరింత మందికి నైపుణ్యంతో కూడిన ఆధునాతన ప్రారంభించబడిన తిరుపతి రాజమండ్రి కేంద్రాలు ఆయా నగరాల్లో సమగ్ర సంతానోత్పత్తి పరిష్కారాలను అందిస్తాయి. వీటిలో పురుష స్త్రీ వంధ్యత్వానికి ప్రత్యేక చికిత్సలతో సహా ఐయుఐ, ఐవిఎఫ్, ఐసిఎస్ఐ. బ్లాస్టోసిస్ట్ కల్చర్ ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ వంటి సేవలు సైతం ఉంటాయి ఈ రెండు క్లినిక్‌లూ అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉంటాయి ఇవి సంతానోత్పత్తి చికిత్సల ఖచ్చితత్వం, విజయశాతంను మెరుగుపరుస్తాయి.

# ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన ఎస్‌టియు నేతలు



రాజవొమ్మంగి, జూన్ 16, ప్రభాతవార్త

అనంతగిరి గ్రామంలో రంపచోడ వరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, భర్త విజయ్‌బాస్కర్ దంపతు లను ఎస్‌టియు నేతలు ఘనంగా సన్మానించారు. ఆదివారం ఎమ్మె ల్యే నివాసం వద్ద జరిగిన కార్యక్ర మంలో స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిలర్ బొడారపు కృష్ణ, యూనియన్ ఎస్‌టి సెల్ కన్వీనర్ లండా వేణుగోపాల్ ఆద్వర్యంలో ఉపాద్యాయులు సంయుక్తంగా ఎమ్మెల్యే దంపతులకు పూలమాలలను వేసి శాలువాలను కప్పి సత్కరించారు. బొడారపు కృష లండా వేణుగోపాల్, విజయకుమారి, అబ్రహాంరాజు, రంజనీకుమారి, లక్ష్మయ్య పాల్గొన్నారు. అనంతగిరి గ్రామస్థులు, ఉద్యోగస్తులు కలిసి నూతనంగా రంపచోడవరం ఎమ్మెల్యేగా శిరీషాదేవి ఎన్నికైన సందర్భంగా ఇదే రోజున అనంతగిరిలో ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త తెలుగు యువత నియోజకవర్గ అద్యక్షులు విజయ్‌బాస్కర్‌లకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అన్ని ప్రాంతాలు నుండి అభిమానులు, బందువులు, ఉద్యోగులు, తరలివచ్చిన ఎమ్మెల్యే దంపతులను పూలమాలలు వేసి శాలువాలను కప్పి సత్కరించారు. అనంతగిరి గ్రామమంతా జనసమూహంతో నిండిపోయింది.

# అంగన్వాడీ కేంద్రాల నుంచి పాఠశాలలకు చేరనున్న 194 మంది విద్యార్థులు

## ఇన్‌చార్జి సిడిపిఓ అరుణలత

రాజవొమ్మంగి, జూన్ 16, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో గల నాలుగు సెక్టార్ల నుండి 194 మంది ప్రీస్కూల్ చిన్నారులు పాఠశాల ల్లో చేరడానికి పత్రాలను ఇవ్వడం జరిగిందని ఇన్‌చార్జి సిడిపిఓ అరుణలత తెలిపారు. ఈసందర్భంగా ఈనెల 14, 15 తేదీల్లో అన్ని సెక్టార్లులో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించి తల్లిదండ్రులు సమక్షంలో టిసిలను ఇవ్వడం జరిగిందన్నారు. సెక్టార్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు ఈకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారని అరుణలత వెల్లడించారు. సూపర్ వైజర్లు అమ్మిరాజు, అమ్మాజీ, యుడిసి సత్యకుమారి, చక్రవేణి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాలు జరిగే గ్రామాలు ఇవే

రాజవొమ్మంగి, జూన్ 16, ప్రభాతవార్త

మండలంలో 18 తేదీ నుండి 21 తేదీ వరకూ ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాలు జరిగే గ్రామాలను 104 డిఇఓ శ్రీనివాస్ వెల్లడించారు. 18 తేదీ మంగళవారం బడదనాంపల్లి, 19న దాకరాయి, 20న దూసరపాము, 21 తేదీన తంటికొండ గ్రామాల్లో వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు.

# గిడ్డి-ఈశ్వరి..మీకు ప్రోటోకాల్ తెలియదా మరి?

## ఏ హోదాతో విత్తనాలు పంపిణీ చేసారు - వైసిపి నేతల ధ్వజం



కొయ్యూరు, జూన్16, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలచేతుల్లో చిత్తుగా ఓడిపోయిన మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరికి మతిభ్రమించి, తాను గెలిచానన్న భ్రమలో ఉన్నట్టున్నారని, ఆమె ఏ హోదాలో విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారో?చెప్పాలని వైసిపినేతలు వైస్‌ఎం పిపి అంబటినూకాలమ్మ, మాజీచింతపల్లి ఎఎంసి చైర్మన్ జైతిరాజులమ్మ ప్రశ్నించారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ –ప్రజలచేత ఎన్ను కోబడిన ఎంపిపి, వైస్‌ఎంపిపిలు విత్తనాలు పంపిణీ చేస్తే మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరికి ఉలుకెందుకన్నారు. మండల,పంచాయితీస్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వకార్యక్రమాల్లో పాల్గొనవచ్చునన్న సంగతి ఈశ్వరికి తెలియదా?అన్నారు. 19వేల ఓట్లతేడాతో వైసిపిఅభ్యర్థి చేతిలో ఓడిపోయినాసరే ఇంకా గిడ్డిఈశ్వరిలో మార్పురాలేదని ఎద్దేవాచేసారు. తాజాగా ఓడిపోయిన మాజీఎమ్మెల్యేకి ప్రోటోకాల్ ఎలా ఉంటుందన్నారు. మాజీఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిలో మార్పురాకపోతే మున్ముందు ప్రజలు ఆమెను రోడ్డుమీద కూడా తిరగనివ్వరని వైసిపినేతలు హెచ్చరించారు. ఏ అధికారంతో విత్తనాలు పంపిణీచేసారో? గిడ్డిఈశ్వరి విజ్ఞతకే వదిలేస్తు న్నామన్నారు. వీలుంటే మంచిగా రాజకీయాలు చేయాలని, లేదంటే ఊరుకోవాలని వారు హితవు పలికారు.

# కిల్లంకోట గ్రామస్తులు..కుటుంబ సభ్యులు

## గజమాలతో ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు దంపతులకు గజమాలతో సత్కారం

పాడేరు,జూన్16,ప్రభాతవార్త



పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన మత్స్యరాస విశ్వేశ్వరరాజు,జికెవీధి జెడ్పీటిసి శివరత్నం దంపతులను జి.మాడుగుల మండలం మారుమూల గిరిజన గ్రామం కిల్లంకోట గ్రామం నుంచి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాడేరు వచ్చి గజమాలతో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు. సుదూర మారుమూల గిరిజన గ్రామమైన కిల్లంకోట స్వగ్రామం మత్స్యరాస విశ్వేశ్వరరాజుది. అయితే ఈ ఎన్నికల్లో మారుమూల ఉన్న కిల్లంకోట నుంచి ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరాజు ఎమ్మెల్యేగా గెలుపొందటంతో కుటుంబ సభ్యులతో పాటు కిల్లంకోట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును స్వయంగా కలిసి సత్కరించాలని ఆదివారం ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుతో పాటు ఎమ్మెల్యే సతీమణి, జెడ్పీటిసి శివరత్నంను గజమాలతో సత్కరించి స్వీట్లు తినిపించి ఆనందాన్ని వ్యక్తం చేసారు.

# పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజును సత్కరించిన రాజవొమ్మంగి ఎంపిపి వెంకటలక్ష్మి

పాడేరు,జూన్16,ప్రభాతవార్త



పాడేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన మత్స్యరాస విశ్వేశ్వరరాజును అల్లూరిజిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి ఎంపిపి గోమ వెంకటలక్ష్మి, వెంకటేశ్వరరాజు, ఎంపిటిసి కనిగిరివీరబాబు, సర్పంచ్ దుర్గాప్రసాద్ ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును పాడేరు ఎమ్మెల్యే నివాసంలో మర్యాధపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు పూలబొకెలను అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గంలో మీ సారధ్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలని కోరుతూ శుభాకాంక్షలు రాజవొమ్మంగి ఎంపిపి వెంకటలక్ష్మి ఆకాంక్షించారు.

# ఘనంగా ప్రారంభమైన మినుములూరు శ్రీ మోదకొండమ్మవారి ఉత్సవాలు

## ఉత్సవాలను ప్రారంభించిన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు,జూన్16,ప్రభాతవార్త



పాడేరు మండలం మినుములూరు గ్రామంలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా ఆదివారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు సతకంపట్టులో కొలువుదీరి ఉన్న మోదకొండమ్మఅమ్మవారి ఉత్స విగ్రహం, పాదాలు,ఘటాలకు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. అంతకు ముందు గ్రామంలో



అమ్మవారి ఘటాల ఊరేగింపులో ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు పాల్గొన్నారు. అమ్మవారి ఉత్సవాలు ప్రారంభోత్సవంలో స్థానిక సర్పంచ్ లంకెల చిట్టమ్మ, మాజీ సర్పంచ్ మినుములు కన్నా పాత్రుడు, వైసిపి పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, కాడేలి సర్పంచ్ వనుగుబసవన్నదొర, మాజీ సర్పంచులు పాంగి నాగరాజు, సూర్యనారా యణ, బడిమెల సర్పంచ్ సోమెలి లక్ష్మణరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కిల్లుకోటి బాబునాయుడు, కూడా సరేష్‌కుమార్, సీనియర్ నాయకులు మినుములు సత్యనారాయణ, పాంగి సత్తిబాబు, వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు ధశమూర్తి, బూరా మహేష్,కొర్రా రాంబాబు గ్రామస్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాటుకపల్లిలో పిడుగుపాటుకు పూరిల్లు దగ్ధం

చింతూరు జూన్ 16 ప్రభాతవార్త



చింతూరు మండలం కాటుకపల్లిలో ఆదివారం సాయంత్రం గాలి దుమారం, వర్షంతో పిడుగులు పడ్డాయి.పిడుగుపాటుకు గురై కాటుకపల్లి గ్రామానికి చెందిన సోడె నాంచారమ్మ అనే గిరిజన మహిళ ఇల్లు దగ్ధం అయ్యింది.ఈ ప్రమాదంలో ఇంట్లోని సామాన్లు మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయి.

# తునికాకు గౌడన్‌లో అగ్నిప్రమాదం



చింతూరు జూన్ 16 ప్రభాతవార్త

ఏడుగురాళ్ళపల్లి గ్రామములోని తునికాకు గౌడౌన్‌లో అగ్ని ప్రమాదం సంభవించి తునికాకు బస్తాలు అగ్నికి ఆహుతి అయ్యాయి.ప్రమాదమా లేక ఎవరైన దుండుగులు నిప్పు పెట్టారా అనేది తెలియాల్సి ఉంది. షెట్టర్లకు ఉన్న రెండు తాళ్ళాలు కోసి ఉండటం అనుమానాలకు తావిస్తుంది. పొగలు రాటం గమనించి గ్రామస్తులు అగ్నిమాపక యంత్రానికి సమాచారం అందించారు.

# పిడుగుపాటు బాధిత కుటుంబానికి జమాల్‌ఖాన్ వితరణ

చింతూరు జూన్ 16 ప్రభాతవార్త



పిడుగుపాటుకు గురై ఇల్లు దగ్ధం అయిన సోడె నాంచారమ్మ కుటుంబానికి చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ వితరణ అందజేశారు.పిడుగుపడి ఇల్లు, ఇంట్లో సామాగ్రి సర్వం కాలి బూడిదైన విషయం తెలుసుకున్న జమాల్‌ఖాన్ ఆ కుటుంబాన్ని పరమర్శించి తక్షణం సహాయంగా రూ॥10వేల రూయాలు అందజేసి, బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. కష్టాల్లో కన్నీళ్ళు తుడిచి భాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో ఆయన వెంట జెకె ట్రస్టు సభ్యులు షాజహాన్, రియాజ్, నటరాజ్, గ్రామస్తులు ఉన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 17 జూన్, 2024


## హోం మంత్రిని సత్కరించిన పలువురు ప్రముఖులు


9లో



నగరంలోని విఎంఆర్డీఏ ఎరీనా పార్కులో ఆదివారం ఫాదర్స్ డే సెలబ్రేషన్స్ జరుపుకుంటున్న పలువురు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా

# పల్లా శ్రీనివాసరావు

**- నియమిస్తున్నట్టు ప్రకటించిన సిఎం చంద్రబాబు**



విశాఖపట్నం, జూన్ 16, ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును నియమిస్తున్నట్టు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖపట్నం పార్లమెంటు అధ్యక్షునిగా సమర్థవంతంగా పనిచేసిన పల్లాకు నూతన బాధ్యతలు అప్పజెప్పంతో కూడా విజయవంతంగా నిర్వహిస్తారని చంద్రబాబు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఇప్పటివరకు పార్టీని నడిపించడంలో అద్భుత పనితీరు కనబరిచిన పార్టీ సీనియర్ నేత , రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ప్రతిపక్షంలో అనేక సమస్యలు, సవాళ్లను ఎదుర్కొని పార్టీ బలోపేతానికి అచ్చెన్నాయుడు ఎనలేని కృషి చేశారని తెలియజేశారు.

## పేదవాడి ఇంటి కంటే మీ ప్యాలెస్‌లో బాత్రూం సైజ్ పెద్దది

-రుషికొండ ప్యాలెస్ పై ట్విట్టర్‌లో వైసీపీకి గంటా స్ట్రాంగ్ కౌంటర్
- 8వ పేజీలో

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి



8లో

- రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత
- జిల్లా ప్రజలకు మంచి జరిగేలా చూడాలి
- అనకాపల్లి జిల్లా అధికారులతో సమావేశం

### పలు కార్యక్రమాల్లో

## ఎమ్మెల్యే వంశీకృష్ణ బిజీబిజీ

- అమ్మవార్ల జాతరలు, జన్మదిన వేడుకలో పాల్గొన్న దక్షిణ ఎమ్మెల్యే


8లో



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఆదివారం హోంమంత్రిగా నియమితమైన వంగలపూడి అనిత ఎంవీపీలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమెకు గంటా, ఆయన కుమారుడు రవితేజ పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ హోంమంత్రిగా బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త



ఆదివారం నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలోకి వచ్చిన హోంమంత్రి అనితను పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ శాలువాను కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ రాష్ట్ర శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## కూటమి నాయకత్వంపై విశ్వాసం

- అనకాపల్లి ఎమ్మెల్యే, మాజీమంత్రి కొణతాల రామకృష్ణ


8లో

## భీమిలికి లక్ష్మణరేఖగా ఉంటా

- విజయోత్సవ సభలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


8లో

## రుషికొండ నిర్మాణాలు పరిశీలించిన గంటా

- పెద్దసంఖ్యలో పాల్గొన్న కూటమి శ్రేణులు


8లో

## ప్రశాంతంగా యుపిఎస్సి ప్రిలిమినరీ పరీక్ష

- హాజరైన 4677 మంది అభ్యర్థులు
- కృష్ణా, గాయత్రీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ మల్లిఖార్జున


8లో

## సీఎం రమేష్‌ను కలిసిన హోంమంత్రి

- సాదరంగా స్వాగతించి పుష్పగుచ్ఛం అందజేసిన అనకాపల్లి ఎంపి



అనకాపల్లి, ప్రభాత వార్త, జూన్ 16 :

రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అనకాపల్లి ఎంపి సిఎం రమేష్‌తో భేటీ అయ్యారు. ఆదివారం అనకాపల్లికి ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా సీఎం రమేష్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఆమెకు సాదర స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని సిఎం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేసారు. ప్రభుత్వంలో అత్యంత కీలకమైన హోంశాఖ బాధ్యతలు స్వీక రించినందుకు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఏ పార్టీలోనైనా కష్టించి అంకితభా వంతో పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయని చెప్పడానికి అనిత నిదర్శనమన్నారు. అనంతరం హోంమంత్రి అనిత కూడా సీఎం రమేష్‌ను శాలువతో సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనా రాయణ, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న రౌడీ గ్యాంగ్‌లు

- పేట్రేగిపోతున్న ఆకతాయిలు- గ్రూపులుగా అసాంఘిక కార్యకలాపాలు - మత్తులో తేలియాడుతూ గొడవలు, కొట్లాటలు - దారిన వెళ్లే మహిళలకు టీజింగ్ -తూతూమంత్రంగా విజువల్ పోలీసింగ్ - రౌడీలు, కేడీలకు పనిచేయని కౌన్సెలింగులు - విఐపి సేవలకే పరిమితమవుతున్న పోలీస్ ఉన్నతాధికారులు!


8లో

## నిబంధనలకు తిలోదకాలు!

- రెవెన్యూ అధికారుల జాడేది ?- ప్రభుత్వ భూమి జిరాయితీ సర్వే నెంబర్‌తో రిజిస్ట్రేషన్ - ప్రభుత్వ భూములలో వ్యాపారాలు చేస్తూ రూ. కోట్లలో సంపాదన


9లో


## బైక్ రేసింగ్...డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై స్పెషల్ ఫోకస్

8లో

- విశాఖలో విస్తృతంగా 75 బృందాలతో పోలీసుల తనిఖీలు
- 350 మంది డ్రంక్ డ్రైవర్లు...68 మంది బైక్ రేసర్లపై కేసులు

## మాజీ సిఎస్ జవహార్ రెడ్డిపై పూర్తిస్థాయి దర్యాప్తు

-బినామీలపైనా కూలంకషంగా ఆరా


8లో

## పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ బిజీబిజీ



విశాఖపట్నం, జూన్ 16, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పెద వాల్తేరులో కొలువు తీరిన శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి అమ్మవారి గర్భాలయంలో ఆలయ అర్చకులు కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆశీర్వచనం తీర్థప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో పులువురు కూటమి నేతలు అభిమానులు పాల్గొన్నారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ పట్టాభి జన్మదిన వేడుకలో స్థానిక ఎమ్మెల్యే పెద్దలు వెలగపూడి రామకృష్ణ బాబు పులువురు టిడిపి పెద్దలతో కలసి కేక్ కట్టింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అప్పన్న స్వామి ఆశీస్సులతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వంశీ అన్నారు. దక్షిణ నియోజకవర్గం 34వ వార్డ్ పరిధిలో గల డాల్ఫిన్ జంక్షన్ వద్ద గల చిన్న దుర్గాలమ్మ తల్లి వార్షిక జాతర మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని భక్తులకు కాసేపు అన్నదానంలో పాల్గొని భక్తులకు కాసేపు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈసందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి జాతరలో పాల్గొనే అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ అమ్మవారి కరుణతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి, నాయకులు నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలను కలిశారు. 21వ వార్డు లో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వంశీ పాల్గొన్నారు. జనసేన నాయకులు శంకర్ ఆహ్వానం మేరకు బారసాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రుషికొండపై నిర్మాణాలు పరిశీలించిన గంటా, టీడీపీ శ్రేణులు



విశాఖపట్నం, జూన్ 16, ప్రభాతవార్త


సుమారు మూడున్నరేళ్ల నిరీక్షణ ఈ రాజకోట రహస్యం బయటపడింది. 2019లో ఒక్క ఛాన్స్ ఏ అని ప్రజావేదిక కూల్చివేతతో పరిపాలన మొదలుపెట్టారు. అమరావతి రాజధాని అని విశాఖలో క్యాంప్ ఆఫీస్ కట్టుకుంటా అంటే అభ్యంతరం లేదు అమరావతికి అసెంబ్లీలో ఒప్పుకుని మూడు రాజధానులు అని చెప్పి సప్త ఋషులు తపస్సు చేసిన ప్రాంతం పచ్చటి రుషి కొండ లో చక్కటి రిసార్ట్ ఉంటే కూలగొట్టారు అని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అత్యంత రహస్యంగా ఈ నిర్మాణం జరిగించారు. ప్రభుత్వ భవనాలను ఎందుకు రహస్యం ముందు పర్యాటకం అన్నారు. తరువాత పరిపాలన భవనాలు అన్నారు. ప్రజా వేదిక ను కూల్చినప్పుడు మాజీ సీఎం అనుమతులు లేవని చెప్పారు. ఆరోజు అనుమతులు లేవని కూల్చిన వారు రిషికొండ కి ఎన్ని అనుమతులు ఉన్నాయో చెప్పాలి. 450కోట్లు ప్రజాధనం ఏం చేశారు. ఇంత వివాదస్పదంగా ఇప్పటి వరకు ఏ నిర్మాణం చెయ్యలేదు అని అన్నారు. వైసీపీ పార్టీ మునిగిపోయే పడవ లాంటిదని ముందే చెప్పాం అదే జరిగిందన్నారు. విశాఖ రాజధానివద్దు అని ఇక్కడ ప్రజలు చెప్పడం అందుకు రాష్ట్రంలో రెండో ఎడ్డ మెజారిటీ నాకు ఇచ్చారు అన్నారు.మూర్ఖుడు రాజు కన్నా బలవంతుడు మూర్ఖుడే రాజు అయితే ఎలా ఉంటుందో జగన్ చూపించారు. రుషికొండ పై 9.8 ఎకరాలు నిర్మాణం చేశారు. 7బ్లాక్ లు నిర్మాణం చేశారు రుషికొండ పై కళింగ్ ఎంట్రీ వేంగి గజపతి విజయనగరం, పెద్దతో బ్లాక్ నిర్మాణం చేశారు. వైసీపీ నాయకులకే ఈ కాంట్రాక్ట్ ఇచ్చారు. బిల్డింగ్ కూల్చివేత 95కోట్లు ల్యాండ్ స్కేపింగ్ కు 21కోట్లు ఖర్చు చేశారు కనీసం ఎవరు చూడకుండా 20అడుగులు ఎత్తు లో భారీ కేడ్లు కట్టారు. దీనిపై రఘురామకృష్ణరాజు కూడా హై కోర్టు లో పోరాటం చేస్తున్నారు. ఈ కలలు సౌధం లో కాలు పెట్టకుండా జగన్ గద్దె దిగారు. ఈ భవనాలు ఏం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.... సీఎంచంద్రబాబు పర్యటన సమయంలో వారికి ఈ భవనాలు చూపిస్తాం అప్పుడు ఈ భవనాలు ఏం చెయ్యాలో తరువాత నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుంది. అనంతరం పంచకర్ల సందీప్ జనసేన నాయకులు కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడు అనే ప్రశ్న ఎంత ప్రాముఖ్యం అయిందో రుషికొండ లో ఏం కడుతున్నారు అంత ప్రాముఖ్యం అయ్యింది. ఆ రోజు పవన్‌కళ్యాణ్ చూడకుండా అడ్డు పెట్టారు. ఈరోజు అదే పవన్ కళ్యాణ్, పర్యావరణ శాఖ మంత్రి అయ్యారు. కందుల దుర్గేష్ పర్యాటక శాఖ మంత్రి అయ్యారు. ఇక్కడ బాత్ రూంలకు 50 లక్షలు ఖర్చు చేశారని వివరించారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

అనకాపల్లి, జూన్ 16, ప్రభాతవార్త

అధికారులు ప్రజలకు మేలు జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో రాష్ట్రంలో శాంతి భద్రతలను మెరుగుపరిచి ప్రజలకు మంచి పరిపాలనను ఈ ప్రభుత్వం అందించడం జరుగుతుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అధ్వాన్న కేసులపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు. గ్రామాలలో సమస్యలు ముఖ్యంగా పంచాయతీరాజ్ రోడ్లు భవనాలు ఇరిగేషన్ శాఖలో ఉన్నాయని వాటిని పరిష్కరించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంద న్నారు. ప్రభుత్వ విధి విధానాలకు అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించవలసిఉంటుందని మంత్రి కోరారు. ముందుగా రాష్ట్ర హోం శాఖ మంత్రిగా నియమితులైన వంగలపూడి అనిత ను జిల్లా కలెక్టర్ రవిపట్నాల శెట్టి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ జిల్లా అధికారులు సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు వివిధ కార్యాలయాలలో జిల్లా అధికారులు వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ రేసింగ్...డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై స్పెషల్ ఫోకస్




విశాఖక్రైమ్, ప్రభాతవార్త

విశాఖ నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో కారకులలో ఒకరైన డ్రంక్ డ్రైవర్లు బైక్ రేసర్లకు పోలీసులు బెండు తీస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ధ్యేయంగా పోలీసు కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ జాయింట్ సీపీ ఫకీరప్ప ఆదేశాల మేరకు నగరంలో డ్రంక్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు సంభవించి అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయిని పోలీసులు హితవు పలుకుతున్నారు. నగరంలో శనివారం రాత్రి నగరంలో జోన్-1, జోన్-2 పరిధిలో 75బృందాలను ఏర్పాటు చేసిన నగరంలో పలు ప్రదేశాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా మద్యం సేవించి నమోదు చేశారు. అలాగే బైక్ రేసింగ్ లకు పాల్పడే 66మంది పై కేసలు నమోదు చేసి సదరు 66ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. కావునా త్రాగి డ్రైవ్ చేయడం వలన ప్రాణాలే పణంగా పెట్టాలని కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని ఈ సందర్భంగా సీపీ రవిశంకర్ సూచించారు. వాహనాదారుల వాహనాలు నడిపినప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు పాదచారులు భద్రత కాపాడాలన్నారు, మద్యం సేవించి వాహనం నడుపుతూ జైలు శిక్షల ద్వారా భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సీపీ రవిశంకర్ విజ్ఞప్తి చేశారు.

# రెచ్చిపోతున్న రౌడీ గ్యాంగ్‌లు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రౌడీ గ్యాంగ్‌లు రెచ్చిపోతునానయి...ఆకతాయిలు పెట్రేగిపోతున్నాయి..ఈవ్‌టీజర్లు హద్దులు దాటుతున్నారు..జూదరులు విచ్చలవిడిగా క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు.. ప్రధాన రహదారులు గల్లీల్లో రోడ్లను మినీ బార్లుగా చేసుకుని మందుబాబులు శృతిమిచిపోతున్నారు..రోజురోజుకి నగరంలో శాంతిభద్రతలు అదుపుతప్పుతున్నాయి..రౌడీలకు ,కేడీలకు ,ఆకతాయిజులాయిలకు పోలీసులు నిర్వహిస్తున్న కౌన్సిలింగ్‌లు పనిచేయడంలేదు. పోకిరీలు గ్రూపులుగా ఉండే మార్గాల్లో మహిళలు నిర్భయంగా నడవలేని పరిస్థితులు..నియంత్రించాల్సిన పోలీసులు బందోబస్తులు, విఐపి సేవలలో బిజీగా ఉండిపోతున్నారు..తద్వారా ప్రశాంత విశాఖలో అశాంతి నెలకొంటుంది.

**- పోలీసులు ఎంత కట్టడిచేస్తున్నా.. మారని రౌడీ మూకలు**

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధి పిఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీల మూక ఆగడాలైతే శృతిమించిపోతున్నాయి...మధురవాడ ట్రైలర్‌సకాలనీ అడ్డాగా ఈ రౌడీమూక చేసే చేష్టలతోస్థానిక మహిళలు, యువతులు భయభ్రాంతులకు గురవుతున్నారు.. చెట్టుకింద కూర్చోడానికి బల్లలు ఏర్పాటు చేసుకుని బైకులను కూడా అక్కడే పార్కింగ్ చేసి వచ్చి వెళ్ళేవారిని టీజ్ చేయడం ఈ రౌడీమూకకు నిత్యకృత్యంగా మారింది..రోడ్డును మినీ బార్‌గా చేసుకుని రాత్రి, పగలు అనే తేడా లేకుండా మద్యం, గంజాయి సేవిఐస్తు హల్చల్ సృష్టించడం ఈ రౌడీలు మూకకు అలవాటుగా మారింది..ట్రైలర్స్ కాలనీలో ఒకవ్యక్తి సహకారంతో ఈ రౌడీగ్యాంగ్ రెచ్చిపోతుంది...వీడికి సంబంధం లేని వాళ్లు పదుల సంఖ్యలో అక్కడికిచేరిప్రతీరోజురచ్చ రచ్చచేస్తుండడంతో స్థానికంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. బుల్లెట్ వాహనాలకు సైలెన్సర్లు తీసేసి బైకులపై చక్కెర్లకొడుతూ శబ్దకాలుష్యానికి కారకులుగా మారుతున్నారు..పిల్లలు, వృద్ధులు,అనారోగ్యం బారిన పడిన వాళ్లు ఆ శబ్దాల కారణంగా హడలిపోయే పరిస్థితులు తెల్వాఆరుజామున 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు ఈ రౌడీ మూక చేసే హడావిడి అంతాఇంతా కాదు..బహిరంగంగానే మద్యం సేవించడం ప్రశ్నించినవ ఆరిపై ఎదురుతిరగడం ఈ గ్యాంగ్ చేసే నేరాల్లోఒకటిగా చెప్పొచ్చు..కొద్దిరోజుల కిందట స్థానికంగా ఉండే ఓ కిరాణా వ్యాపారితో గొడవకుదిగారు. వ్యాపారికి సాపు ఎదురుగారౌడీగ్యాంగ్ ఓ కారును పార్క్‌చేయడంతో ప్రశ్నించినందుకు తిరగబడి , దాడి చేసేంద వరకు వచ్చారు. దీంతో భాధితుడు డయల్ 100కు ఫోన్‌చేసాడు..పోలీసులు అక్కడికి వచ్చేసరికి ఆ గ్యాంగ్ పరారయ్యారు..పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయండని పోలీసులు అక్కడి నుండి వెళ్ళిపోయారేతప్పా ఈ రౌడీ మూకను పట్టుకుని కనీసం కౌన్సిలింగ్ కూడి ఇవ్వలేదని భాధితులు ఆరోపిస్తున్నారు. అలాగే తరచు అటుగా వెళ్ళే మహిళలను అసభ్యపదజాలాలతో టీజ్ చేస్తూ ఉంటారని, పోలీస్‌లకు ఫిర్యాదుచేస్తే ఆ రౌడీగ్యాంగ్ వేధింపులు ఎక్కువౌతాయనే భావనతో భాధితులు వెనుకడుగు వేస్తున్నట్టు కొందరు మహిళలు భాధను వ్యక్తంచేస్తున్నారు.

**-నేరస్తులకు అండగా...**

ఈ గ్యాంగ్ ఆగడాలు ఎక్కువ అవ్వడంతో నేరస్తులు కూడా చెలరేగిపోతున్నారు..కొన్ని రోజుల క్రితం విజయదుర్గాదేవి ఆలయంలో హుండీ చోరీ ..అలాగే కొన్నిరోజుల క్రితం మరోసారిదొంగలుపడడంతో స్థానికులు, పోలీసులుకలిసి నిద్రమానుకుని దొంగల వేట గావించారు..ఇక్కడ నిత్యం ఏదో ఒక నేరం జరుగుతూనే ఉంటుంది.ఇళ్ళమధ్యలో స్క్రాప్ దుకాణం ఉండడం వలన నేరస్తులు చోరీ సొత్తును అమ్మడాఇకి వచ్చి ఇక్కడకూడా నేరాలు చేస్తు వెళ్తున్నారు.ఈనేరాలకు..ఆ రౌడీగ్యాంగ్‌కు కూడా సంబంధాలు ఉండిఉండవచ్చని అభిప్రాయాలుకూడా వ్యక్తం అవుతున్నాయి.

**-తూతూమంత్రంగా విజువల్ పోలీసింగ్**

శాంతిభద్రతలను పరిరక్షించడానికి, నేరాలు జరగకుండా ఉండడానికి విజువల్ పోలీసింగ్ నిర్వహిస్తుంటారు..ప్రతీరోజు సాయంత్రం లేదా రాత్రి ఏదోఒక సమయంలో ముఖ్యమైన రద్దీ ప్రదేశాల్లో అధికారులు, సిబ్బంది విజువల్ పోలీసింగ్ చేస్తుంటారు. అంతేకాకుండా ప్రతీరోజు బ్లూకోట్ పోలీసులు గల్లీ గల్లీని జల్లెడపడతారు. ఆ సమయాల్లో అల్లరి మూకలను, బహిరంగంగా మద్యం సేవంచే వాళ్ళను, ఈవ్‌టీజర్లుకు గంజాయి కొట్టే వాళ్ళను, రౌడీకార్యకలాపాలకు పాల్పడే వాళ్ళను, దొంగలను గుర్తించి చర్యలు చేపడతారు..ఇలా చేయడం ద్వారా లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంటుంది. ఇంతవరకు బాగానే ఉంది. కానీ విశాఖ నగరంలోని కొన్ని పోలీస్ స్టేషన్లపరిధిలో జరుగుతుంది ఏమిటంటే తూతూ మంత్రంగా విజువల్ పోలీసింగ నిర్వహిస్తున్నారు. కొందరు పోలీసులు నేరస్తులు, జులాయిలు, అక్రమ వ్యాపారస్తులతో సంబంధాలు పెట్టుకున్నట్టు తెలుస్తుంది. విజువల్ పోలీసింగ్ చేసే సమయంలో వారికున్న వలహీనతల నేపథ్యంలో రౌడీలను, ఆకతాయిలను, మందుబాబులను వదిలేస్తున్నట్టు ఆరోపణలువినిపిస్తున్నాయి.ఎవరైనా భాధితులు రౌడీ గ్యాంగ్‌లు, జులాయిల ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నా తక్షణమే స్పందించి చర్యలు తీసుకునే ప్రయత్నాలు చేయరనే విమర్శలు కోకొల్లలు.

## కూటమి నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం

అనకాపల్లి, ప్రభాతవార్త, జూన్ 16 :

శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా పార్లమెంట్ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం గజమాలతో సన్మానించారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ కెకెవీఏ నారాయణరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొణతాల మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రజలు విశ్వాసం ఉంచి గెలిపించారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనమంతా బాద్యతగా పనిచేయాలన్నారు. సైకో పాలన నుంచి అమరావతి రైతులకు 1631 రోజులు వైసీపీ ప్రభుత్వంపై అలుపెరగని పోరాటం చేసారన్నారు. వారికి న్యాయం చేయాల్సిన బాద్యత మనపై ఉందని అన్నారు. అటు అభివృద్ధి ఇటు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉందని అన్నారు.ొకేరోజు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఎన్నికల్లో హామీలు ఇచ్చిన నేపథ్యంలో ఐదు జీవోలపై సంతకాలు చేసారని అన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించే బాధ్యత ఉందని, ముఖ్యంగా ఉత్తరాంధ్రకు సృజల స్రవంతి పనులు పరుగులు తీయించాలని అన్నారు. పవన్ కళ్యాణ్ తనకి ఇష్టమైన గ్రామీణాభివృద్ధితో పాటు పంచాయతీల అభివృద్ధి, మంచినీరు సమస్య పరిష్కరించాలన్న తపనతో ఉన్నారని, అందుకే గ్రామీణాభివృద్ధి శాఖ తీసుకున్నారన్నారు. బుద్ద నాగజగదీష్ మాట్లాడుతూ రామకృష్ణ మంచి వ్యక్తి, నిబద్ధతతో పనిచేస్తారని అన్నారు. మన అనకాపలిన్ల నియోజకవర్గానికి మంచి శాసనసభ్యుడు దొరికాడని అన్నారు. అతని నాయకత్వంలో జనసేన, టీడీపీ, బీజేపీ సమన్వయంతో ముందుకు వెడతాయన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రామ కృష్ణ కార్యదీక్షాపరుడని, సమస్యల పరిష్కారానికి ముందు ఉంటారన్నారు. అనంతరం రామకృష్ణకు డాక్టర్ నారాయణరావు చిత్రపటాన్ని బహుకరించారు. కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కోట్ని రామ కృష్ణ, బోడి వెంకటరావు, పొలిమేర నాయుడు, శిల్పి ప్రసాద్, మళ్ల గణేష్, బొడ్డేడ మురళీ, కర్రి గోపీ, మారి శెట్టి శంకరరావు, కోట్ని రాంబాబు, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బుద్ద కాశీ పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ పరీక్షలకు ప్రత్యేక కేటగిరీ రిజర్వేషన్ కల్పించాలి

**- నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్**

అనకాపల్లి, ప్రభాతవార్త, జూన్ 16 :

హోం గార్డులకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కానిస్టేబుల్ పరీక్షలకు ప్రత్యేక కేటగిరీ రిజర్వేషన్ కల్పించాలని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ ఈ మేరకు హోం మంత్రి అనితకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. పోలీస్ కానిస్టేబుల్ భర్తీకి సంబంధించిన పోస్టులు మొత్తం 6100 ఉండగా హోం గార్డుల కోటా కింద సివిల్ విభాగం నందు 15 శాతం, ఏపీఎస్‌పీ నందు 25 శాతం వెరశి మొత్తం 40 శాతం అనగా 1167 పోస్టులు హోం గార్డులకు కేటాయించారని అన్నారు. పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షలో కట్ ఆఫ్ మార్కులు నిర్ణయించకపోవడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తంలో 1167 పోస్టులకు గానూ 342 హోంగార్డులు మాత్రమే తదుపరి ప్రక్రియ పీఎంటీ, పీఈటీ టెస్ట్ నందు అర్హత సాధించారని అన్నారు. ఇంకా 825 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, హైకోర్టు గత ఏడాది మార్చి 2న ఇచ్చిన జీవో నంబరు 315/1999 ను పరిగణలోకి తీసుకుని తీర్పు ఇచ్చిందని అన్నారు. హోంగార్డులకు వర్తించు వెయిటేజ్ మార్కులు సుమారు 15 మించకుండా పీఎంటీ/పీఈటీ టెస్ట్ పరీక్ష యందు హైకోర్టు తీర్పును గౌరవించి మాకు న్యాయం చేయాలని కోరారు. హోం గార్డులు అందరికీ పీఎంటీ/పీఈటీ పరీక్షలకు అవకాశం కల్పించాలని కోరారు. గతేడాది జనవరి 22న కానిస్టేబుల్ రాత పరీక్షలో లోపం ఉన్న ప్రశ్నలకు గ్రేస్ మార్కులు వేసి తదుపరి పరీక్షలకు అభ్యర్ధులను అనుమతిం చాలని కోరారు. హోంగార్డులకు కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కానిస్టేబుల్ పరీక్షలకు రిజర్వేషన్ కల్పించాలని, రాష్ట్రంలో ఉన్న 16 వేల మంది హోంగార్డులకు జీతభత్యాలు పెంచి గవర్నమెంట్ పీఆర్‌సీ తో అనుసంధానం చేసి, ఆర్టీసీ తరహాలో ఏదో ఒక ప్రభుత్వ సంస్థలో విలీనం చేయాలని కోరారు.

## భీమిలికి లక్ష్మణరేఖగా ఉంటా

విశాఖపట్నం, జూన్ 16, ప్రభాతవార్త

భీమిలి అభివృద్ధికే కాదు.. నా వాళ్లకు ఏ సమస్య వచ్చినా ... లక్ష్మణరేఖలా నిలబడతానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత విజయోత్సవ సభను భీమిలి మండలం అన్నవరం గ్రామం నుంచి ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ తాను ముందు నుంచి అడుగుతున్న విధంగా రాష్ట్రం మొత్తం రీసౌండ్ ఇచ్చేలా 92,401ఓట్ల మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. తిరుగులేని విజయాన్ని భీమిలి ప్రజలకు అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. గత అయిదేళ్లుగా పార్టీ కార్యకర్తలు ఎన్ని కష్టాలు పడ్డారో తనకు తెలుసునని మేం టిడిపి కార్యకర్తలమని కాలర్ ఏగరేసుకుని తిరగండని అన్నారు. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని ప్రకటించారు. గంటా రవితేజ, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి ఎ ఎన్ రాజు, బీజేపీ భీమిలి ఇంచార్జి రామానాయుడు లక్ష్మణ్ పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పీ టాస్‌ని ఆవిష్కరించిన రాహుల్‌ద్రావిడ్

జగదాంబ, జూన్ 16, ప్రభాతవార్త

సన్‌ఫీస్ట్ ఇప్పీ తమ ఇన్‌స్టాగ్రామ్‌లో తమ తాజా ప్రచారం ఇప్పీ టాస్ గురించి వెల్లడించింది. ప్రచారం గురించి ఐటిసి లిమిటెడ్ స్నాక్స్, నూడల్స్, పాస్తీ, ఫుడ్ బిజినెస్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కవితా చతుర్వేది మాట్లాడుతూ సన్‌ఫీస్ట్ ఇప్పీ సన్‌ఫీస్ట్ నుండి ప్రముఖ ఇన్‌స్టంట్ నూడిల్ అండ్ పాస్తా బ్రాండ్, దేశంలో ఎక్కువ మంది ఇష్టపడే క్రికెటర్లు రాహుల్‌ద్రవిడ్, జస్ప్రీత్‌బుమ్రా సూర్యకుమార్ యాదవ్‌లతో తీర్చిదిద్దిన సరికొత్త ప్రచారంతో ఇది తిరిగి వచ్చిందన్నారు. ఈ వినోదభరితమైన ప్రచారంతో క్రికెట్ ఉత్సాహం తారాస్థాయి చేరుకుందన్నారు. జస్ప్రీత్ బుమ్రా,సూర్యకుమార్ యాదవ్ తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్‌లో 'ది టాస్' గురించి పంచుకున్న పోస్ట్‌ల వెనుక రహస్యం తెలుసుకో వాలనే ఆసక్తితో ఇప్పటి వరకు ఇంటర్నెట్‌లో ఆసక్తి నెలకొందన్నారు. ఈ నూతన ప్రచారంలోరా హుల్‌ద్రావిడ్ ప్రారంభించారన్నారు.

## పేదవాడి ఇంటి కంటే మీ ప్యాలెస్‌లో బాత్రూం సైజ్ పెద్దది

విశాఖపట్నం, జూన్ 16, ప్రభాతవార్త



ప్రజల ఆస్తులను మనం కేవలం కష్టోడియన్లం అనే వాస్తవాన్ని గ్రహించనంత వరకు ఏ రాజకీయ పార్టీ ప్రజలను చేరువ కాలేదు. అవసరం ఉన్న చోట పనులు చేపట్టకపోవడం ఎంత బాధ్యతా రహిత్యమో అవసరం ఉన్న చోట వందల కోట్లు దుబారా కూడా అంతే బాధ్యతా రాహిత్యం పేదవాడికి మీరు కట్టించిన ఇంటి విస్తీర్ణం కంటే మీ ప్యాలెస్‌లో బాత్రూం సైజు పెద్దది మీ నాయకుడు జగన్మో హన్‌రెడ్డికి తన నివాసం కోసం విశాఖలో 10 ఎకరాలు 450 కోట్లు కావాల్సి వచ్చింది. దీని కోసం వందల మంది స్థానికులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ మంచి ఆదాయాన్ని తీసుకువస్తున్న హరిత రిసార్ట్స్‌ను వారం రోజుల్లో నేలమట్టం చేశారు. అసలేం కడుతున్నారో చెప్పకుండా ఎందుకు గోప్యత పాటించాల్సి వచ్చింది చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ రుసికొండ వస్తే ఎందుకు అడ్డుకున్నారు. రూ. 91 కోట్లతో ఫైవ్ స్టార్ హోటల్ కడుతున్నామని ప్రకటించారు తీరా చూస్తే కట్టడాలు కూల్చడానికి మట్టి తవ్వకానికే రూ. 95 కోట్లు ఖర్చు చేశామని లెక్క రాశారు. రూ. 95 కోట్ల నిర్మాణ వ్యయాన్ని కూడా చివరకు 460 కోట్లకు ఎలా పెంచేశారు? ఇవన్నీ దాచేసి సిగ్గు లేకుండా ట్వీట్లు పెడుతున్నారు.

**వీఐపీల విడిది కోసం వివాదాస్పద భవనమే కావాలా?**

విశాఖపట్నానికి అనేకసార్లు రాష్ట్రపతులు, ప్రధానులు గవర్నర్లు వచ్చారు. వారి హోదాకు తగ్గ విడిది ఏర్పాట్లు జరిగాయి వారికోసమే వివాదాస్పదమైన రుషికొండ భవన నిర్మాణమని చెప్పడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం రాష్ట్రాన్ని సొంత జాగీరులా భావించి ఏం కడుతున్నారో కూడా ఎవరికీ తెలీకుండా వందలకోట్ల జనం సొమ్ముతో అవసరంలేని భవనం కట్టిన మీది పైత్యం ప్రజల డబ్బుతో కట్టిన భవనాన్ని ప్రజలకు చూపించిన మాది పైత్యం కాదు పారదర్శకత మీరు పారదర్శకత లేని పాలన చేశారు కాబట్టే ప్రజలు మిమ్మల్ని మీ పార్టీని పాతరేసి సమాధి చేశారు. మీ పైత్యపు ప్రేలాపనల కారణం గానే విశాఖపట్నం ప్రజలు మీ వైఎస్ఆర్‌సిపిని ఛీకొట్టారు. అయినా సిగ్గు రాలేదు. విశాఖపట్నంలో అత్యవసరంగా చెయా ల్సిన ప్రజా సమస్యలను గాలికి వదిలేసి యుద్ధ ప్రాతిపదికన రుషికొండ భవనాన్ని నిర్మించడం ఈ అయిదేళ్లలో విశాఖకు మీరు చేసిన ఘణ కార్యంగా భావించాలా? ఆ డబ్బుతో పేదలకు పనికొచ్చే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయవచ్చు మీరు సాగించిన దాష్టీకాలను కూడా గొప్పగా చెప్పుకోవాలని చూస్తే 2024 ఎన్నికల్లో మిస్ అయిన సింగిల్ డిజిట్ 2029 ఎన్నికల్లో ఖాయమవుతుంది.

## మాజీ సీఎస్
## జవహర్ రెడ్డిపై పూర్తిస్థాయి దర్యాప్తు

విశాఖపట్నం, జూన్ 16, ప్రభాతవార్త

పూర్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జవహర్ రెడ్డిపై చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.తన పదవి కాలం సమయంలో తన హోదాను జగన్ దందా సామ్రాజ్య విధానాన్ని అడ్డంపెట్టుకొని అడ్డగోలుగా చేపట్టిన భూదందాలు జరిపిన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు వర్గం ఆచూకి తీయడం మొదలు పెట్టింది బినామీల పేరుతో డి పట్టాభూముల కొనుగోళ్లపై టీడీపీ ఆరాతీసి వాస్తవ వివరాలు పూర్తిగా బయటకు లాగితే జవహర్ రెడ్డి నడిపిన దందా వ్యవహారాన్ని బయట పెట్టి జగన్ మొత్తం కథు తీగ లాగి వెనుక ఉన్న డొంకంతా కదిలించి కథ క్లోజ్ చేస్తామని అంటున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో జవహర్‌రెడ్డి బినామీలు విశాఖ పరిసరాల్లో జరిపిన భూముల లావాదేవీల వ్యవహారాన్ని మొత్తం బయట పెట్టడంలో తెలుగుదేశం నేతలు దృష్టిసారించారు. డి.పట్టాదారులతో ఒప్పందాలు కుదుర్చుకుని ఆ తరువాత ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్లు జారీ చేయించుకున్నభూముల వివరాలు సేకరించే పనిలో పడ్డారు. విశాఖ పరిసరాల్లో గడిచిన ఐదేళ్లలో వైసీపీ నేతల సాగించిన భూ దందాపై విచారణ చేపడతామని ఎన్నికల ముందు టీడీపీ నేతలు ప్రకటించారు ఆయన బినామీలుగా ప్రచారం జరుగుతున్న త్రిలోక్, సుభాష్ లు రైతులతో ఒప్పందాలు చేసుకుని ఎకరాకు రెండు లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు అడ్వాన్స్ ఇచ్చారు. గత ఏడాది డిసెంబర్ 18న డి.పట్టా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి జీవో 596విడుదలైంది ఆ తరువాత కొద్దిరోజులకే జిల్లా అధికార యంత్రాంగం ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్లు మంజూరు చేయడం మొదలైట్టింది. దాంతో బినామాలు ఒక్కొక్క గ్రామంలో రైతుల నుంచి రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు జిల్లాలో 700 ఎకరాలకు ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్లు జారీచేశామని కలెక్టర్ మల్లికార్జున ప్రకటించారు. కూడా ఇలా అనుమతులు వచ్చిన భూముల్లో మెజారిటీ వాటా త్రిలోక్ సుభాష్ కొనుగోలు చేశారు గండిగుండం రామవరం, మామిడిలోవ, శొంఠ్యాం, డిజాల, అన్నవరం, నేరేళ్లవలస, తదితర గ్రామాల్లో జవహర్‌రెడ్డి బినామీలు భూములు కొనగోలు చేసి ఇప్పుడు పెద్ద ఎత్తున అంచనాలకు మించి అర్జించేసే పనిలో ఉన్నారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ శ్రేణులు దీనిపై ఒక నివేదిక రూపొందించి తమ అధినేత చంద్రబాబు నాయుడుకు అందజేయాలని నిర్ణయించాయి. వైసీపీ ఓటమి పాలై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి దీర్ఘకాలిక సెలవులో వెళ్లినా త్రిలోక్ సుభాష్ లు మాత్రం ఆనందపురం భిమిలి పద్మనాభం, మండడాలల్లో అడ్వాన్స్‌లు ఇచ్చి అగ్రిమెంట్లు చేసుకున్న రైతులను కలిసి రిజిస్ట్రేషన్లు చేయాల్సిందిగా ఒత్తిడి తీసుకువస్తున్నట్లు అందిన సమాచారం ఆధారంగా బినామీ భూదందా వ్యవహారాన్ని బయట పెట్టే కూపీ లాగి అసలు వ్యవహారాన్ని తెరమీదకు తేనున్నట్లుగా తెలిసింది. కొత్త ప్రభుత్వంలో అధికారుల బదిలీలు జరిగేలోగా రిజిస్ట్రార్లను కోరుతున్నారు. ఇప్పటివరకు జవహర్‌రెడ్డి కనుసన్నలలో పనిచేసి సబ్ రిజిస్ట్రార్లు ఇకపై కూడా అలాగే నడుచుకుంటారా లేక పద్ధతి మార్చుకుంటారా? అనేది చూడాలి, వీళ్ళు ఎలా నడచుకున్నా జవహర్‌రెడ్డి ప్రమేయంతో జరిగిన మొత్తం భూ దందా వ్యవహారాన్ని తెలరమీదకు తెచ్చి జవహర్‌రెడ్డి నీ జగన్‌రెడ్డి కధలను కొలిక్కి తెచ్చి బుక్ చేయాలనే ప్రయత్నం వర్కవుట్ అయ్యేలాగనే ఉందని టీడీపీ శ్రేణులు అంటున్నాయి.

## హక్కుల ఉల్లంఘనలపై కౌన్సిల్ ప్రతినిధులు దృష్టిపెట్టాలి

**ఉపకులపతి ప్రొఫెసర్ వై.సత్యనారాయణ**




జగదాంబ, జూన్ 16, ప్రభాతవార్త

గ్రామాల్లో కుల వివక్ష మహిళల పట్ల వివక్ష అంశాలలో హక్కుల రక్షణ దారు లు దృష్టిపెట్టాలని దామోదరం సంజీవ య్య నేషనల్ యూనివర్శిటీ ప్రధమ ఉపకులపతి ప్రొఫెసర్ వై.సత్యనారా యణపేర్కొన్నారు. ఆదివారంఉదయం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో మానవహక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక కార్యదర్శిమంత్రి శ్యాంప్ర సాద్ అధ్యక్షతన మానవ హక్కులపై రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడు తూ ఇప్పటికీ గ్రామాల్లో హక్కుల ఉల్లంఘన జరుగుతుందని, సమాన న్యాయం జరిగినప్పుడేహక్కులు పరిరక్షించబడతాయన్నారు. సభాధ్యక్షతవహించిన కౌన్సిల్ కార్యదర్శి మంత్రిశ్యాంప్రసాద్ మాట్లాడుతూ తమ సభ్యులంంతా చట్టాలపట్ల హక్కులపట్ల అవగాహన కల్పించుకుని సమాజంలో ఉల్లంఘనలను గుర్తిస్తూ జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఎప్పటికప్పుడు ఫిర్యాదు చేయాలని తెలిపారు.మానవ హక్కుల పత్రిక ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ అఢిషనల్ఎస్పీ ఎస్.దివాకర్, వైజాగ్‌ఫిల్మ్‌సొసైటీ కార్యదర్శి నరవప్రకాశరావు, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి,విశాఖ బార్ అసోపియేషన్ అధ్యక్షులు బెవరసత్యనారాయణతదితరులు షార్ట్ ఫిలిమ్స్ తిలకించి సమీక్ష చేసారు. ప్రదర్శించిన మూడు ఫిల్మ్‌లు బహుమతులు పొందాయన్నారు. కార్యక్రమ ంలో కౌన్సిల్ ప్రతినిధులు విఎన్ మూర్తి, సాగర్‌అప్పారావు, అబ్దుల్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా యుపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష

విశాఖపట్నం, జూన్ 16, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా కేంద్రంగా ఆదివారం నిర్వహించిన యుపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష ప్రశా ంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా 26కేంద్రాల్లో పరీక్ష జరగ్గా సంబందిత ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున పర్యవేక్షించారు. ఈ క్రమంలో కృష్ణా కాలేజీ, ఎంవీపీ కాలనీలోని గాయిత్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు అక్కడ పరిస్దితులను గమనించారు మొత్తం 9,735 మంది దరఖాస్తు చేసుకోగా ఆదివారం జరిగిన ప్రిలిమినరీ పరీక్షకు 4,677 మంది అభ్యర్ధులు హాజరయ్యారు జిల్లా రెవెన్యూ అధికారి లైజన్ అధికారులు ఇతర అధికారులు పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# విశాఖలో మేక్ మై ట్రిప్ సంస్థ ఏర్పాటు భేష్

## ఆఫ్‌లైన్ విధానంలో కూడా బుకింగ్స్ - పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

విశాఖపట్నం, జూన్ 16, ప్రభాతవార్త




ప్రముఖ టూరిజం యాప్ మేక్ మై ట్రిప్ ఆధునాతన స్టోర్ ప్రారంభించారు. ఈమేరకు రామ్‌నగర్ లయన్స్ క్లబ్ దగ్గర గల వుడా కాంప్లెక్స్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంస్థ కార్యాలయాన్ని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చేతులమీదుగా ఆదివారం ప్రారంభం అయ్యింది. ఏపీ టూరిజం డెవలప్మెంట్‌లో భాగంగా నూతన ట్రావెల్ ప్యాకేజీలు విదేశీ పర్యటనల సమాచారం గురించి ఆయన మాట్లాడుతు విశాఖకు ఇది కొత్త సౌకర్యం వచ్చింది. మేక్ మై ట్రిప్ ద్వారా విశాఖ ప్రజలు ఆన్లైన్‌తో పాటుగా ఇప్పుడు ఆఫ్ లైన్ విధానంలో కూడా టూర్స్ బుకింగ్ చేసుకునే సౌలభ్యం వుందన్నారు. ఉత్తరాంధ్ర ఆరు జిల్లాలు ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు ప్రాంతీయ కార్యాలయం విశాఖలో ఏర్పాటు చేయడం విశేషం అన్నారు. విశాఖలో జరిగిన సమ్మిట్స్ ద్వారా విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి అన్నారు. పర్యాటకులు కు విశాఖ ఎంతో అనుకూలం అన్నారు. విశాఖ దేశంలోనే 9వ సంపన్న నగరం భోగాపురం వద్ద అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు రానుంది అని పేర్కొన్నారు. ఈసంస్థ కార్యాకలాపాలు విజయవంతం అవ్వాలని ఆయన అకాంక్షించారు. పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మేక్ మై ట్రిప్ సంస్థ ఎంతో ప్రాచుర్యం గల సంస్థ అని గుర్తు చేశారు. ఆఫ్ లైన్ విధానంలో కూడా బుకింగ్స్ కోసం విశాఖలో కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. టూరిజం బాగా అభివృద్ధి చెందిన తరుణంలో ఎంతయినా అవసరం. మేనేజింగ డైరెక్టర్ సతీష్ ఆకార్ మాట్లాడుతూ విశాఖలో కార్యకలాపాలు నిర్వహించే అవకాశం రావడం తమ అదృష్ణం అన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ విమాన సర్వీసులు కోసం హైదరాబాద్ చెన్నై, బెంగళూరు వెల్లాల్సి వస్తుంది. ఇక నుంచి త్వరలో భోగాపురం ఎయిర్‌పోర్టు ద్వారా విదేశాలకు హాలిడే ప్యాకేజీ టూర్స్ బుకింగ్ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ మనీష్ భారతి, మేక్ మై ట్రిప్ అధికారి వైభవ్, విశాఖ బ్రాంచ్ మేనేజర్ బబిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అనితమ్మను సత్కరించిన పంచాయితీ రాజ్ ఉద్యోగులు

నక్కపల్లి, జూన్ 16, ప్రభాతవార్త



రాష్ట్ర హోం శాఖ మంత్రిగా పాయకరావుపేట నియోజకవర్గ ఒకు చెందిన శాసనసభ్యురాలు వంగలపూడి అనితకు పదవి రావడంపట్ల సంతోషం వ్యక్తం చేసిన పంచాయితీరాజ్ ఉమ్మడి విశాఖ జిల్లా మినిస్ట్రీరియల్ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో శనివారం రాత్రి మర్యాదపూర్వకంగా ఆమెను క్యాంప్ ఆఫీస్ వద్ద కలిసి ఘనంగా సత్కరించారు. పాయకరావుపేట నియోజకవర్గం ఇటువంటి గొప్ప అవకాశం దొరకడంచాలా ఆనందంగా ఉందని గర్వంగా కూడా ఉందని సీతారామారాజు ఎండిఓ వి.శ్రీనివాసరావులు అన్నారు. ఆయనతోపాటు ఎండిఓ వి శ్రీనివాసరావు ఈవోపిఆర్‌డి సత్యనారాయణ పంచాయితీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్ మజ్జి శ్రీనివాసరావులు ఉన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు

## టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్

విశాఖపట్నం, జూన్16, ప్రభాతవార్త



త్యాగనిరతి, శాంతిజీవనం, ప్రేమ, పరమత సహనానికి ప్రతీకైన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీమణులకు తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నజీర్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగ జరుపుకుంటారన్నారు. అల్లాదయతో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొలువుదీరారని రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు. ముస్లిం సోదరులందరూ భక్తి శ్రద్దలతో ఆనందంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని నజీర్ ఆకాంక్షించారు.

# సబ్‌మెరైన్ కోర్సు ట్రైనీలకు అవుట్‌బౌండ్ వ్యాయామం

విశాఖపట్నం,జూన్16 ప్రభాతవార్త




ఐఎన్ఎస్ శాతవాహన బేసిక్ సబ్‌మెరైన్ కోర్సులో ఉన్న వారికి ఈ నెల 14 నుండి 16 వరకు అవుట్‌బౌండ్ వ్యాయామం చేయించారు. అధికారులు ,నావికుల కోసం ఉత్తేజరమైన అవుట్‌బౌండ్ వ్యాయాం (ఓబీజీ) నిర్వహించారు. పాల్గొనవారు జోష్‌రన్, టెంట్ పిచింగ్, రూట్ మార్చ్‌లు టగ్‌ఆఫ్‌వార్ వంటి కార్యక్రమాలలో నిగ్నమైయ్యారు. ఓబీఈ శక్తివంతమైన క్యాంప్‌ఫైర్ బహుమతి పంపిణీ కార్యక్రమంలో ముగిసింది. ఈస్ట్ సీఎం డీఈ ఎల్ఎమ్ ఫెర్నాండెజ్ ముఖ్య అతిధిగా జట్టు నిర్మాణం, స్నేహం, ఎస్ప్రిట్-డీ-కార్ప్స్‌ను ప్రోత్స హించడంలో ఓబీఈ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

# నేడు బక్రీద్ పండుగ

విశాఖపట్నం,జూన్16 ప్రభాతవార్త

ఇస్లాం మత విశ్వసాల ప్రకారం బక్రీద్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. త్యాగానికి ప్రతీకగా ముస్లీంలందరూ ఈద్‌ఉల్‌ఆధ్రా అనే పండుగను బక్రీద్ పేరిట జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్ తర్వాత అతి పెద్ద పండుగ బక్రీద్. బ క్రీద్ అంటే బకర్‌ఈద్ అని అర్థం. బకర్ అంటే మూగజీవి ఈద్ అంటే పండుగ అని అర్థం. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం జిల్హిజా మాసంలో ముస్లీంలు వలసలు ఎక్కువగా వెళ్తారు. హి జ్రి అంటే వలస వెళ్లడం అని అర్థం. ముస్లిలందరూ తమ జీవిత కాలంలో ఒక్క సారైన హజ్‌యాత్ర చేయాలని కోరుకుంటారు. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం జీవితకాంలో ఒక్క సారైన హజ్‌యాత్ర చేయాలనే నియమం ఉంది. అది కూడా కష్టబడి సంపాదించిన సోమ్ముతో ఎటువంటి స్వార్ధపూరిత ఆలోచనలు లేకుండా రాగద్వేషాలను వదిలేసి మానవతను వ్యాప్తి చేయలన్నానే బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఇదే సమయంలో ఖుర్బానీ ఇస్తారు అందువలనే ఈదుల్ ఖుర్బానీ అని కూడా పిలుస్తారు.

# వివేకానంద సంస్థలో శంకర్ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్యశిబిరం

జగదాంబ, జూన్ 16, ప్రభాతవార్త

శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మూడుసార్లు ఈ ఉచిత కంఇ వైద్య శిబిరాలను నిర్వహిస్తుంటారు. దీనిలో భాగంగా ఈ వైద్యశిబిరంలోసుమారు 500 మంది పాల్గొన్నారు. కంటి ఆపరేషన్లుకు 50 మంది ఎన్నికయ్యారు. వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. ఈ వైద్య శిబిరానికి సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ జహీర్ అహ్మద్ విచ్చేసిపేషెంట్లను వైద్యపరీక్షలుచేసి ఉచితంగా మందులు అందచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ, చాంఇని,శాంతి, సౌజన్య, లతా, క్యాంపు కో ఆర్డినేటర్ వై.రాజు, సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు,సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

ఎన్ఎడి, వేపగుంట, పెందుర్తి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 17-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016


# హోం మంత్రి అనితను సత్కరించిన బోడపాటి

నక్కపల్లి, జూన్ 16, ప్రభాతవార్త



రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత జనసేన రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు ఘనంగా సత్కరించారు. పాయకరావుపేట నియోజకవర్గానికి ఇంత ప్రాధాన్యత మీ ద్వారా కలవడం మా అందరి అదృష్టం అనితమ్మతో బోడుపాటి అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు కురందాసు అప్పలరాజు, పాము గణేశ్వరరావు, పిక్కి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హోంమంత్రి అనితమ్మను సత్కరించిన ప్రముఖులు

నక్కపల్లి, జూన్ 16, ప్రభాతవార్త

హోంమంత్రి వంగలపూడి అనిత విశాఖపట్నంకు చెందిన పలువురు ప్రము ఖులు ఆదివారం కలిసి ఘనంగా సత్కరిం చారు. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన మహి ళకు హోంమంత్రి రావడం ఎంతో సంతోషంగా ఉందని మీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని ఆశ ఉందని ప్రముఖులు వాసు దాసరి శ్రీనివాసరావు గోగుల రామారావు, దొరబాబు, లెక్కల నాయుడు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.అనితను అభినందిస్తూ ప్రముఖ పారిశ్రామికవేత్తలు గోగుల రామారావు, ఉత్తరాంధ్ర హెచ్చరీస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ వేచలపు దొరబాబు, లెక్కలనాయుడు బాబు, రొంగలి సూర్యనారాయణ, బిక్కిన శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.

# అనితకు గౌరవ వందనం సమర్పించిన పోలీసులు

నక్కపల్లి, జూన్ 16, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రిగా వంగలపూడి అనితకు పదవి లభించడం పట్ల మొట్ట మొదటిగా పాయకరావుపేట నియోజక వర్గం నక్కపల్లి క్రిష్ లేఔట్ వద్ద ఉన్న క్యాంప్ ఆఫీస్ వద్ద పోలీసులు ఆమెకు గౌరవ వందనం ఇచ్చారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అత్య ంత ప్రాధాన్యత ఇవ్వనున్నానని రాష్ట్రంలో ఎక్కడ ఎటు వంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీసులు ఆయా ప్రాంతా ల్లో ఒక కన్నేసి ఉంచాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యం ఉండవద్దని ఈ సందర్భంగా వారికి సూచించారు.

# తల్లిదండ్రులు ఆడపిల్లల ఆరోగ్యల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

నక్కపల్లి, జూన్ 16, ప్రభాతవార్త




తుని రోటరీ క్లబ్ రోట్రాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో శర్మ మాస్టారు ఆశీస్సులతో దొంకాడ గ్రామంలో నేటి సమాజంలో ఆడపిల్లలు మహిళలు అనే అంశంపై మోటివేషనల్ ట్రైనర్ సుమచే సెమినార్ ఆడపిల్లలు ఆరో గ్యం అంశంపై డాక్టర్ హరి మాట్లాడడం జరిగింది. ఆడపిల్లలు మహిళలు ప్రస్తుత సమాజంలో ఎలా ఉండాలి అనే అంశంపై చక్కని వివరణలతో సుమ సూచించారు. ఆడపిల్లల ఆరోగ్యం పట్ల చక్కని సూచనలు డాక్టర్ హరి ఇవ్వడం తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆడపిల్లలకు శానిటరీ ప్యాడ్స్ ఇవ్వడం జరిగింది. రోటరీ కార్యదర్శి కె కిషోర్ రెడ్డి, ఎన్ వీర్రాజు, డా. పి ప్రసాద్, ఎం వివేకానంద్ పొన్నాడ శ్రీనివాస్ కృష్ణ రమేష్, శ్రీనివాస్ సీత శ్యామల హర్శిషత, కావ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# వేగవంతంగా బ్రిడ్జి పనులు పూర్తి చేస్తాం

## ఎంపీ సీఎం రమేష్ వెల్లడి

కోటవురట్ల, జూన్ 16, ప్రభాతవార్త



కోటవుర్టల మండలంలోని జల్లూరు బ్రిడ్జి నిర్మాణం మధ్యలో పనులు నిలిచిపోవడంతో విజయం సాధించిన మరుక్షణం అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు బ్రిడ్జి ఎందుకు నిలిచిపోయింది గతంలో వచ్చిన నిధులు పరిస్థితి ఏంటి అనేది ఇంజనీరింగ్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. స్పందించిన ఆయన త్వరతగతిన బ్రిడ్జి పనులు పూర్తి చేయమని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు ఆయనతోపాటు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు సర్పంచ్ లాలం పద్మావతి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట జనసేన పార్టీ ఇంచార్జి గెడ్డం బుజ్జి, మండల పార్టీ మండల శాఖ అధ్యక్షులు శ్రీను, గొట్టిపాడు బాబ్జితో పాటు పలువురు ఉన్నారు.

# హోంమంత్రి అనితను సత్కరించిన కల్లేపల్లి కుటుంబీకులు





నక్కపల్లి, జూన్ 16, ప్రభాతవార్త

రాష్ట్ర హోం శాఖమంత్రిగా పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ఎంపికై చరిత్ర సృష్టించిన వంగలపూడి అనితను మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు కుటుంబీకులు ఘనంగా సత్కరి ంచారు. ఆదివారం నక్కపల్లిలో ఉన్న మంత్రి క్యాంప్ ఆఫీసులో ఆమెను మర్యాదపూర్వ కంగా కలిసి ఆశీస్సులు అందజేశారు. నా 74ఏళ్ల చరిత్రలో నీతో రికార్డు పాయకరావుపేట కు దక్కినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన ఆమెను ఆసురిస్తూ అన్నారు. మీ ఆధ్వర్యంలో మంచి జరాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఆయనతోపాటు కుటుంబీకులు కల్లేపల్లి చంద్రావతి, లతతో పాటు సోదరుడు కల్లేపల్లి సుబ్బరాజు, వెంకటపతి రాజు, ఆయినంపూడి రవి, శ్రీను, రాజు, కల్లేపల్లి వరహాల రాజు, రాము రాజు, అయినంపూడి అప్పలరాజు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.




హోం మంత్రి వంగలపూడి అనిత పలువురు ముస్లిం ఉద్యోగులు మర్యాద పూర్వకంగా పదవి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నక్కపల్లి సబ్ రిజిస్టర్ గౌసి జిలాని బేగంతో పాటు పలువురు ఉన్నారు. ( నక్కపల్లి, ప్రభాతవార్త )

# 'మృదుమధురం'గా సాగిన సినీ సంగీత విభావరి

జగదాంబ, జూన్ 16, ప్రభాతవార్త



డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రం లో విజయనగరానికిచెందిన మ్యూజిక్ స్క్వాడ్ సరిగమప వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అంద రినీ ఆకట్టుకుంది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం విరాజశేఖర్ హాజై మాట్లాడుతూ సాం స్కృతిక సంస్తలను నెలకొల్పి తద్వారా ఎన్నో ప్రయాసలతో సినీ సంగీత కార్య క్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. వర్ధమాన గాయకులు పి.రాంబాబు పూర్ణిమ లలతోకలిసి సిహెచ్‌వి సత్యనారాయణ,శైలజమీరజ్,భాగ్యలక్ష్మి, పుండరీకుమార్, రామరాజుకందర్పరాధ తదిరులు పాల్గొని వివిధ చలనచిత్రాల్లోని మధుర గీతాలను శ్రావ్యంగా ఆలపించారు. లక్ష్మిస్వరూప వ్యాఖ్యాతగా వ్యవహరించారు.కొణతాలరాజు, చెన్నాతిరుమలరావు, జెఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

# సంకీర్తనలతో దైవానుగ్రహం లభిస్తుంది



జగదాంబ, జూన్ 16, ప్రభాతవార్త

నగర పరిధి డాక్టర్స్ కాలనీలో గల గాయత్రి టవర్స్‌లో శ్రీకుసుమహ రనాథ ఆశ్రమ కమిటి ఆధ్వర్యంలో భగవన్నామ ప్రచారంలో భాగంగా భక్తి సంకీర్తన గానం జరిగింది. ఈకా ర్యక్రమాన్ని పి.సూర్యకుమారిశాస్త్రి దంపతులు జ్యోతి వెలిగించి ప్రారం భించారు. కలకత్తాప్రసాద్, కామేశ్వ రి, ఎం.వెంకటరాశేఖర్, కుసుమ, కృష్ణప్రియ, నానికృష్ణ, శ్రీకుసుమహరనాథ సంకీర్తనలు, షోడసాక్షరినామం, భక్తిగీతాలు సామూహికంగా బృందగానంతో అందరిని అలరించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ మాట్లాడుతూ భగవన్నామ సంకీర్తనతో దైవానుగ్రహంలభిస్తుందన్నారు. శ్రీకుసుమహరనాథ ఆశ్రమకా ర్యదరిశ ఆర్‌విఎస్‌రమేష్ సంయుక్త కార్యదర్శి కె.మంగరాజు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేడు వీరాంజనేయ స్వామి ఆలయ 39వ వార్షికోత్సవం

జగదాంబ, జూన్ 16, ప్రభాతవార్త



పెందుర్తిలోని పాత ప్రభుత్వాసుపత్రి వద్దనున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయ 39వ వార్సికోత్సవం సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయధర్మకర్త బుద్దశివాజీ మాట్లాడుతూ 17వ తేదీ సోమవారం ఉదయం5 గంటల నుంచిస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేరోజు ఉదయం 11.30 గంటల నుంచి మహాఅన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామస్తులంతా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగసుందరంగా అలంకరించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి కోరిన కోర్కెలు తీర్చే స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ధర్మకర్త బుద్దశివాజీ కోరారు.

# ఎమ్మెల్యే వెలగపూడి ఆశీస్సులు పొందిన స్విమ్మర్ గ్రంథ రవితేజ

జగదాంబ, జూన్ 16, ప్రభాతవార్త



మాస్టర్స్ ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ అసోసియేషన్ ద్వారా ఇప్పటి వరకు ఒకటి నుంచి 100 పైగా పోటీల్లో పాల్గొని చాలా వరకు సిల్వర్, గోల్డ్‌మెడల్‌సాధించిన అంత ర్జాతీయ స్విమ్మర్‌గా నిలిచిపోయిన గ్రంథ రవితేజ చాలా వరకు ఎపి నుంచి పాల్గొని మంచి పతకాలను సాధిస్తున్నారు. వీటిలో చాలా వరకు విశాఖనుంచి పతకాలు అందుకున్నారు. ఆంధ్రతో పోల్చుకుంటే సమానమైన పథకాలు సాధిస్తూ సామాన్యవిజయం పొందారు.రవితేజ కెరియర్ 2020 నుంచి మొదలుపెట్టి రెండువేల 24 వరకు చాలా నథకాలను పొందారు. ఈ సందర్భంగా ఆదివారం తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆశీస్సులు ఆదివారం పొందారు. ఈ సందర్భంగా విశాఖ తెలుగుదేశంపార్టీ ఉపాధ్యఓఉడు బైరెడ్డిపోతన్న రెడ్డి రవితేజకు అభినందనలు తెలిపారు.

# వివేకానంద సంస్థలో ఘనంగా ఫాదర్స్‌డే వేడుకలు



జగదాంబ, జూన్ 16, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానం ద సంస్థ ఆధ్వర్యంలో ఫాదర్స్ డేను ఘనంగా నిర్వహించారు. వివేకా నంద సంస్థ అనాధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న తండ్రులను సిహెచ్‌సూర్య నారాయణ, నాగేశ్వరావును వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్ శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మనకు జీవితాన్నిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలని, ఫాదర్స్‌డే సందర్భంగా తండ్రులకు సన్మానం చేయడం, నా అధృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎంతో మంది తల్లిదండ్రులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి భరోసాగా నిలబడ్డసంస్థ వారిని, సంస్థ సభ్యులను అభినందించారు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థసభ్యులు అప్పలకొండ, సోవబాబు, సంస్థ మహిళా సభ్యులు ఉమాదేవి, రాణి, రత్న, సుజాత, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలకు తిలోదకాలు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. రుషికొండ బీచ్ రోడ్డుకు ఆనుకుని విలువైన ప్రభుత్వభూమిని ఆక్రమించి వాటికి జిరాయితీ సర్వేనెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేసి ఆ భూమిలో వ్యాపార కూడళ్ళు ఏర్పాటు చేసి కోట్లలో దందా నడుపుతున్న వైనం ఒకటి బయటపడింది. ఎన్నో ఏళుళగా ప్రభుత్వ భూమిగా ఉన్న సర్వేనెంబర్ 58ని ప్రభుత్వ భూమికి వేసి కబ్జాబాబులు డాబు వలకపోస్తున్నారు. కనకయ్య దొర అనే వ్యక్తి తన స్వాధీనంలో ఉన్న ఈ భూమిని ప్రభుత్వానికి అప్పగించారు. కొంత భూమిని ప్రభుత్వం మెరైన్ పోలీస్‌స్టేషన్‌కు కేటాయించి పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయగా మిగిలిన భూమి బీచ్‌రోడ్డుకు ఆనుకుని ఎన్నో ఏళుళగా ఖాళీగా ఉండేది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ భూమిపై కన్నుపడింది. కొంత మంది స్థానిక నేతలు ప్రమేయంతో ఈ భూమికి పక్క సర్వేనెంబర్ వేసి డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసినట్టు తెలుస్తుంది. రుషికొండ ప్రైమ్ లొకేషన్‌లో ఉండటంతో ఈ భూమిలో వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేసి లక్షలాది రూపాయలు కబ్జాబాబులు ఆర్జిస్తున్నారు. సొమ్ము ఒకరిది-సోకు ఒకరిది అన్న చందాన రుషికొండలో పరిస్థితి నెలకొంది. పేరుకు ప్రభుత్వభూమి అయినా ప్రైవేట్ వ్యక్తులు ఆ భూములనపై లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. కొత్త ప్రభుత్వం పైభూమిపై సమగ్ర సర్వేనిర్వహించి ప్రభుత్వ భూమిని స్వాధీనంచేసుకుని కబ్జాకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తీరప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## వృద్ధురాలి పెన్షన్ నల్గొండ ఖాతాలో జమ

సాలూరు, జూన్ 16, ప్రభాతవార్త



సాలూరు పట్టణానికి చెందిన గొట్టాపు సత్యవతి వృద్ధాప్యత పింఛన్ నెల నెల వాలంటీర్ ద్వారా అందుకుని ఆ వచ్చిన డబ్బులతో జీవనం సాగించేది. కాకపోతే ఎలక్షన్ కోడ్ సందర్భంగా ప్రభుత్వం వృద్ధుల వారి వారి బ్యాంకు ఖాతాలలో నెల నెల వేయడం జరిగింది. మొదటి నెల బ్యాంకు ఖాతాలో పెన్షన్ పడకపోవడంతో అధికారులను సచివాలయ సిబ్బందిని కలవడం జరిగింది. గత నెల ఆమెకు రావాల్సిన పింఛన్ వివరాలు ఆన్‌లైన్ పరిశీలించగా అప్పుడు అసలు విషయం తెలిసింది. ఎవరు చేసిన పాపమో గాని వృద్ధురాలిపై ఆధార్ సంఖ్య తెలంగాణలోని నల్గొండ ప్రాంతానికి చెందిన బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయడంతో అక్కడి ఖాతాలో పింఛన్ నగదు జమైనట్లుగా గుర్తించారు. దీంతో ఆమె లబోదిబో మంటూ జిలాన అధికారులు, పట్టణ మున్సిపల్ అధికారులను కలిసి తన గోడును చెప్పుకున్న ఏవో కాకమ్మ కథలు చెప్పి ఇంతవరకు సమస్య పరిష్కరించలేదని వాపోతుంది. తన జీవనాధరమైన పింఛన్ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తుంది.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

వేపాడ, జూన్ 16, ప్రభాతవార్త



బానాది పరిసర గ్రామాల్లో ప్రసిద్ధి చెందిన శివాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, హోమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేపాడ మండలం బానాది గ్రామ శివాలయంలో మూడో వార్షికోత్సవ సందర్భంగా గ్రామ పెద్దలు గొంప వెంకటరావు, తులసి దంపతులు, గళ్ళ రామచంద్ర మాస్టర్ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయం వద్ద బారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెఇపారు. పరిసర గ్రామాలోని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



## గాయత్రి మహాయజ్ఞం

కురుపాం, జూన్ 16, ప్రభాతవార్త

గాయత్రి జయంతి సందర్భంగా కురుపాంలో గాయత్రి శక్తి పీఠంలో ఆదివారం నాడు ఐదు కుండీల గాయత్రి మహాయజ్ఞం నిర్వహించారు. అన్న ప్రసాదం పంచి పెట్టారు. అధిక సంఖ్యలో గాయత్రి అరాధకులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కళా వెంకట్రావు

చీపురుపల్లి, జూన్ 16, ప్రభాతవార్త



చీపురుపలిన నియోజకవర్గం నుంచి గెలుపొందిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు ఆదివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పట్ల ముఖ్యమంత్రితో కళావెంకటరావు చర్చించారు.



## జనసేనలోకి చేరికలు

చీపురుపల్లి, జూన్ 16, ప్రభాతవార్త

మండలంలోని పెదనాడపల్లి గ్రామం నుంచి జనసేన పార్టీలో సుమారు **70** కుటుంబాలు తమ పార్టీలో చేరారంటూ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీను ఆదివారం విలేకర్లకు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు ఆశయాల పట్ల నమ్మకంతో ఆ కుటుంబం పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లాల ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కోట్ల కృష్ణ, బైరెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన అంగన్వాడీ అధ్యక్షురాలు

సాలూరు, జూన్ 16, ప్రభాతవార్త



సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఏపీ అంగన్వాడీ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షురాలు బలగ రాధ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ సమస్యలను సీఎంకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడం చాలా సంతోషంగా ఉందని అంగన్వాడీ ఉద్యోగుల అందరినీ తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంగన్వాడీ యూనియన్ ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు అందజేస్తాం...



చీపురుపల్లి, జూన్ 16, ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వం నేతృత్వంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను క్రిమి సంహకర మందులను సబ్సిడీ ధరలపై సకాలంలో అందజేస్తామని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు అన్నారు. ఆదివారం సాయంత్రం మండలం లోని కర్లాం గ్రామంలో ప్రాథమిక సహకార కేంద్రం ఆధ్వర్యంలో రైతుల పంపిణీ కోసం సిదనుగా ఉన్న వరి విత్తనాలను సబ్సిడీ ధరలపై ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్‌కి రైతులకు అవసరమైన వరి విత్తనాలను ఎరువులను సబ్సిడీ ధరలపై పూర్తిస్థాయిలో తెలుగుదేశం ప్రభుత్వం పంపిణీ చేయనుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఈ సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు పాటించి వ్యవసాయ ఉత్పాదకాలు పెంపొందించి తద్వారా రైతులు ఆర్థికంగా స్థిరపడాలని, తమ జీవితాలు మెరుగుపరుచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి మండలశాఖ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, చీపురుపల్లి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, తెలుగుదేశంపార్టీ నాయకులు శానపతి శ్రీనివాసరావు, బి.రామకృష్ణ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోళ్ల ఇంటికి మంత్రి రాక

లక్కవరపుకోట, జూన్ 16, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా నుంచి ఏపీ ప్రభుత్వ క్యాబినెట్ మినిస్టర్‌గా నియమించబడిన గజపతినగరం ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాసరావు మొదటిసారి నియోజకవర్గంలోని ఎల్.కోటకి వస్తున్నారు. సోమవారం ఉదయం ఎలన కోట వచ్చి ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి నివాసంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమవుతారన్నారు. అనంతరం అల్పాహార విందులో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం వారు తెలిపారు. మంత్రి బాధ్యతలు చేపట్టి మొదటిసారి మండలానికి వస్తున్న శ్రీనివాసరావుకి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం విజయనగరంలోని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు బంగాల్లో ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపి నియోజకవర్గానికి రావాలని ఆహ్వానించడంతో మంత్రి సోమవారం వస్తున్నారని సమాచారం.

## పిల్లల ప్రవర్తన పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

### టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు ఆనంద్‌కుమార్

నెల్లిమర్ల, జూన్ 16, ప్రభాతవార్త



బాలురు, యువకుల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని విజయనగరం ఎయిమ్ విద్యాసంస్థల చైర్మన్, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. నగర పంచాయితీలోని కొండపేటలో ఇటీవల బాలుడి హత్య సంఘటన జరిగిన దరిమిలా గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు ఆల్తి శ్రీనివాసరావు, నడిపేన నారాయణరావు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆనంద్ కుమార్ ప్రసంగించారు. గ్రామంలో బాలుడ్ని సమ వయస్సుగల బాలురే హత్య చేయడం దారుణమని విషయంగా ప్రతి ఒక్కరు పరిగణించాలని అన్నారు. హత్య వెనుక అసలు కారణాలు ఏమిటన్న విషయంపై వాస్తవాలు తెలియాలని అన్నారు. పోలీసులు తమ విచారణలో వాస్తవాలు తెలుసుకుని బయటపెట్టాలని అన్నారు. పాఠశాల, కళాశాల విద్య స్థాయిలో ఉన్న బాలురు, యువకులు ఇటీవల కాలంలో మత్తు పానీయాలకు బానిస అవుతుండడం విచారకరమని అన్నారు. ఈ విషయంపై తల్లిదండ్రులే తీవ్రంగా పరిగణించి తమ కుటుంబంలోని పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కొండపేటలో బాలుడి హత్యకు పాల్పడిన నిందితులకు కఠిన శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో బాధితులకు అండగా ఉంటామని ఆనంద్‌కుమార్ స్పష్టం చేశారు. మరోసారి ఈ తరహా సంఘటనలు జరుగకుండా గ్రామస్తులు, యువకులు, తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. గంజాయి తదితర మత్తు పదార్థాలను వినియోగించడం గాని, అమ్మకాలు, కొనుగోళ్లు చేయడం గాని చేయరాదని ఆయన సూచించారు. అలాంటి సమాచారం ఉంటే తాము చెప్పిన టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఇప్పటికే గంజాయి తరహా మత్తు పదార్థాలకు బానిస అయిన వారి వివరాలు తెలియజేస్తే తన స్వంత ఖర్చులపై వారిని రీహేబిలిటేషన్ సెంటర్‌కు పంపిస్తామని ఆయన ప్రకటించారు. గ్రామంలోని యువకుల కదలికపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కారన్యక్రమంలో టిడిపి నాయకులు ఆల్తి శ్రీనివాసరావు, నడిపేన నారాయణరావు, లెంక అప్పలనాయుడు, ఎఎస్ఐ రమణమూర్తి, కారెపు కన్నబాబు తదితరులు ప్రసంగించారు. సభకు ముందు హతుడు కారెపుచైతన్య చిత్ర పటం వద్ద ఆనంద్‌కుమార్ తదితరులు నివాళులు అర్పించారు

## స్టూడెంట్ కిట్ల పంపిణీ శతశాతం పూర్తి

### ఎంఇఓలు మూర్తి, విజయకుమార్ వెల్లడి



నెల్లిమర్ల, జూన్ 16, ప్రభాతవార్త

మండలంలోని **73** పాఠశాలలకు సంబంధించి పాఠ్యపుస్తకాలతో పాటు స్టూడెంట్ కిట్‌ల పంపిణీ శతశాతం పూర్తి చేసినట్లు ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్ వెల్లడించారు. బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో వారు విలేకర్లతో మాట్లాడారు. డిఇఓ ప్రేమ్‌కుమార్‌తో పాటు ఇతర జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు అనుక్షణం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లినట్లు వారు వివరించారు. మండలంలో ఉన్న **19** ఉన్నత పాఠశాలలు, **4** ప్రాథమికోన్నత పాఠశాలలు, **50** ప్రాథమిక పాఠశాలలకు ఈ పుస్తకాల పంపిణీ పూర్తి చేసినట్లు చెప్పారు. స్టూడెంట్ కిట్‌ల నిల్వ ఉంచుకునేందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి తమకు ఆరు గదులు కేటాయించి పూర్తి సహకారం అందించారని వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పుస్తకాలు తీసుకునేందుకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంపిణీలో ఎంఆర్‌సి సిబ్బంది పూర్తి సహకారం అందించారని ఎంఇఓలు సూర్యనారాయణమూర్తి, విజయ్‌కుమార్ తెలిపారు.

## విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు



నెల్లిమర్ల, జూన్ 16, ప్రభాతవార్త

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా విశ్వ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాకినాడ ఉమామహేశ్వరరావు అన్నారు. నెల్లిమర్లలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సోమవారం సంఘ నెల్లిమర్ల మండల ప్రతినిధుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా విశ్వబ్రాహ్మణుల ఉద్యోగుల సంక్షేమ సంఘాన్ని కేవలం జిల్లా కేంద్రానికే కాకుండా జిల్లాలోని అన్ని మండలాలకు విస్తరింపజేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ప్రణాళికలోభాగంగా అన్ని మండలాల్లో మండల స్థాయి కమిటీలు వేసి జిల్లా సంఘాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించామని అన్నారు. విశ్వబ్రాహ్మణుల ఉద్యోగ సంఘం సేవా కార్యక్రమాలు విశ్వబ్రాహ్మణుల్లో దిగువ స్థాయి వారికి కూడా అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. అన్ని నగ్రామాల్లోని ఉద్యోగుల వివరాలను సర్వే చేసి జాబితా తయారుచేయనున్నామని ఆయన వివరించారు. పేదలకు సహాయ సహకారాలు అందించడం, విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలతో పాటు కెరీర్ గైడెన్స్ అందించడం, ఉత్తమ ప్రతిభ చూపిన వారికి సత్కరించడం, ఉద్యోగాలు సాధించిన వారిని సత్కరించడం తదితర కార్యక్రమాలను చేపట్టనున్నామని వివరించారు. సంఘం పటిష్టతకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెదురుపర్తి ఉమాపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.సోమశేఖర్, సభ్యుడు అండలూరి మోహనరావు, రిటైర్డు మండల విద్యాశాఖాధికారి ఆరిపాక కృష్ణమాచారి రిటైర్డు ఉపాధ్యాయుడు రామాచారి తదితరులు ప్రసంగించారు. నెల్లిమర్ల మండల ప్రతినిధులు ఆరిపాక శ్రీనివాసరావు, ఆరిపాక రాము, కడలి సత్యసాయి గణేష్, అప్పలాచారి, కడలి రమేష్, శంభాన షన్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు ఘన స్వాగతం

### తెలిపిన నెల్లిమర్ల టీడీపీ నేతలు

నెల్లిమర్ల, జూన్ 16, ప్రభాతవార్త



మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా జిల్లాకు వచ్చిన రాష్ట్ర సెర్ప్, ఎంఎస్ఎంఇ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు ఘన స్వాగతం లభించింది. జిల్లా ముఖ ద్వారం భోగాపురం మండలం రాజాపులోవ వద్ద నెల్లిమర్ల నియోజక వర్గ టిడిపి నాయకులు అధిక సంఖ్యలో చేరుకుని ఆయనకు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజుతో పాటు పార్టీ సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, నెల్లిమర్ల మండల కమిటి అద్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు మహంతి చిన్నంనాయుడు, పతివాడ తమ్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## తరలిపోయిన పీడీఎస్ బియ్యం.. ఇంటి దొంగలే సూత్రధారులు?



ఆముదాలవలస, జూన్ 16, ప్రభాతవార్త

చీకట్లో పీడీఎస్ బియ్యం తరలిపోయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. పౌర సరఫరాల శాఖామంత్రిగా నాదెండ్ల మనోహర్ గుంటూరు జిల్లా తెనాలి పట్టణం లో పౌరసరఫరాల గొడౌన్ పరిశీలించారు. మంత్రి పరిశీలనలో లోపాలు కనిపించడం తో పాటు పంచదార కందిపప్పు, నూనె ప్యాకెట్లుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశిం చిన బరువు కంటే క్వాంటిటీ తక్కువ ఉండడం మంత్రి స్వయంగా గుర్తించారు. అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క గుంటూరులో అనుకుంటే పొరపాటు రాష్ట్ర వ్యాప్తంగా పౌరసరఫరాల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పవచ్చు. ఆముదాలవలస ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి బియ్యం అక్రమంగా తరలిపోయిన విషయం చర్చనీయాంశమైంది. పౌరసరఫరాల దుకాణాలకు పాయింట్ నుంచి రేషన్ సరుకులు తరలించిన తర్వాత, మే అఖరి వారంలో ఈ బియ్యం రాత్రివేళ తరలించినట్లు చెప్పుకుంటున్నారు. ఎప్పుడు సాయంత్రానికే ఎంఎల్ఎస్ పాయింట్ తలుపులు వేసే అధికారులు ఆ రోజు మాత్రం తమకు అనుకూలమైన కొందరు కళాశీలను వేచి ఉంచి మిగతా వారిని వెళ్లిపోమన్నట్టు సమాచారం. చీకటయ్యాక ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి దాదాపుగా **60** బస్తాల బియ్యం తరలించినట్లు చెప్పుకుంటున్నారు. ఆముదాలవలస ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి ఆముదాలవలస పురపాలక సంఘంలో ఉన్న రేషన్ షాపులతో పాటు మండలంలోని రేషన్ షాపులకు బూర్జ మండలంలోని రేషన్ షాపులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూంటారు. ఆముదాలవలస పట్టణం గ్రామీణ షాపులకు **3,513.5** క్వింటాళ్ల బియ్యంతో పాటు బూర్జ మండలానికి సంబంధించి **1847** క్వింటాళ్లు బియ్యం సరఫరా అవుతుంది. వీటికి తోడుగా పంచదార, కందిపప్పు లాంటి సరుకులు అందిస్తుంటారు. తరలించే బియ్యం ఎక్కడి నుంచి వచ్చాయనే దానికి భిన్నమైన కథనాలు వినిపిస్తున్నాయి. గోదాముల నుంచి ఎంఎల్ఎస్‌పాయింట్‌కు లారీల ద్వారా బియ్యం తరలించేటప్పుడు వే బ్రిడ్జి ద్వారా తూకం వేసి తీసుకొస్తారు. అంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఎంఎల్ఎస్ పాయింట్‌లో దించినప్పుడు కొంత బియ్యం తరగడంతో పాటు వే బ్రిడ్జి తూకంలో తరుగు పేరిట, డీలర్లకు ఇచ్చిన బియ్యంలో తరుగు చూపించడం ద్వారా వచ్చిన బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుంటారని వాదనలు వినిపిస్తున్నాయి. ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి మే నెలలో తరలించిన బియ్యం వెనుక గుమస్తాతో పాటు అధికారి ప్రమేయంతో తరలిపోయి నట్టు తెలుస్తోంది. రాత్రి సమయంలో తరలించినప్పుడు పట్టణానికి చెందిన ఒక రాజకీయ ప్రముఖుడు గుర్తించి తరలింపుపై ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఆయనకి స్థానిక అధికారులు పొంతన లేని సమాధానం చెప్పినట్టు సమాచారం. కళాశాల కొంతమందిని ఉంచడం మిగతా వారిని పంపించడంతో వారిలో వారికి పడక విషయం బయట పడింది. తరలింపు విషయం పట్టణంలో చర్చినీయాంగా మారింది. ఈ విషయంపైన స్థానిక ఎమ్మెల్యే పాయింట్ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించకపోవడం ఆశ్చర్యకరం. బియ్యం తరలింపు వెలుగు చూసిన విషయాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి శాంతిశ్రీ వద్ద ప్రస్తావించగా బియ్యం తరలింపు విషయం తన దృష్టికి ఏమీ రాలేదని చెబుతూనే ఆ వెంటనే సమాచారం అందిస్తే పరిశీలించేవారమని అన్నారు. విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని విచారణ జరుపుతారా అన్న ప్రశ్నకు మెసెజ్ పెట్టనట్టయితే పరిశీలిస్తామని జిల్లా అధికారి చెప్పడం ఆశ్చర్యకరం.

## ఎచ్చర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రజక సంఘనాయకులు



రణస్థలం, జూన్ 16, ప్రభాతవార్త

ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావున తెలుగుదేశం పార్టీ విజయనరం పార్లమెంట్ రజక సాధికార కమిటీ కన్వీనర్ గురజాపు రాము ఆద్వర్యంలో ఆదివారం నియోజక వర్గంలోని రజక సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రజక సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌ను ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు సోపేటి రామారావు, జొన్నాడ భాస్కరరావు, శీల సూరిబాబు, లక్ష్మి, రామారావు, సురేష్, ప్రసాద్, మాలచ్చి, కృష్ణ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## బురదలో కూరుకుపోయిన ఆర్టీసీ బస్సును రోడ్డు ఎక్కించిన తెదేపా నాయకులు



రాజాం, జూన్ 16, ప్రభాతవార్త

రాజాం నుంచి సంతకవిటి వెళ్లే రహదారిలో సింగిల్ రోడ్డు కావడంతో అటుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు బురదలో కూరుకుపోయింది. బురదలో కూరుకుపోయిన బస్సు వలన ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇది తెలుసుకున్న తెదేపా సీనియర్ నాయకులు కొల్ల అప్పల నాయుడు, రాజాం పట్టణ ప్రధాన కార్యదర్శి శాసనాం రమేష్‌కుమార్ మానవతా దృక్పదంతో బురదలో కూరుకుపోయిన బస్సును స్థానికుల సహాయంతో రోడ్డుపైకి ఎక్కించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

లక్కవరపుకోట, జూన్ 16, ప్రభాతవార్త



మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన కోన సూర్య నారాయణ (45) ట్రాక్టర్ నడపుతూ జీవనం సాగిస్తున్నాడు. ట్రాక్టర్‌తో రేగ గ్రామంలో పొలంలో దుక్కు దున్నేందుకు వెళ్ళి తిరిగి స్తుండగా ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తాపడి కాలవలో పడిపోవడంతో ట్రాక్టర్ అతనిపై ఉండి పోవడంతో సూర్య నారాయణ మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు ఎల్.కోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రులకు స్వాగతం పలికేందుకు తరలిరండి

## తెదేపా యువ నాయకులు స్వరూప్ రెడ్డి

సంతబొమ్మాళి, జూన్ 16, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ టైగర్ యంగ్ అండ్ డైనమిక్ నాయకులు మంత్రులుగా ప్రమాణం చేసి మొట్టమొదటి సారిగా సోమవారం మన జిల్లాకు వస్తున్న సందర్భంగా విశాఖపట్నం ఎయిర్‌పోర్టు వద్దకు పెద్ద ఎత్తున తరలి రావాలని నౌపడకు చెందిన యువ నాయకులు సుగ్గు శాంతిస్వరూప్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర పౌర విమానశాఖ మంత్రివర్యులుగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులుగా కింజరాపు అచ్చెన్నాయుడులు మొదటిసారిగా మంత్రి హోదాల్లో మన జిల్లాకు వస్తున్నారన్నారు. ఈ మేరకు ఉదయం 9 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో వారికి ఘన స్వాగతం పలికేందుకు నౌపడ పంచాయతీ నుంచి ప్రతి ఒక్కరూ తరలి రావాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమం విజయవంతం చేయాలని స్వరూప్‌రెడ్డి కోరారు.

# బీజేపీలో పలువురి చేరిక




నెల్లిమర్ల, జూన్ 16, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీలో పలువురు చేరారు. ఆదివారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నెల్లిమర్లకు చెందిన శిరవూరి రమేష్‌తో పాటు పలువురు కార్యకర్తలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి బిజెపి నియోజక వర్గ నాయకుడు బూర్లె శ్రీదర్ పార్టీ కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. బిజెపిలో చేరిన వారిలో శిరవూరి రమేష్‌తో పాటు సత్యనారాయణరాజు, తవిటిరాజు, ఇసుకపల్లి సన్యాసిరావు,వెలిచేటి శరత్ చంద్ర,పంచాది సురేష్ ,గొర్లె అనూరాధ, దాసరి నారాయణరావు, దాసరి రమాదేవి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజేష్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# యువత భాగస్వామ్యం అయితే ఆ గ్రామం నైతికంగా అభివృద్ధి చెందుతుంది



ఆముదాలవలస, జూన్ 16, ప్రభాతవార్త

గ్రామ సేవలలో యువత భాగస్వామ్యం అయితే ఆ గ్రామం నైతికంగా అభివృద్ధి చెందుతుందని సత్యసాయి సేవాసంస్థల జిల్లా అధ్యక్షులు శ్రీసూర రామచంద్రరావు అన్నారు. ఆముదాలవలస జోన్‌లో ఉన్న నెల్లిపర్తి గ్రామంలో శ్రీసత్యసాయి సేవాసమితి వేణమ్మపేట-అక్కులపేట వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గ్రామసేవలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కన్వీనర్ సిహెచ్ సూర్యారావు సాయి నేతృత్వంలో జిల్లా మరియు జోనల్ కోఆర్డినేటర్లు సాయికృష్ణ, పవన్, షన్ముఖ సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పల్లకీ ఉత్సవం, పిల్లలకు బాలవికాస్ తరగతులు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంపిక చేయబడిన అర్హులైన నారాయణ స్వరూపులక నిత్యావసర వస్తువులు, ఇరువురికి గొడుగులు, చెప్పులు అందజేశారు. అనంతరం శ్రీసత్యసాయి ప్రేమతరు లో భాగంగా మూడు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ ఎం.జనార్ధనరావు, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ బోయిన నరసింహమూర్తి, శెటినపద్మ, శారద, అచ్యుతరావు మాస్టర్, పోలినాయుడు, యూత్, బాలవికాస్ పిల్లలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే లోకంను కలిసిన పివిఆర్

భోగాపురం, జూన్ 16, ప్రభాతవార్త



నెలిమర్ల నియోజకవర్గ నూతన ఎంఎల్ఎ లోకం నాగమాధవిని తెలగ ఉద్యమనేత పి.వెంకటరావు (పివిఆర్) తెలగ కుల పెద్దలు, యువసేన ప్రతినిధులతో కలిసి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన కొద్ది సేపు ముఖాముఖిగా మాట్లాడారు. తెలగ కులస్థులకు బిసి రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేయాలని ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో తెలగ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

శ్రీకాకుళం వార్త



# స్త్రీకి నుదుట బొట్టు సౌభాగ్యదాయకం

కోటబొమ్మాళి, జూన్ 16, ప్రభాతవార్త

స్త్రీ నుదుట బొట్టు పెట్టుకోవడం వలన మంగళప్రదం, సౌభాగ్య దాయకమని, భర్త ఆయువు నిత్యమూ పెరుగు తుంటుందని మెట్ట క్కివలసకు చెందిన ప్రవచనకారులు బ్రహ్మచారి సత్యంస్వామి, టెక్కలికి చెందిన యోగా చంద్రశేఖర్, ఊడికలపాడు శ్రీరామకృష్ణ రమణ కరుణ గీతాశ్రమంకు చెందిన సనపల కరుణ్‌కుమార్‌లు అన్నారు. ఆదివారం మండలంలో గుంజిలోవ గ్రామంలో శ్రీరామ మందిరంలో నిర్వహించిన సత్సంగ సమావేశంలో వీరు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకనాడు ఆంజనేయస్వామి సీతా దేవిని తల్లీ నీ నుదుట దిద్దిన సిందూర తిలకంనకు అర్థం ఏమిటి అని అడిగాడు. అందుకు ఆమె నాయనా స్త్రీకి బొట్టు మంగళప్రదం, సౌభాగ్యదాయకం, నేనిలా నుదుట బొట్టు పెట్టుకోవడం వలన నా స్వామి అయిన శ్రీరాముడు ఆయువు నిత్యమూ పెరుగుతుంటుందని చెప్పిందన్నారు. అంతకు ముందు కోటబొమ్మాళి ఆర్య సమాజం వారిచే గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు రామభక్తులు నారాయణసేవ నిర్వహించారు. రామభక్తులు మామిడి తాతారావుస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వీరఘట్టం ఎస్సైగా కళాధర్

వీరఘట్టం, జూన్ 16, ప్రభాతవార్త

వీరఘట్టం ఎస్సైగా జి.కళాధర్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పార్వతీపురం నుంచి ఇక్కడకు వచ్చారు. ఇంత వరకు ఇక్కడ పని చేసిన ఫక్రుద్దీన్ మెడికల్ సెలవులో ఉండగా ఈయన ఇన్‌చార్జ్ ఎస్సైగా ఇక్కడ నియమితులయ్యారు.




# విజయోత్సవ సందర్భంగా కుంతిభద్రలో విందు భోజనాలు





కొత్తూరు, జూన్ 16, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన మామిడి గోవిందరావు నియోజకవర్గంలో ఘన విజయం సాధించిన సంగతి తెల్సిందే. ఈ మేరకు మండల తెలుగుదేశం సీనియర్ నాయకుడు అగతముడి బైరాగినాయుడు ఆదివారం స్వగ్రామమైన కుంటిభద్రలో ఎంజీఆర్ విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి తెలుగుదేశం నేతలకు, కార్యకర్తలకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. విందు భోజన కార్యక్రమానికి పెద్దఎత్తున తెదేపా సైన్యం హాజరవ్వడం విశేషం. కార్యక్రమానికి మండల తెదేపా కీలక నేతలు పార్టీ నాయకులు, గ్రామస్తులు హాజరయ్యారు










# మంత్రి కొండపల్లికి శుభాకాంక్షలు తెలిపిన సెంచూరియన్ ఛాన్సలర్ రాజు



నెల్లిమర్ల, జూన్ 16, ప్రభాతవార్త

రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను సెంచూరియన్ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ఆదివారం విజయనగరంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో కొద్ది సేపు మాట్లాడారు. సెంచూరియన్ లో అమలుచేస్తున్న కోర్సులు, సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేస్తున్న ప్రాజెక్టులు తదితర వాటి గురించి వివరించారు. తమ విశ్వవిద్యాలయాన్ని సందరిన్శంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి పాల్గొన్నారు. అలాగే తర్వాత విజయనగరం ఎంఎల్ఎ అదితి గజపతిరాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.







# ఉత్తరాంధ్ర ప్రజల దైవం పైడితల్లి

శ్రీకాకుళం, జూన్ 6, ప్రభాతవార్త



పైడిమాంబ లేదా పైడితల్లి ఉత్తరాంధ్ర ప్రజల దైవం, పూసపాటి రాజుల ఇలవేల్పు. అమ్మవారి దేవాలయం మూడు లాంతర్లు కూడలి వద్ద నిర్మించారు. అమ్మవారి ఉత్సవాలు 1758లో ప్రారంభమై 250 సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతున్నాయి. సా.శ. 1757 ధాత నామ సంవత్సరం విజయదశమి వెళ్ళిన మంగళ వారం విజయనగరం పెద్ద చెరువులోంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తి పైకి తీశారు. ఆయనే అమ్మవారికి తొలి పూజారి అయ్యాడు. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ కుటుంబానికి చెందినవారే వంశపారం పర్యంగా పూజారులుగా ఉంటున్నారు. ప్రస్తుత పూజారి బంటుపల్లి బైరాగి నాయుడు ఆరో తరంవాడు. ఈ పూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహించి భక్తుల్ని ఆసీర్వదిస్తాడు.






17-6pg10.qxd:17-6pg10.qxd 1/1/02 5:56 AM Page 1



ఆట



## బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ మహిళా టీమ్ బోణీ

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ మహిళా టేబుల్ టెన్నిస్ జట్టు కాంస్యం గెలుచుకుని పతకాల పట్టికలో బోణీ కొట్టింది. రష్యాలోని కజన్ నగరం వేదికగా జరుగుతున్న బ్రిక్స్ గేమ్స్‌లో బారత్ మహిళల జట్టు కాంస్యం గెలుచుకుంది. టేబుల్ టెన్నిస్ ఈవెంట్‌లో జరిగిన సమెమీ ఫైనల్స్‌లో భారత్ 1-3తో చైనాతో ఓడింది. తొలి మ్యాచ్‌లో యుషిని గెలిచినా ఆ తర్వాత బౌస్య, మౌమితా చేతులెత్తేయడంతో భారత్ కాంస్యానికే పరిమితమవ్వాల్సి వచ్చింది. కాంస్యం సాధించిన భారత్ జట్టుకు కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మండవీయ అభినందనలు తెలిపారు. కాగా ఇవే క్రీడల్లో భారత్ పురుషుల టేబుల్ టెన్నిస్ జట్టు ఐదో స్థానంలో నిలిచింది.

# టి 20 గ్రూప్ దశలో ఆసిస్ విక్టరీ



### అద్భుతంగా పోరాడి ఓడిన స్కాట్లాండ్

### సూపర్ 8కు కోల్పోయిన అర్హత

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, షెడ్యూల్ 9లో భాగంగా గ్రూప్ స్టేజీలో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఈ ఓటమితో స్కాట్లాండ్ సూపర్ 8కు అర్హత కోల్పోయి ఇంటిబాట పటింది. దీంతో టీ 20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా వరుసగా నాలుగో విజయం నమోదు చేసింది. సెయింట్ లూసియాలోని బ్యూజ్జోర్ స్టేడియంలో ఆదివారం స్కాట్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో నిర్దేశించిన 181 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 186 పరుగులతో ఛేదించింది. ఈ మ్యాచ్‌లో ఆసిస్ నెగ్గినపట్టికీ స్కాట్లాండ్ అద్భుతంగా పోరాడి ఓడింది. అస్ట్రేలియా జట్టులోని ట్రావిస్ హెడ్ 49 బంతుల్లో 68 పరుగులు, 5 ఫోర్లు, 4 సిక్సులు, మార్కస్ స్టాయినిస్ 29 బంతుల్లో 59 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్సలతో అదరగొట్టారు. చివర్లో టిమ్ డేవిడ్ 14 బంతుల్లో 24 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించాడు. స్కాట్లాండ్ బౌలర్లలో మార్క్ వాట్, షరీఫ్ చెరో 2 వికెట్లు, బ్రాడ్ వీల్ 1 వికెట్ పడగొట్టారు.

అయితే భారీ లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా రెండో ఓవర్లోనే ప్రమాదకర డేవిడ్ వర్నర్ (1) కోల్పోవాల్సి వచ్చింది. ఆరో ఓవర్లలో మిచెల్ మార్ష్ 9 బంతుల్లో 8 పరుగులకే ఔట్‌య్యాడు. కాసేపటికే 11 పరుగులు చేసిన మ్యాక్స్‌వెల్ కూడా పెవిలియన్ బాట పట్టాడు. దీంతో ఆస్ట్రేలియా 60 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితిలో ట్రావిస్ హెడ్, స్టాయినిస్ స్కాట్లాండ్‌ను రఫ్ఫాడించారు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ ఆసిస్‌ను లక్ష్యానికి చేరువ చేశారు. చివర్లో వీరిద్దరూ ఔటయినా, టిమ్ డేవిడ్ మిగిలిని పనిని పూర్తి చేశాడు. ఫలితంగా 19.4 ఓవర్లలో, 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసి 6 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలపు సాధించింది. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. తొలి ఓవర్ ఆఖరి బంతికి ఓపెనర్ మిచెల్ జోన్స్‌న3 బంతుల్లో 2 పరుగులకే ఔటయ్యాడు. ఇక వన్ డౌన్‌లో వచ్చిన బ్రెండన్ మెక్ మెల్లన్ 34 బంతుల్లో 60 పరుగులు, 2 ఫోర్లు, 6 సిక్సర్లతో అర్థ సెంచరీ చేయగా, మరో ఓపెనర్ జార్జ్ మున్సీ 23 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో కలసి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 89 పరుగుల భాగస్వామ్యం చేశారు. ఈ క్రమంలోనే మెక్‌మెల్లన్ కేవలం 26 బంతుల్లోనే అర్థ సెంచరీ చేశాడు. మిడిలార్డర్‌లో బెరింగ్‌టన్ 31 బంతుల్లో 42 పరుగులు చేసి రాణించాడు. ఓ క్రమంలో స్కాట్లాండ్ 200 పరుగులు చేసేలా ఒక ఊపు ఊపింది. అయితే చివర్లో ఆస్ట్రేలియా బౌలర్లు కాస్త పట్టు బిడించడం వల్ల స్కాట్లాండ్ 180 పరుగుల వద్దే ఆగిపోయింది. ఆసిస్ బౌలర్లలో మ్యాక్స్‌వెల్ 2 వికెట్లు, ఏగర్, నథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా తలో వికెట్‌ను దక్కించుకున్నారు. ఈ ఓటమితో స్కాట్లాండ్ సూపర్-8కు చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే స్కాట్లాండ్ ఓటమితో గ్రూప బీ నుండి ఆస్ట్రేలియ్యా తో పాటు, తాజాగా ఇంగ్లాండ్ సూపర్-8కు అర్హత సాధించింది. పట్టికలో ఇంగ్లాండ్, స్కాట్లాండ్ రెండు జట్లు 5 పాయింట్లతో సమానంగా ఉన్నప్పటికీ మెరుగైన రన్‌రేట్ కారణ:గా ఇంగ్లాండ్ సూపర్ 8కు దూసుకెళ్లింది. ఫలితంగా స్కాట్లాండ్‌కు నిరాశే ఎదురైంది.

### టి 20లో 7 జట్లకు

# సూపర్-8 బెర్త్‌లు ఫిక్స్



### లాస్ట్ స్టేజ్‌కు చేరిన వరల్డ్ కప్ గ్రూప్ పోరు

### మిగిలిన ఒక స్థానానికి బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ పోటీ

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్, 9వ షెడ్యూల్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ టోర్నీలో 20 దేశాలకు చెందిన 20 జట్లు తలపడగా 7 జట్లు ఇప్పటికే అధికారికంగా సూపర్-8కు చేరుకున్నాయి. మరో 11 జట్లు అధికారికంగా గ్రూప్ దశ నుండి ఎలిమినేట్ అయ్యాయి. ఇంకో ఒక స్థానం కోసం బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ మధ్య పోటీ తేలాల్సి ఉంది. కానీ సూపర్-8కు చేరుకునందుకు ఇందులో బంగ్లాదేశ్‌కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ 4 పాయింట్లతో ఉండగా, నెదర్లాండ్స్ 2 పాయింట్లతో మూడు స్థానంలో కొనసాగుతోంది. టోర్నీలో నెదర్లాండ్స్ ముందడుగు వేయాలంటే తమ ఆఖరి మ్యాచ్‌లో శ్రీలంకపై భారీ తేడాతో విజయం సాధించి, బంగ్లాదేశ్ తమ చివరి మ్యాచ్ నేపాల్‌తో చిత్తుగా ఓడాల్సి ఉంటుంది. అది అసాధ్యం కాబట్టి బంగ్లాదేశ్ సూపర్-8కు వెళ్లడం దాదాపు ఖాయమైనట్లే. ఇక గ్రూపుల వారీగా సూపర్-8కు చేరుకున్న జట్లలో గ్రూప్ ఎ నుండి భారత్, అమెరికా, గ్రూప్ బిలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, గ్రూప్ సిలో ఆఫ్ఘనిస్థాన్, వెస్టిండీస్, గ్రూప్ డిలో దక్షిణాఫ్రికాతో పాటు, మరొకటి బంగ్లాదేశ్ లేక నెదర్లాండ్‌లో ఏదో ఒక జట్టు తేలాల్సి ఉంది.

## యూరో కప్‌లో జర్మనీ శుభారంభం



**ఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక యూరో కప్‌లో జన్మనీ శుభారంభం చేసింది. ఈ మెగా టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో జర్మనీ 5-1తో స్కాట్లాండ్‌పై భారీ విజయం సాధించింది. మునిచ్‌లో జరుగుతున్న నేపథ్యంలో ఆట మొదలైన 4వ నిముషంలోనే జర్మనీ ఆటగాడు ఫ్లోరియన్ రిట్జ్ గోల్ కొట్టగా, 19వ నిముషంలో కెప్టెన్ ఇకాయ్ గుండోగన్ రెండో గోల్ చేశాడు. కై హావెర్ట్ 15వ నిముషంలో, నికోలస్ ఫుల్‌క్రగ్ 68వ నిముషంలో తలా ఓ గోల్ చేసి జర్మనీకి తిరుగులేని ఆధిక్యాన్ని ఇచ్చారు. ఇక స్కాట్లాండ్ తరపున 87వ నిముషంలో అంటోనియో రుడిగర్ గోల్ చేసి జర్మనీ ఆధిక్యాన్ని కాస్త తగ్గించినా 93వ నిముషంలో ఎమ్ కెన్ మరో గోల్‌తో జర్మనీ భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇదే గ్రూప్‌లో స్విడ్జర్లాండ్ 3-1తో హంగేరిని చిత్తు చేసింది. గ్రూప్ బిలో స్పెయిన్ 3-0తో క్రొయేషియాను ఓడించింది.

## జర్మనీ సాకర్ పండుగలో స్విట్జర్లాండ్ శుభారంభం



**ఢిల్లీ:** ఫుట్‌బాల్‌అభిమానులు ఆసక్తిగాఎదురు చూసిన అతి పెద్ద టోర్నీ యూరో ఛాంపియన్-2024 అట్టహాసంగా ప్రారంభమైంది. జర్మనీలో సందడి వాతావరణం నడుమ సాకర్ పండుగ షురూ అయింది. ఈ సారి ఈ సాకర్ పండుగలో 24 జట్లు టైటిల్ వేటకు సిద్ధమయ్యాయి. ఒక్కో దాంట్లో నాలుగు చొపున్న ఈ జట్టను మొత్తం ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్ కింద ఆరు గ్రూప్‌లుగా విభజించారు. కాగా టోర్నీ ప్రారంభ పోరులో ఆతిధ్య జర్మనీ జయభేరీ మోగించింది. స్కాంట్లాండ్‌పై 5-1తో అద్భుత విజయం సాధించి మూడు పాయింట్లు పట్టికలో తన ఖాతాలో వేసుకుంది. అంనతరం జరిగిన పోరుల స్విడ్జర్లాండ్ బోణీ కొట్టింది. హంగేరీ జట్టుపై 3-1తో స్విస్ జట్టు సూపర్ విక్టరీ సాధించింది. ఇక గ్రూప్ బి నుండి స్పెయిన్, క్రొయేషియా జట్లు తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి.

# వన్డేలో భారత్ మహిళా జట్టు భారీ విక్టరీ

### 143 పరుగుల తేడాతో ఘన విజయం

### 265 పరుగులు చేసిన భారత్ టీమ్

### 37.4 ఓవర్లలో 122 పరుగులకే సఫారీల ఆలౌట్



**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన ఒన్డే మహిళా క్రికెట్‌లో భారత్ భారీ విక్టరీ సాధించింది. 8 వికెట్ల నష్టానికి 143 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించింది. బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆదివారం టాస్ గెలి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 265 పరుగుల భారీ స్కోర్ చేసింది. అయితే తదుపరి బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు 37.4 ఓవర్లలో 122 పరుగులకే ఆలౌట్ అయ్యారు. టీమిండియా బ్యాటర్లలో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన అద్భుతమైన సెంచరీతో చెలరేగింది. సఫారీ పేసర్ల ధాటికి టాపార్డర్ కుప్పకూలగా, కష్టమైన పరిస్థితుల్లో ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడింది. దక్షిణాఫ్రికా బైలింగ్ దళాన్ని ధీటుగా ఎదుర్కొన్న మంధాన శతకొట్టింది. విధ్వంసక ఇన్నింగ్స్‌తో మెరుపు సెంచరీ బాదింది. 55 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన భారత్‌ను మంధాన తన విరోచిత సెంచరీతో ఆదుకుంది. ఈ మ్యాచ్‌లో 127 బంతులు ఎదుర్కొన్న మంధాన 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 117 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్లలో మంధానతో పాటు, దీప్తి శర్మ 48 బంతుల్లో 37 పరుగులు, 3 ఫోర్లల, పూజా వస్త్రాకర్ 42 బంతుల్లో 31 పరుగులు, 3 ఫోర్లతో నాటౌట్‌గా రాణించారు. ఇక షఫాలీ వర్మ 7 పరుగులు, దయలాన్ హేమలత 12 పరుగులు, జెమిమాహ్ రోడ్రిగస్ 17 పరుగులు, రాధా యాదవ్ 6 పరుగులు, ఆశా శోభన 8 పరుగులు, రిచా ఘోష్ 3 పరుగులతో ఆశించిన స్కోర్ చేయలేకపోయారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఖాకా 3 వికెట్లు పడగొట్టగా, క్లాస్ 2 వికెట్లు, డెకరసన్, మల్బా, షాంగసే తలా ఒక వికెట్ సాధించారు. ఇక ఈ మ్యాచ్‌లో మంధాన ఓ అరుదైన రికార్డును తన పేరిట లిచంచుకుంది. అంతర్జాతీయ వన్డేల్లో భారత్ మహిళా జట్టు తరపున అత్యధికంగా 6 సెంచరీలు చేసిన రెండో బ్యాటర్‌గా రికార్డులకెక్కింది. ఇప్పటి వరకూ 5 సెంచరీలతో భారత్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పేరిట ఈ రికార్డు ఉండగా, తాజాగా మంధాన ఈ రికార్డును రబేక్ చేసింది. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో 7 సెంచరీలతో భారత్ మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ఉంది. అంతేకాకుండా మంధాన వన్డేల్లో 6 సెంచరీలతో 7 వేల పరుగుల క్లబ్‌లో చేరింది. మిథాలీ రాజ్ 10,868 పరుగులతో టాప్‌లో కొనసాగుతోంది. కాగా తదుపరి బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా పేలవ ప్రదర్శన చేసింది. ఈ జట్టులో సునే లూయిస్ 33 పరుగులు, మర్జిన్నే కాప్ 24 పరుగులు, సైనాలో జఫ్టా 27 పరుగులు, తాజ్‌మిన్ బ్రిట్స్ 18 పరుగులతో రాణించినా భారత్ లక్ష్యాన్ని అధిక మించ లేకపోయారు.

# వివోలో వాటా కొనుగోలుకు టాటా చర్చలు!

**ముంబై, జూన్ 16:** చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ వివోలో మెజారిటీ వాటాను కొనుగోలు చేయాలని టాటా గ్రూప్ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీని కోసం టాటా గ్రూప్ వివోతో చర్చలు ప్రారంభించినట్లు కథనాలు వెలువడ్డాయి. భారత ప్రభుత్వం చైనా కంపెనీలను స్థానిక కంపెనీలతో భాగస్వామ్యం చేయమని కోరుతున్న విషయం విదితమే. దీంతో తయారీ, పంపిణీతో సహా దాని కార్యకలాపాల కోసం వివో స్థానిక భాగస్వామి కోసం వెతుకుతోంది. ఇందులో భాగంగా టాటా గ్రూప్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. టాటా గ్రూప్,

కోసం చూస్తున్నాయి. చైనీస్ మొబైల్ హ్యాండ్‌సెట్ కంపెనీతో జాయింట్ వెంచర్‌లో భారతీయ కంపెనీకి 51శాతం వాటా ఉండాలని భారత ప్రభుత్వం కోరుకుంటోంది. అలాగే జాయింట్ వెంచర్‌లో స్థానిక నాయకత్వంతో పాటు స్థానిక పంపిణీ కూడా ఉండాలి. ఇది చైనా హ్యాండ్‌సెట్ బ్రాండ్‌ల ఆధిపత్యంలో ఉన్న దేశ మొబైల్ ఫోన్ పరిశ్రమలో దేశీయ కంపెనీలతో పాటు భార తీయ ఎగ్జిక్యూటివ్‌ల ప్రభావాన్ని పెంచు తుంది. పన్నులను ఆదా చేసేందుకు వివో తన ఆదాయంలో ఎక్కువ భాగాన్ని చైనా మాతృ

టాటా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారీ విస్త రణకు టాటా గ్రూప్ సిద్ధమవుతోంది. గత సంవ త్సరం టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలో ఐఫోన్‌ను తయారు చేసిన మొదటి భారతీయ కంపెనీగా అవత రించింది. ఇది తైవాన్ విస్ట్రాన్ కార్యకలాపాలను

125మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. ఇప్పుడు కంపెనీ తన చెన్నైకి చెందిన ఐఫోన్ తయారీ కంపెనీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేయడానికి ఆపిల్ ఇతర కాంట్రాక్ట్ తయారీ కంపెనీ పెగాట్రాన్‌తో చర్చలు జరుపుతోంది.





వివో మధ్య చర్చలు అధునాతన దశకు చేరుకున్నాయని, వాల్యుయేషన్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్నాయని మనీకంట్రోల్ వర్గాలు తెలిపాయి. వివో వాటాను కొనుగోలు చేయడానికి టాటా ఆఫర్ చేస్తున్న దానికంటే ఎక్కువ విలువను డిమాండ్ చేస్తోంది. ఈ డీల్‌పై టాటా గ్రూప్ ఆసక్తి చూపుతున్నప్పటికీ, ఇంకా ఫలితం రాలేదని మనీకంట్రోల్ వర్గాలు తెలిపాయి. టాటా సన్స్, వివో రెండూ ఈ అంశంపై మాట్లడానికి నిరాకరించాయి. భారత ప్రభుత్వం నుంచి చాలా పరిశీలన తర్వాత చైనీస్ మొబైల్ కంపెనీలు వివో, ఒప్పో రెండూ తమ స్థానిక తయారీ కోసం భారతీయ భాగస్వాముల

సంస్థకు చెల్లించినందుకు ఏజెన్సీల విచారణ ఎదుర్కొం టోంది. కంపెనీపై వచ్చిన మనీ లాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా దర్యాప్తు చేస్తోంది. అయితే ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారీ విస్తరణకు టాటా గ్రూప్ సిద్ధమవుతోంది. గత సంవత్సరం

# సెబి నామినీ ఎడిషన్ రూల్స్ మార్పు

**ముంబై, జూన్ 16:** దేశంలోని ఆర్థిక మార్కెట్లను నియంత్రణ సంస్థ సెబి రెగ్యులేట్ చేస్తూ ఉంటుంది. సమయానికి అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకుంటూ, పెట్టుబడిదారులకు మేలు జరిగేలా వ్యవహరిస్తుంది. పలు మోసాలకు చెక్ పెట్టే కీలక పద్ధతులను పరిచయం చేస్తుంటుంది. కాగా ఇటీవల తీసుకున్న ఓ డెసిషన్‌పై ఇప్పుడు యూటర్న్ తీసుకుంది. నామినీలు లేని డీమ్యాట్ సహా మ్యూచువల్ ఫండ్ ఫోలియోలను స్తంభింపచేయనున్నట్లు గతంలో సెబి ప్రకటించింది. దీంతో ప్రతి ఒక్కరూ నామినీ యాడ్ చేసే పనిలో

వచ్చిన పలు అభ్యర్థులను పరిశీలించిన అనంతరం ఇలా చేయాల్సి వచ్చినట్లు చెప్పింది. ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులకు ఈ సౌలభ్యం కల్పిస్తున్నట్లు స్పష్టం చేసింది. భౌతికంగా సెక్యూరిటీలను కలిగి ఉన్న వారు కూడా డీమ్యాట్ హోల్డర్స్ మాదిరిగానే అన్ని సదుపాయాలు పొందేందుకు అర్హులేనని నియంత్రణ సంస్థ తెలిపింది. నామినేషన్ ఎంపికను సమర్పించనప్పటికీ డివిడెండ్‌లు, వడ్డీలు, పేమెంట్స్ సహా ఆర్‌టిఐకు ఫిర్యాదులు దాఖలు చేసేందుకు ఎటువంటి ఇబ్బందీ ఉండబోదని తేల్చి చెప్పింది. జూన్ 30లోపు నామినీ



పడి దాదాపు పూర్తిచేశారు. అయితే తాజాగా ఈ విషయంపై కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ఆయా అకౌంట్స్ ఫ్రీజింగ్ చేయాలనే నిర్ణయాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. కార్పొరేట్ ప్రయోజనాలు, ఫిజికల్ ఫోలియో చెల్లింపుల ఫ్రీజ్ నిలిపివేతను తక్షణమే అమలులోకి తీసుకురావాలని సెబి నిర్ణయించింది. మార్కెట్ పార్టిసిపెంట్ల నుంచి

యాడ్ చేయకపోతే ఈ సౌకర్యాలను నిలిపివేయనున్నట్లు గతంలో సెబి ప్రకటించగా, ఇప్పుడు అదేమీ లేదంటూ క్లారిటీ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారుల విషయంలో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, డిపాజిటరీలకు కీలక సూచనలు చేసింది. వారు తమ మ్యూచువల్ ఫండ్ ఖాతాలకు లాగిన్ చేస్తున్నప్పుడు వెబ్, మొబైల్ అప్లికేషన్‌లలో పాప్-అప్ నోటిఫికేషన్ ద్వారా నామినేషన్ ఎన్‌రోల్‌మెంట్‌ను ప్రోత్సహించాలని ఆదేశించింది.

# షార్ట్ టర్మ్‌లో మంచి రిటర్న్ ఇచ్చే స్టాక్స్..

**ముంబై, జూన్ 16:** ఎన్నికల ఫలితాల కోసం దేశ ప్రజలతో పాటు ఇన్వెస్టర్లు అత్యాశక్తితో ఎదురుచూశా రు. పెట్టుబడి పెట్టడానికి అనువైన పరిస్థితులు ఉం టాయని నమ్మకం కలిగిన తర్వాత ఇక ఇన్వెస్ట్ చేయడానికి రంగం లోకి దిగుతున్నారు. ప్రభుత్వం కూడా మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తామని చెప్పడంతో సిమెంట్‌స్టాక్స్ ప్రస్తుతం హార్ట్ కేక్స్ లా కనబడుతున్నాయి. దీంతో సదరు కంపెనీల షేర్లు భారీగా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. కూటమి విజయంతో ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అక్కడ పలు నిర్మాణ కార్యకలాపాలు మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ సిమెంట్ వినియోగం భారీ స్థాయిలో పెరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సిమెంట్ ధరలతో పాటు కంపెనీల షేర్లు కూడా ఆకాశాన్ని అంటుతాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో దాల్మియా సిమెంట్ దూసుకుపోతుందని లెక్కలు కడుతున్నారు. దాదాపు 50 శాతానికిపైగా పెరుగుతుందని భావిస్తున్నారు. మరోసారి యేడాది గరిష్ట స్థాయి 2,430 టచ్ చేయవచ్చని చెబుతున్నారు. ఓరియంట్, రామ్‌కో కంపెనీలు కూడా 40శాతానికిపైగా రిటర్న్ జరరేట్ చేయవచ్చని పేర్కొంటున్నారు. వీటిలో దాల్మియా సిమెంట్ లార్జ్ క్యాప్ కాగా మిగతా రెండు మిడ్‌క్యాప్ కేటగిరీకి చెందినవి కావడం విశేషం. ఇక స్మాల్‌క్యాప్ విభాగంలోని ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్, సాగర్ సిమెంట్స్ సత్తా చూపించేందుకు రెడీ అవుతున్నట్లు మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. సాగర్ సిమెంట్ 35శాతం, ఎన్‌సిఎల్ దాదాపు 20శాతం వరకు పెరగవచ్చని అంచనాలున్నాయి. రెండు స్టాక్స్ మరోసారి జీవితకాలం గరిష్టాలకు చేరుతాయని విశ్లేషణలు వెలువడుతున్నాయి. దీంతో సిమెంట్ స్టాక్స్ ద్వారా మంచి రిటర్న్ జనరేట్ చేసేందుకు ఇన్వెస్టర్స్ రెడీ అవుతున్నారు.



## వాణిజ్యం

# మూడేళ్లలో భారత్ వృద్ధి.. వరల్డ్ బ్యాంకు రిపోర్ట్

**న్యూఢిల్లీ, జూన్ 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో సహా వచ్చే మూడేళ్లలో 6.7శాతం స్థిరమైన వృద్ధిని నమోదు చేయడం ద్వారా భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇండియా ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని వరల్డ్ బ్యాంకు విడుదల చేసిన నివేదిక పేర్కొంది. భారత్ 2023-24 ఆర్థిక సంవత్సరం వృద్ధి 8.2శాతానికి చేరుకుందని వరల్డ్ బ్యాంకు అంచనా వేసింది. ఇది జనవరిలో నిపుణులు అంచనా వేసినదాని కంటే 1.9 శాతం ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. 2025-26లో 2.7శాతానికి చేరుకునే ముందు 2024లో వృద్ధి 2.6శాతం వద్ద స్థిరంగా ఉంటుందని పేర్కొంది. భారతదేశంలో ప్రాంతీయ వృద్ధి కూడా గణనీయంగా పెరుగుతోంది. బంగ్లాదేశ్‌లో వృద్ధి పటిష్టంగా ఉంటుంది. అయితే పాకిస్థాన్, శ్రీలంకలు నెమ్మదిగా బలపడే సూచనలున్నాయి. ఇండియా మాత్రమే ప్రపంచంలో అతిపెద్దఆర్థికవ్యవస్థలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతుందని వెల్లడించింది. వ్యవసాయోత్పత్తి పుంజుకోవడం, ద్రవ్యోల్బణం తగ్గడంవల్ల ప్రైవేట్ వినియోగ వృద్ధి ప్రయోజనం పొందుతుందని వరల్డ్ బ్యాంకు పేర్కొంది. జిడిపికి సంబంధించి ప్రస్తుత వ్యయాన్ని తగ్గించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వ వినియోగం నెమ్మదిగా మాత్రమే పెరుగుతుందని అంచనా వేశారు. ప్రపంచ ద్రవ్యోల్బణం 2024లో 3.5శాతం,





2025లో 2.9 శాతానికి మధ్యస్థంగా ఉంటుందని అంచనా వేశారు. ఈ క్షీణత కేవలం ఆరు నెలలు మాత్రమే ఉంటుంది. ఆ తర్వాత వేగంగా పుంజుకుంటుందని, అయితే కేంద్రబ్యాంకులు పాలసీవడ్డీరేట్లను తగ్గించడంలోజాగ్రత్తగా ఉండాలనిపేర్కొంది.

# రిక్రూట్‌మెంట్‌లో ఐటి కార్పొరేట్ల తాత్సారం

**ముంబై, జూన్ 16:** అసలే ఉద్యోగాలు దొరక్క యువత అల్లాడిపోతుంటే, ఐటి కంపెనీలు కూడా ఉద్యోగాలు కల్పించడంలో జాప్యం చేస్తున్నాయి. భారతదేశంలోని ఐటి దిగ్గజాలు కూడా ఫ్రెషర్‌లను ఉద్యోగంలో చేర్చుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఐటి ఉద్యోగుల సంఘం తెలిపింది. గత రెండేళ్ల కాలంలో ఐటి కంపెనీలు సుమారు 10వేల కంటే ఎక్కువ మంది ఫ్రెషర్‌లకు ఇంకా ఉద్యోగాలు ఇవ్వలేదని కూడా ఆ సంస్థ వెల్లడించింది. ఈ జాబితాలో టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో మొదలైన కంపెనీలు ఉన్నాయి. కంపెనీలు ఉద్యోగాలు ఆఫర్ చేసి, ఉద్యోగంలో చేర్చుకోవడంలో చాలా ఆలస్యం చూపిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని, ఐటి ఉద్యోగుల సంఘం తెలిపింది. ఉత్తర అమెరికా, యూరప్ దేశాల్లో ఏర్పడిన వ్యాపార అనిశ్చితి కారణంగా ఫ్రెషర్‌లను ఆన్‌బోర్డింగ్ చేయడంలో జాప్యం జరుగుతుందని ఐటి కంపెనీలు చెబుతున్నాయి. వ్యాపార అవసరాలను బట్టి ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకోవడం జరుగుతుందని, ఉద్యోగంలో చేర్చుకోవాలనుకున్నప్పుడు వారికి ముందుగానే సమాచారం తెలియచేస్తామని ఇన్ఫోసిస్ మెయిల్స్ పంపినట్లు తెలిసింది. విప్రో కూడా రెండేళ్ల క్రితం అభ్యర్థులకు అందించినక్యాంపస్ ఆఫర్‌లను ఆన్‌బోర్డ్ చేయలేదు. గత సంవత్సరం ముందు, మేము క్యాంపస్‌కి వెళ్లి చాలా ఆఫర్‌లు చేశాము. వారందరిని ఇంకా ఉద్యోగాల్లో చేర్చుకోలేదు. వారిని ఉద్యోగాల్లో చేర్చుకున్న తర్వాత కొత్త ఫ్రెషలను తీసుకుంటామని విప్రో తెలిపింది. ఇదిలా ఉండగా, భారతదేశంలో కరోనా మహమ్మారి తర్వాత చాలా మంది ఐటి ఉద్యోగులు, తమ ఉద్యోగాలను కోల్పోయారు. కరోనా ప్రభావం తగ్గినా తర్వాత కూడా కొన్ని సంస్థలు తమ ఉద్యోగులను తొలగిస్తూనే వచ్చాయి. టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్ కంపెనీలు విడుదల చేసిన డేటా ప్రకారం, 2022-24 ఆర్థిక సంవత్సరంలో 63759 మందిఉద్యోగులు తగ్గిపోయినట్లు తెలిసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.